బాలరంజని
పిల్లలసచిత్ర మాస పత్రిక
వినోదానికి కథలు.
వినియత్నపు పిల్లలానికి
వివిధ శీర్షికలు, నవి
పేజీలో రంగులతో బొమ్మలు
పిల్లలను, పెద్దలనురంజింప
జేసే 'బాలరంజని'
తప్పక చదవండి.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment — హైదరాబాదు — మంగళవారం — 6-5-1986 — సంపుటం: 73 — సంచిక: 33 — పుటలు: 8 — వెల: 70 పైసలు — ★ HYDERABAD EDITION

అనాలియుమ్
కోల్డ్ టార్

ముస్లిం మహిళల బిల్లుకు ప్రతిపక్షాల సవరణ 311 ఓట్ల తేడాతో తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 5:

లౌకిక వ్యవస్థలో అల్పసంఖ్యాక వర్గాల హక్కుల పరిరక్షణకు ముస్లిం మహిళల బిల్లు సకాలంలో తీసుకున్న తర్కం అనీ, అవసరవర్గ అని వ్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ లోక్‌సభలో బిల్లుపై జరిగిన చర్చకు సమాధాన మిస్తూ అన్నారు.

అందరికీ ఒకేవిధమైన సివిల్‌కోడ్‌ను ప్రవేశపెట్టడం ప్రభుత్వ అభిమతమనీ ఏ మతానికి చెందినవారయినా వారు కోరే సమయంలో ఈ కోడ్ వారికి వర్తింపగలదని ఆయన అన్నారు.

బిల్లు ఆమోదింపబడితే, విడాకులు పొందిన ముస్లిం స్త్రీలు బజారులోకి నెట్టివేయబడగలరన్న ప్రతిపక్షాల వాదనను ఆయన తిరస్కరించారు. ముస్లిం చట్టం వారికి తగు రక్షణ ఇవ్వగలదన్నారు.

బిల్లును వ్యతిరేకించాలని కోరిన సవరణ 372-61 ఓట్ల తేడాతో ఓడిపోవడంతో సి. పి. ఐ. సి. పి. ఎం. తెలుగుదేశం తదితర ప్రతిపక్ష సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.

జనతాకు చెందిన శ్రీ షాబుద్దీన్, లోక్‌దళ్‌కు చెందిన శ్రీ మాపుత్ అహిత్‌నల్ వాకౌట్‌లో పాల్గొనలేదు. ముస్లింలీగ్, నేషనల్ కాన్ఫరెన్స్, అన్నా డి.ఎం.కె సభ్యులు కూడా వాకౌట్ చేయలేదు. ఆకాలీదళ్ గైడహాజరయింది.

ముస్లిం మహిళల హక్కుల బిల్లుపై జరిగిన చర్చలో అయిదుగురు మంత్రులు పాల్గొన్నారు. ఇది రికార్డు. వీరు శ్రీయుతులు కె. సి. పంత్, అరుణ్ నెహ్రూ, రామ్‌విలాస్ మిశ్రా, రాజేంద్రకుమారి బాజ్‌పాయ్, హెచ్. ఆర్. భరద్వాజ్.

చర్చలో పాల్గొనేవారిలోలేని మాజీ మంత్రి శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్ ఒక నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యుడు రెచ్చగొట్టిన మీద చేసిన ప్రసంగంలో బిల్లును బలంగా సమర్థిస్తూ సభను ఆదరగొట్టాడు.

ఇదొక్క విషయంలో రాజీనామా చేసిన శ్రీఖాన్ అసాధారణమైన బిల్లు అని అన్నారు.

ఇస్లాంకు విరుద్ధమైన ఈ బిల్లు ముస్లిం మహిళలను ఇస్లాం పూర్వకాలానికి తీసుకెళ్ళాలని చూస్తున్నదనీ, అరోజుల్లో స్త్రీలను పశువులా, వుడుములలా స్వంత ఆస్తిలా పరిగణించేవారనీ శ్రీ ఖాన్ అన్నారు.

శ్రీఖాన్ ప్రసంగం పాలకపక్ష సభ్యులను స్తబ్దులను చేయగా ప్రతిపక్ష సభ్యులు బల్లలు తడుతూ హర్షధ్వానాలు చేశారు.

సీనియర్ సభ్యుడు ఆదార్య రంగా బిల్లును సమర్థిస్తూ ముస్లింలకు తమ స్వయక్తిక చట్టాన్ని అనుసరించే హక్కున్నదన్నారు.

ముస్లిం మహిళల (హక్కుల రక్షణ) బిల్లును లోక్‌సభలో ప్రతిపాదించి ప్రసంగించారు. ఇది రాజ్యాంగవిరుద్ధమని వాదించారు.

బిల్లును వరిశీలనకు తీసుకోవాలని సభాపతి శ్రీ జక్కర్ నూచించగా ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. పలువురు సభ్యులు ఆక్షేపణ తెలుపి ప్రయత్నించారు. శ్రీ మధు దండవతే (జ) రాజ్యాంగం 14, 15, 16 (2), 13 (2) అధికరణాలు ప్రస్తావించి ఈబిల్లు వాటికి భంగకరమని తెలిపారు. ప్రాథమిక హక్కులనే లాగివేస్తోందని అన్నారు.

తులం, మతం, సెక్స్ ఆధారంగా ఏ వ్యక్తిపట్ల వివక్షతచూపరాదని కోరారు. బిల్లు కానక, రాజ్యాంగ అర్థాలు సవాలు చేస్తూ స్త్రీలకు పురుషులకు మధ్య మతం పాత్రతో వ్యత్యాసాలు చూపరాదన్నారు.

శ్రీ సోమనాథ చటర్జీ (కమూ) బిల్లును గట్టిగా ప్రతిపాదించారు. ఎదయినా కొనసాగం రాజ్యాంగ బద్ధమా కాదా అనే విషయం సభలకు విర్ణయించకూడదని సూచించారు. ఆ సంగతి న్యాయస్థానాలు చూస్తాయన్నారు.

శ్రీ సైఫుద్దీన్ చౌదరి ప్రత్యేకాసమతి దరఖాస్తు కోర్టు విచారణలో వున్నందున ఈ బిల్లు వరిశీలన కోర్టును ధిక్కరించినట్లు కావచ్చన్నారు. పార్లమెంటు చట్టం చేయడంలో కోర్టుఅధికారాలను ధిక్కరించడం అనే ప్రశ్న లేదన్నారు.

ఈ బిల్లుకు ద్రవ్యవరమయిన వత్రం జతపరచలేదని శ్రీ మాధవరెడ్డి (తె.దే.) అన్నారు. అలాంటి అవసరం లేదని స్పీకర్ స్పష్టంచేశారు.

వ్యయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ బిల్లు ప్రతిపాదించి మాట్లాడుతుండగా ప్రతిపక్షాల వారు తనిగ్గు...సిగ్గు" అని అరిచారు. మధ్యలో అటంకాలు కల్పించారు.

బిల్లులు సవరణలు

పలువురు ప్రతిపక్ష సభ్యులు బిల్లును సమిష్టి పంపూనికి పంపాలని లేదా ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని కోరుతూ సవరణలు ప్రతిపాదించారు.

న్యాయశాఖామంత్రి శ్రీ సేన్ ప్రతిపాదించిన బిల్లుకు సవరణలు సూచించినవారు శ్రీయుతులు కృష్ణయ్యర్ (జ) సైఫుద్దీన్ చౌదరి, వాసుదేవ ఆచార్య (కమూ) ఇంద్రజిత్ గుప్త (క) హెచ్.ఎ. దొర (కె.దె) తదితరులు.

శ్రీ మూల్‌చంద్ డాగా (ఇం. కాం) చేసిన సవరణ సవరణగా ఆయన సవరణ లేదు. పార్టీనుంచి వచ్చింపు అయిన శ్రీ శ్రీపతి మిశ్రా (ఇం. కాం) బిల్లుకు సవరణ సూచించలేదు.

న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ బిల్లు పూర్వాపరాలను వివరిస్తూ, సి.ఆర్. పి.సి. 125 వ సెక్షన్ మొదట్లో భార్యలకు మాత్రమే వర్తించేదని, 1974లో, దీనిని సవరించి "భార్య" అంటే "మాజీ భార్య" అని కూడ అర్థం ఇచ్చారని, అయితే ముందు జాగ్రత్తకోసం భర్త వైయక్తిక చట్టం వర్తించాలని సబ్ సెక్షన్‌లో స్పష్టం చేశారని చెప్పారు. వైయక్తిక చట్టంబట్టి భర్త భార్యకు విడ్డరుమవుతుందని, ముస్లిం వైయక్తిక చట్టం ప్రకారం విడాకులు పొందిన స్త్రీకి "ఇద్దత్" కాలానికి మాత్రమే భర్త సహాయం అందించవలసి వుంటుందని ఆయన అన్నారు.

విడాకుల అనంతరం షాబానో భర్త నుంచి మనోవర్తి కోరడంతో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ సమస్యను ఒక కొలిక్కి తెచ్చిందని శ్రీ సేన్ అన్నారు.

సి.పి.ఐ(ఎం) సభ్యుడు శ్రీ సైఫుద్దీన్ చౌదరి ఈ సమయంలో అడ్డుతగిలి షాబానోకు భర్త విడాకులు ఇవ్వలేదని ఇంట్లోనుంచి వెళ్ళగొట్టాడని అన్నారు. దీనిపై సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య అరుపులు కేకలు ప్రారంభమయ్యాయి. స్పీకర్ జోక్యం చేసుకుని మంత్రి ప్రసంగానికి అడ్డుతగలవద్దని తన చేత తమకు ఇష్టంలేని పని చేయించవద్దని శ్రీ చౌదరికి హెచ్చరించారు.

శ్రీ సేన్ తమ ప్రసంగం కొనసాగిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చే సమయానికి షాబానోకు విడాకులు ఇవ్వబడ్డాయని చెప్పారు. ముస్లిం వైయక్తిక చట్టంకింద "ఇద్దత్" కాలం తర్వాత భర్త విడాకులు ఇవ్వబడిన స్త్రీకి ఏమీ చెల్లింపక్కర లేకపోయినా ఇస్తే తప్పేమీలేదని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొన్నారని, అయితే ఇంతటితో ఆగక సుప్రీంకోర్టు చేసిన ఒక వ్యాఖ్య ముస్లింల మనసుల్లో ఆందోళన కలిగించిందని శ్రీ సేన్ చెప్పారు.

రాజ్యాంగం 44 వ అధికరణ స్త్రీప్రకారం అందరికీకలిపి ఒకే ఉమ్మడి పౌరచట్టం ప్రవేశపెట్టవలసి వుందగా ప్రభుత్వం ఈ విషయంలో విఫలమైందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందని శ్రీ సేన్ వివరించారు.

దేశంలో అతి పెద్దమైనరిటి అయినా వారి అభిప్రాయాలను వ్యక్తిత్వం విస్మరించడం చేయకూడదని ఎవో కొద్ది ముస్లిం దేశాలు తప్ప మిగిలిన అని ముస్లిం దేశాల్లోవున్న చట్టాలు ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన చట్టం రీతిలోనే వున్నాయని శ్రీ సేన్ స్పష్టం చేశారు.

ముస్లింల వైయక్తికచట్టం విషయం వారి అభిప్రాయాలు తెలుసుకోవడం ప్రభుత్వవిధి అని తమ వైయక్తికచట్టం భగవంతుడు నిర్ణయించినదని వారు నమ్మువారని ఆయన అన్నారు. ముస్లిం చట్టం కింద "పెళ్ళి" అనేది ఒక ఒప్పందం" అని విడాకుల తర్వాత స్త్రీ తన తండ్రి కుటుంబనభ్యులాలు అవుతుందని వారు పోషించలేకపోతే మొత్తం సమాజం ఆమె బాధ్యత వహించవలసి వుంటుందని ఆయన చెప్పారు.

ఇప్పుడు ప్రతిపాదించిన బిల్లు ముస్లిం చట్టం ప్రకారం రూపొందిందని శ్రీ సేన్ అన్నారు.

సభలోవున్న "ముస్లిం ప్రతినిధులు" అని శ్రీ సేన్ ఒక సందర్భంలో అన్నప్పుడు పార్లమెంటు సభ్యులు ఎ ఒక్క వర్గానికి ప్రాతినిధ్యం వహించరని శ్రీ సైఫుద్దీన్ చౌదరి అభ్యంతరం తెలిపారు. స్పీకర్ ఆయన వ్యాఖ్యలో ఏకీభవించారు.

ఈ ప్రభుత్వం వున్నంతవరకు మైనారిటీల ప్రయోజనాలను, హక్కులను భంగం కలగనీయబోమని శ్రీ సేన్ ఉద్ఘాటించారు.

తెలుగుదేశం సభ్యుడు శ్రీ హెచ్. ఎ. దొర తమ ప్రసంగిస్తూ ఇస్లాంమతాన్ని, సాంప్రదాయాన్ని గౌరవిస్తుందని అయితే ఈ బిల్లు ముస్లిం మహిళల హక్కులను, ముస్లిం వైయక్తిక చట్టాన్ని ఉల్లంఘిస్తున్నందున బిల్లును వ్యతిరేకించక తప్పదంటేలేదని అన్నారు.

"ఇది బిల్లు కాదు, బుల్ (ఎద్దు)" ముస్లిం బాలలను, మహిళల దాన్నిక్రింద పరిగిపోతారు. ముస్లిం నాయకులలో ఒక వర్గం వారికి ప్రభుత్వం లొంగిపోయింది" అని శ్రీ దొర చెప్పారు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల ముస్లిం మహిళ హక్కులకు ఏవిధంగా నష్టమాదం వచ్చినదిందో వ్యక్తిత్వం చెప్పడంలేదని ఆయన అన్నారు. "ఇద్దత్" తర్వాత "మనోవర్తి" కోరే హక్కును సుప్రీంకోర్టు గుర్తించగా ఈ బిల్లు వల్ల ఆ హక్కు పోతుందని ఆయన గుర్తుచేశారు. ఇండోనేషియా, పాకిస్తాన్‌లలో కూడా మనోవర్తి చట్టాలలో సమగ్ర సంస్కరణలు వచ్చాయని శ్రీ దొర అన్నారు.

ప్రధానికి ఇది ఒక ప్రతిష్ఠా సమస్య అయినందునే ప్రభుత్వం బిల్లును ఆమోదింప చేసేందుకు తొందరపడుతున్నదని శ్రీ దొర అన్నారు.

ఈ బిల్లును ఆమోదిస్తే వేరే రాజ్యాంగం కోసం పంజాబ్‌లో సాగుతున్న ఆందోళనకు ఆజ్యం పోసినట్లవుతుందని ఆయన హెచ్చరించారు.

ఉభయులు కోరితే సిఆర్. పి. సి.

ప్రస్తుత బిల్లు ఐదులు ఇప్పటివరకు అమల్లో వున్న సి.ఆర్.పి.సి. నిబంధనలే తమకు విడాకుల సందర్భంగా అమలు చేయాలని ఏ ముస్లిం జంటయినా కోరితే అనుమతించేందుకు వీలు కల్పిస్తూ బిల్లుకు ఒక సవరణను శ్రీ సేన్ ప్రతిపాదించారు.

బిల్లులో ఏముంది

న్యూఢిల్లీ, మే 5:

ముస్లిం పరిత్యక్తం హక్కుల రక్షణ బిల్లులో విడాకు లివ్వబడిన స్త్రీకి తుట్రకింది రక్షణలు కల్పించబడ్డాయి.

విడాకులు పొందిన స్త్రీకి ఇద్దత్ కాలంలో ఆమె మాజీ భర్తనుంది న్యాయమైన సహేతుకమైన మనోవర్తి పొందే హక్కువుంది.

విడాకులకు ముందుగానీ, తరువాతగానీ పుట్టిన పిల్లల పోషణ బాధ్యతను ఆమె స్వీకరిస్తే తగు మనోవర్తి పొందే హక్కు తల్లికు జన్మించిన నాటి నుంచి రెండు సంవత్సరాల వరకూ పొడిగించవలగలదు.

ఆంతేకాక మహర్, ఆమె ఐందువులు. స్నేహితులు, భర్త, భర్తబంధువులు ఆమె కిచ్చిన సమస్త ఆస్తులూ విడాకుల సమయంలో ఆమెకు అప్పగించబడవలసి వుంది.

విడాకుల సమయంలో ఈ పదుపాయాలు ఆమెకు సంక్రమించనివి నక్షంలో వాటిని సంక్రమించ చేయవలసిందిగా మాజీ భర్తను ఆదేశించవలసిందని కోరుతూ మేజస్ట్రేట్‌కు ఆమె దరఖాస్తు చేయవచ్చు.

ఇద్దత్ కాలం పూర్తిఅయిన తర్వాత ఆమె తనను తాను పోషించుకోలేని స్థితిలో వుంటే మరణానంతరం ఆమె ఆస్తికిహక్కు గాడులైన వారు ఆ ఆస్తిలో వారికి సంక్రమించే బాటాకు తగిన దామాషాలో మనోవర్తి చెల్లించాలని ఆదేశించే అధికారం మేజస్ట్రేట్‌కు వుంది.

అయితే వారసులైన ఐందువులలో ఎవరైనా మనోవర్తిచెల్లించ లేని స్థితిలోవుంటే వారిదాటనుకూడా చెల్లించగల స్థితిలోలేనప్పు ఐందువులు చెల్లించాలని మేజస్ట్రేటు ఆదేశించగలరు.

విడాకులు పొంది తనను తాను పోషించుకోలేని స్థితిలోవున్న మహిళకు ఐందువులెవరూ లేకపోయినా, ఐందువులువున్న వారు ఆమెకు మనోవర్తి చెల్లించే స్థితిలో లేకపోయినా, చెల్లించలేని ఐందువులవాటాను చెల్లించగల స్థితిలోగల ఐందువులు లేకపోయినా, వక్ఫ్ బోర్డులు మనోవర్తి చెల్లించాలని మేజిస్ట్రేటు ఆదేశించగలరు. మనోవర్తి చెల్లించతలాని స్థితిలోవున్న ఐందువుల వాటాలను వక్ఫ్ బోర్డు చెల్లించాలని ఆదేశించే అధికారం కూడా ఆయనకువుంది.

ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశాలకు ఆయుధాల ఎగుమతులు బంద్

లోక్స, మే 5

ఉగ్రవాదాన్ని అవలంబించే దేశాలకు దానిని ప్రోత్సహించే దేశాలకూ ఆయుధాల ఎగుమతులను నిలిపివేయాలని ఏడు పాశ్చాత్య ఆర్థిక పారిశ్రామిక దేశాలు నిర్ణయించాయి.

ఇక్కడి మూడురోజుల శిఖరాగ్రసమావేశపరులను ప్రారంభించిన బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్, పశ్చిమజర్మనీ, ఇటలీ, జపాన్, అమెరికాలు తమ మేరకు కొన్ని తీర్మానాలు ఆమోదించాయి. ఈ తర్పలతో బరోపా అర్థిక సంఘం పరిశీలిస్తే కూడా హేతువవుతుందని.

ఇప్పటికే ఉగ్రవాదాన్ని అణచివేయడానికి ఈ సమావేశం ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించింది

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

పి. పి. డబ్ల్యు. డి. హైదరాబాదు

టెండరు నోటీసు

ఈ క్రింద చూపిన పనులు చేయుటకై పి.పి.డబ్ల్యు.డి.నకు చెందిన అంగీకరించబడిన మరియు అర్హులైన ప్రత్యేక సంస్థల మరియు అనుభవంగల కాంట్రాక్టర్ల నుండియు ఎంఇఎస్/రాష్ట్ర పిడబ్ల్యుడి మరియు రైల్వేల జాబితాలోగల వారి నుండి భారత రాష్ట్రపతి తరపున అయితుంగేటు పెండర్లు 19-5-86 నాడు మ. 3 గం. వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్-నెం. II పి.పి.డబ్ల్యు.డి. హైదరాబాద్ వారిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	పెండరు ఖరీదు రూ	అంచనా సొమ్ము రూ	దరావత్తు సొమ్ము రూ	అనుమతించే కాలం
	హైదరాబాదు వద్ద గల జి.ఎస్.ఐ.నకు భవన సముదాయం నిర్మాణం: వర్క్ హెడ్: పార్టిషన్ ఏర్పాటు చేస్తూ ఆఫీసు బ్లాకు.	100+ ఎస్.టి	183959	4599	5 నెలలు

పెండర్లు అదేరోజు మ. 3.30 గంటలకు తెరువబడును. దరావత్తు సొమ్మును, రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా/స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియానందు డిపాజిట్ చేసి ఆ మీదట పొందిన రశీదును పెండర్ తోడనే రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియాకే గ్యారంటీ బాండ్సులిచ్చిన ఏదేని షెడ్యూల్డు బ్యాంకులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. II పి. పి. డబ్ల్యు. డి. హైదరాబాదువారి పేర్న డిపాజిట్ యిచ్చి రసీదు రూపంలో డిపాజిట్ చేసి పెండరుతోపాటుగా పంపవలెను. టెండరు ఫారములను రూ. 100/-+ అమ్మకం పన్ను (ఒక వందరూపాయలు మరియు అమ్మకం పన్ను) (తిరిగి యివ్వబడదు) చెల్లించి 16-5-86 సా. 4 గంటల వరకు యీ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును దాఖలపర్చి పొందవచ్చును. పైన చెప్పిన విధంగా దరావత్తు సొమ్మును చెల్లించని కాంట్రాక్టర్ల పెండర్లు తిరస్కరింపబడును.

అనుభవం: ఇటువంటి స్వభావంగల్గి ఒక్కొక్కటి రు. 1½ లక్షలు విలువకు తక్కువగాని రెండు పనులు సంతృప్తికరంగా నిర్వహించి వుండవలెను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నమూనా- 2 ఎ

ఈ క్రింది షెడ్యూల్లలో నిర్దిష్టపరచిన కర్నూలుజిల్లా అస్పరి. మండలం నగరూడు గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే చెరువు నిండి ఎక్కువైన నీరు నిలవడుటకు నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923. భూ సేకరణ సవరణ చట్టం (1923 లో 38 వ చట్టం) ద్వారా సవరించిన విధంగా పుండే 1894. భూ సేకరణ చట్టంలోని 4 వ నిబంధన (1) వ ఉప నిబంధనలోని నిబంధనలనుసరించి ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి తెలుసుకు నిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమైంది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు చట్టంలోని 4 వ నిబంధన (2) వ ఉప నిబంధన ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు మండల్ రెవెన్యూ అధికారి అస్పరికు అయిన నిబంధికి, పనివారికి యిందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17 వ నిబంధన (4) వ ఉప నిబంధన క్రింద ఈ విషయంలో పత్యేకమే కర్య తీసుకోవాల్సిన అవసరం వున్నదృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు చట్టంలోని 5-ఏ నిబంధన నిబంధనలు ఈ విషయానికి వర్తించవాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : కర్నూలు మండలము : అస్పరి గ్రామం : నగరూడు

సర్వే నెంబరు	భూమియొక్క వివరణ	భూమియొక్క లేక ఆక్రమణదారుని పేరు	యజమాని ఎకరములు	తీసుకొనవున్న విస్తీర్ణం పెల్లా	అందుబడు లేక వ్యవసాయ యోగ్యం
1	2	3	4		5
443/1	సర్కారుపుంజి	కె. నీలకంఠరెడ్డి తండ్రి గిరిరెడ్డి	0.46		వ్యవసాయ యోగ్యం
461/1	సర్కారుపుంజి	కె. నీలకంఠరెడ్డి తండ్రి గిరిరెడ్డి	5.32		
		మొత్తము ఎకరములు	5.78		

(సం) ఎ. కె. ఫరీద,
కాయింట్ కలెక్టరు, కర్నూలు.

Ro No. 1452/Adl/C2/86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

5ఎ- నమూనా

ఈ క్రింద షెడ్యూల్లలో నిర్దిష్టపరచిన నమూనా 578 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే చెరువు నిండి ఎక్కువైననీరు నిలవడుటకు నిమిత్తం అవసరమై ఉంటుంది. భూసేకరణ చట్టంలోని 3. 7 నిబంధనల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మండల రెవెన్యూ అధికారి అస్పరిను నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తరువును జారీచేయవలసినదిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6 వ నిబంధన క్రింద యిందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17 వ నిబంధన (1) ఉప నిబంధన క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు. ఆ చట్టంలోని 9 వ నిబంధన (1) వ ఉప నిబంధనలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనము చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ఆదోని రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు కార్యాలయంలో వుంచడమైనది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కర్నూలు మండలము : అస్పరి గ్రామం : నగరూడు

సర్వే నంబరు	భూమియొక్క వివరణ	భూమియొక్క లేక ఆక్రమణదారుని పేరు	యజమాని ఎ. సె.	తీసుకొనవున్న విస్తీర్ణం ఎ. సె.	తీసుకొనవున్న విస్తీర్ణము
1	2	3	4		5
443/1	సర్కారుపుంజి	కె. నీలకంఠరెడ్డి తండ్రి గిరిరెడ్డి	444 443/1. 468. 444		0.46
461/1	సర్కారుపుంజి	కె. నీలకంఠరెడ్డి తండ్రి గిరిరెడ్డి	443/1 461/1. 409.441		5.32
		మొత్తం ఎకరములు			5.78

(సం) ఎ. కె. ఫరీద,
కాయింట్ కలెక్టరు, కర్నూలు.

Ro. No. 1452/Advtl/C2/86

ఏజెంట్లు కావలెను

25% కమీషన్‌పై టార్పాలిన్ల కొరకు ఏజెంట్లు కావలెను. PODAR SONS, Post Box 5053, Bombay-400009.

పంచాయతిసమితి కార్యాలయం
సంతమాగులూరు.
ఆర్.సి. నెం. 1017/86ఇ 2
ది. 2-5-86.

టెండర్ నోటీసు

పమితిలోని పాఠశాలలకు ఈ క్రింద తెలుపబడినవి సప్లయి చేయుటకు గాను వివిధిడిగా సీల్డు టెండర్లు రిజిస్టర్డు పరములు నుండి కోరడమైనది. సదరు టెండరు సంతమాగులూరు మండలాభివృద్ధి అధికారి గారికి 9-5-86 తేది సాయంత్రము 4 గంటల లోగా అందునట్లు పంపవలెను. తరువాత వచ్చిన టెండర్లు పరిశీలింపబడవు. టెండరు పాడము ఈ కార్యాలయము నుండి 9-5-86 వరకుటు 10 లు చెల్లించి పొందవచ్చును. ప్రతి టెండరుదారు దరావత్తు రూ. 500 లు సంతమాగులూరు సమితి సాధారణ నిధులకు చెల్లించి చలానా టెండరునకు జతపరచి పంపవలెను. అటు పంపించని టెండర్లు అంగీకరింపబడవు.

1) ఫారమ్సు. రిజిస్టర్డు
2) వర్షిచదు

ఇతర వివరములను ఈ కార్యాలయము నుండి తెలుసుకొనవచ్చును.

మండలాభివృద్ధి అధికారి
సం. స. సంతమాగులూరు.

బహిరంగ వేలము

కాలపరిమితి గడిచినప్పటికి విడి పించని వస్తువులు.

(1) శ్రీలక్ష్మీవెంకటేశ్వర అండ్‌కో, పాన్ బ్రోకర్సు: పి. బి. యల్, నెం. 63 రు 7/256, మిట్టపీధి-తిరు పతిరావు కాలుకు కాలపరిమితి గడిచి నప్పటికి విడిపించని 17-12-84 నుండి 25-3-85 వరకు గల 6 వస్తువుల వేలు వేలాగాలో వివరించిన ప్రకారం 14-5-86 రీ ఉదయం గం. 10 ల నుండి 7/256 మిట్ట పీధి, తిరుపతిలో బహిరంగ వేలము జరుపబడును.

(2) అశోక్ అండ్ కో, పాన్ బ్రోకర్సు, పి. బి. యల్, నెం. 18 రు 5/19 యం.జి. వీధి, శ్రీకాళహస్తి వారి కాలుకు కాలపరిమితి గడిచినప్పటికి విడి పించని 18-12-82. 31-12-84 రీ వరకు గల వస్తువులు వేలు వేలాగాలో వివరించిన ప్రకారం 26-5-86 రీ పుదయం గం. 10 ల నుండి 5/19 యం. జి. వీధి - శ్రీ కాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

(3) షాకిమ్మార్ బండ్, అశోక్‌కుమార్ పాన్ బ్రోకర్సు-పి. బి. యల్, నెం. 200/74-75 రం. 3వ లైను బ్రాడీ పేట, గుంటూరు వారి కాలుకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 22-8-84 నుండి 22-10-84 రీ వరకు గల సుమారు 15 వస్తువులు వేలు కేటలాగులో వివరించిన ప్రకారం 29-5-86 రీ పుదయం గం10 లనుండి పై అడ్రసు గల వారి అంగడిలో బహిరంగ వేలము జరుపబడును.

(4) షా అశోక్‌కుమార్ కిశోర్‌లాల్ పాన్ బ్రోకర్స్, పిబియల్, నెం.117/82 రు. 3వ లైను, బ్రాడీ పేట వారి కాలుకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 21-11-80 నుండి 1-5-81 వరకు గల సుమారు 6 వస్తువులు 29-5-86 మధ్యాహ్నం 3 గంటలనుండి పై అడ్రసు గల వారి అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

(5) భారతి అండ్ కో, పాన్ బ్రోకర్సు పి. బి. యల్. నెం. 123 / 82-83. 175 బజారు వీధి వారి కాలుకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 29-12-82 నుండి 21-4-85 వరకు గల వస్తువులు 4.6.86 తేదీ పుదయం 10 గంటలనుండి 175 బజారు వీధి, తిరుపతిలో బహిరంగ వేలము జరుపబడును.

(6) పి. యల్, మహేంద్రకుమార్ పాన్ బ్రోకర్సు, ఎ.బి.యల్. నెం.80 రు. 224 పెద్దకావు వీధి, తిరుపతి వారి కాలుకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 1-9-84 నుండి 30-3-85 వరకు గల వస్తువులు 5-6-86 రీ ఉదయం 10 గంటల నుండి 224 పెద్దకావు వీధి తిరుపతిలో బహిరంగ వేలం జరుపబడును.

(7) వర్తకాంతి అండ్ కో పాన్ బ్రోకర్సు, పి. బి. యల్. నెం. 91 రు 95 వర్తకాంరోడ్డు తిరుపతివారి కాలుకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 1-9-84 నుండి 29-3-85 రీ వరకు గల వస్తువులు 6-6-86 రీ ఉ. గం. 10 ల నుండి 95 వర్తకాం రోడ్డు తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

(8) గొకలేచంద్ మానిక్ చంద్ జైన్ పాన్ బ్రోకర్సు, పి. బి. యల్. నెం. 135 రు. పోస్టాఫీసు రోడ్డు- రేణిగుంట వారి కాలుకు. కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 2-2-85 నుండి 29-4-85 వరకు గల వస్తువులు 7-6-85 ఉదయం గం. 10 ల నుండి పోస్టాఫీసు వీధి రేణిగుంటలో బహిరంగ వేలము జరుపబడును.

కె. వి. రామకృష్ణారావు,
ప్రభుత్వము నియమించిన వేలమదారు,
11/268, పంతపేట, నెల్లూరు.

145 బస్తాల వేరుశనగ అక్రమ రవాణా పట్టివేత

ఆలూరు, మే 5

ఆదోని నుండి బళ్ళారి పోతున్న లారీని జిల్లా 2వ విభాగం వారు ఆపు జేసి 145 బస్తాల వేరుశనగను పట్టుకున్నారు.

అక్రమ రవాణాకు పాల్పడినవ్యాపారి వెంకటరాముడిని. లారీ డ్రైవరును అరెస్టు చేసినట్లు విభా విభాగం ఏ.ఐ.శ్రీ సాయిబాబా తెలిపారు. పట్టుబడ్డ వేరుశనగ బరీదు రు. 21 వేలు వుంటుంది. (కం)

ప్రత్తిని కాల్చేశారు

ఆలూరు, మే 5

హొళగుంద పోలీసు స్టేషను పరిధిలోని సమ్మతగేరి గ్రామంలో శ్రీ మహబూబ్‌సాహెబ్ యింటిలోని రు, 8 వేలు విలువైన ప్రత్తిని అదే గ్రామానికి చెందిన కొండరు దగ్గంచేశారు.

శ్రీ మహబూబ్‌సాహెబ్ కుటుంబసభ్యులతో యింటి బయట నిద్రిస్తుండగా వారు యీ పని చేశారు. దుండగులకోసం గాలిస్తున్నామని ఎస్. ఐ. శ్రీ కృష్ణమూర్తి తెలిపారు. (కం)

విమానంతో సహా చైనా పలాయనం

హాంకాంగ్, మే 5

తైవాన్‌కు చెందిన చైనా ఎయిర్‌లైన్స్ కెప్టెన్ ఒకరు జాంబోజెట్ విమానంతో చైనాకు పారిపోయారు.

కెప్టెన్ కాంగ్‌పేజా చైనాలో వుండదలచాడని, ఇక్కడే వుండిపోయిన తన కుటుంబ సభ్యులతో ఏకంకావాలనే వాంఛ వ్యక్తంచేశాడని చైనా అధికారులు చెప్పారు.

చైనాకు మళ్ళించబడిన విమానంలో మరో ఇద్దరు విమాన సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ ఇద్దరిని, సరకును, విమానాన్ని ఏమిచేయాలో తేల్చేందుకు ఒక ప్రతినిధిని పంపవలసిందిగా చైనాకై తైవాన్ కోరింది.

హైదరాబాదు ఫిల్మ్ క్లబ్ కార్యవర్గం

హైదరాబాదు, మే 5

ప్రెసిడెంట్ శ్రీ డి. షా. వైస్ ప్రెసిడెంట్లు శ్రీ ఉల్సగాంగ్ కైపర్, శ్రీ ఎ. గోపాలకృష్ణ జాయింట్ కార్యదర్శి శ్రీ బి.హెచ్. ఎస్. ఎస్. ప్రకాశరెడ్డి కోశాధికారి శ్రీ జి. జగన్నాథ శాస్త్రి మరో నలుగురు కార్యవర్గ సభ్యులు.

లారీ ఢీకొని వృద్ధుని మృతి

సూర్యాపేట, మే 5

కాలకృత్యాలు తీర్చుకొని రోడ్డుదాటుతున్న దేవసాని పాపయ్య అనే 65 సంవత్సరాల వృద్ధుని. సూర్యాపేటనుండి జనగాం వెడుతున్న లారీ ఢీకొనగా, తీవ్రగాయాలతో ఆస్పత్రికి తీసుకొని వెళుతుండగా మరణించాడు.

శోండ తిర్మలగిరి గ్రామానికి చెందిన యీ వృద్ధుడు తట్టలు, గంపలు అమ్ముకొని జీవితం సాగించేవాడు. లారీ డ్రైవరు పారిపోయాడు. (కం)

టూరిస్టులకు సూపర్‌లక్జరీ

హైదరాబాదు, మే 5

రాష్ట్ర ప్రభుత్వ, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ హైదరాబాదు విమానాశ్రయంనుండి జంటనగరాలలోని అతి ముఖ్యమైన పర్యాటకులు టూరిస్టుల కొరకు ప్రత్యేకార్థం సూపర్‌లక్జరీ లిమోస్సీ నడుపుతుంది. బంజారా, లకిడీకాపూల్, బంజల్లి హిల్స్, మాసాబ్‌ట్యాంక్, బాగ్‌లింగంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్ ప్రాంతాలు ఈ బస్సు పరిధిలోకి వస్తాయి. బొంబాయి ఢిల్లీలనుండి వచ్చే విమానాలవేళకనుగుణంగా ఉంటుంది. ఒక బుకింగ్‌క్లర్క్ పోర్టు సహాయంగా విధులు నిర్వహిస్తారు. ఉదయం 8-30 11-30. మధ్యాహ్నం 3-45, రాత్రి 7 గంటలకు. 8 గంటలకు విమానాశ్రయం నుండి బయలుదేరుతుంది.

వివాహం

జనగాము వాస్తవ్యులు శ్రీ బుర్రు రామస్వామి కాశీ ప్రకాశ కుమారుడు చి. ఈశ్వర్ కుమార్ (ఆంధ్రపత్రికకంట్రిబ్యూటర్)కు, గుంటూరు వాస్తవ్యులు కీ.శే. కుమ్మనూరు కృష్ణమూర్తి కవిష్ట పుత్రిక చి. అమృతవల్లికి గుంటూరులో కన్యాదాత వ్యవస్థాపకుడు ఈ నెల 2 వ తేదీ ఉదయం వివాహం జరిగింది.

వరుడు బంధుమిత్రులు విచ్చేసి, వధూవరులను ఆశీర్వదించారు.

MEMO No. 2445-LAR (1) 85-1
తేది: 25-2-1986

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం 2 కి ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 3-0 4 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే 12. యల్ డి నియం. 16 కి. మీ. 0.000 నుండి 0.900 నిమిత్తం అవసరమైవుందని, భూసేకరణ చట్టంలోని 3. 7 నిబంధన క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక ఉప కలెక్టరు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, భూసేకరణ విభాగము, హుజూరాబాదును నియమిస్తూ, ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసిందిగా ఆదేశించడమైందని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6 వ నిబంధన క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17 వ నిబంధన (1)(2) వ ఉపనిబంధనగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, ఆ చట్టంలోని 9 వ నిబంధన (1) వ ఉప నిబంధనలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట / తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉప కలెక్టరు భూసేకరణ విభాగము, హుజూరాబాదు కార్యాలయంలో ఉంచడమయింది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా: కరీంనగరము మండలం: జమ్మికుంట గ్రామము: నిరిసేడ్

భూమి యొక్క వివరము/మాగాణి/మెట్ట, తరి, బంజరు	సర్వే నంబరు	పట్టాదారు/అనుభవదారు	విస్తీర్ణం	సాగు భూమి లేక బంజరు భూమా
1	2	3	4	5
బంజరు	580/1	కె. మధుసూదన్‌రెడ్డి వన్ను శేషారెడ్డి	0-06	సాగు భూమి
"	582	కల్లెం రాజయ్య, మల్లయ్య చిన్న మల్లయ్య, రాజిరెడ్డి	1-00	"
"	588	మర్రి బక్క రాజయ్య గొడు రామయ్య, రాజయ్య, కల్లెం మల్లయ్య, బాపల లక్ష్మయ్య, పైరు మొండయ్య, భూంరెడ్డి, రాజయ్య, వీరయ్య, రామయ్య, లక్ష్మయ్య	1-00	
"	587	జి. రాజయ్య, జి. వీరయ్య జి. కర్రె వీరయ్య, పెద్ద లింగయ్య, రాజిరెడ్డి భూంరెడ్డి, పెద్ద రాజిరెడ్డి లింగయ్య.	0-38	"
		మొత్తము	3-04 ఎకరములు	

ప్రత్యేక ఉప కలెక్టరు,
భూ సేకరణ విభాగము,
హుజూరాబాదు.

Ro. No. 1454/Adl/C2/86

కలెక్టరుగారి ప్రొసీడింగ్స్, హైద్రాబాద్ జిల్లా

భూ సేకరణ

MEMO No. D3/303/85 తేది. 19-2-86

ఈ దిగువన షెడ్యూలులో నిర్దేశించిన హైదరాబాదు జిల్లా సికిందరాబాదు రెవెన్యూ మండలం, లాలాగూడా గ్రామంలోని భూమి ప్రజాహిత కార్యాలకు అనగా కార్మిక నుండి కూలాలి వరకు రోడ్డును వెడల్పు చేయుటకు అవసరమైవున్నదని జిల్లా కలెక్టర్ భావించినందువల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టంద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టం (1) యొక్క 4 (1) సెక్షన్‌లోని నిబంధనల మేరకు యీ విషయంలో యిందుకు సంబంధించిన వ్యక్తులందరికి ఎరుక నిమిత్తం యిందుమూలకంగా నోటీసులు జారీచేయడమైనది, సదరు చట్టంలోని 4వ నిబంధన (2) సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు భూములను స్వాధీనపర్చుకోవడానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ (మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్) గారిని. ఆయన సిబ్బంది మరియు పనివారందరు సదరు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇందుమూలంగా అధికార మిచ్చివున్నాడు. ఆ చట్టంలోని 17 సెక్షన్ 4వ సబ్ సెక్షన్ 89ంద యీ కేసు యొక్క అత్యవసరతను దృష్టిలో వుంచుకొని సదరు ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ చట్టంలోని 5 (ఎ) నిబంధన యొక్క నిబంధనలు యీ కేసు విషయంలో స్తంభింపబడని ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా	గ్రామం	రెవెన్యూ మండలం	భూమి వివరణ మెట్ట లేదా మాగాణి, ఇనాం పోరంబోకు, సర్వే నెం. లేదా సబ్‌డివిజన్ నెంబరు	అసలు యజమాని లేదా అనుభవదారు పేరు	తీసుకొనవున్న సుమారు విస్తీర్ణం బంజరు లేదా సాగుభూమి
1	2	3	4	5	6
హైద్రాబాద్	లాలాగూడా	సికింద్రాబాద్	లాలాగూడ గ్రామంలో టి.ఎస్. నెం. 14/2. బాద్ధ నెం. 137. బ్లాక్ నెం. "ఎన్" (హెచ్. నెం. 12-5-1/1) నందు గల ఖాళీ స్థలంలోని భాగం. (1) నవాబ్ మోహబియార్‌జంగ్ (2) రామస్వామి (యజమానులు) (3) పాండురంగ పిళ్లై (అనుభవదారు) 117 చ. మీ. లేదా 139.93 చ. గజములు.		

(సం) కలెక్టర్
హైదరాబాదు జిల్లా.

కలెక్టరుగారి ప్రొసీడింగ్స్, హైదరాబాద్ జిల్లా

భూ సేకరణ

MEMO No. D 3/308/85 తేది. 19-2-85

కార్వాకా మండి హూలాలి వరకు రోడ్డును వెడల్పుచేయు ప్రజాహిత కార్యానికి క్రింద చూపిన 139.93 చ. గజములు విస్తీర్ణం గల లేదా కొంచెం ఎక్కువ గాని, లేదా తక్కువ గల భూమిస్వాధీనపరచడమై వున్నదని భూ సేకరణ చట్టంలోని 6 వ సెక్షన్ క్రింద ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు గారు ఇందు మూలంగా ప్రకటించుచున్నారు. సదరు చట్టంలోని 3 మరియు 7 సెక్షన్‌ల క్రింద భూ సేకరణ అధికారి మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాదు వారికి కలెక్టర్ యొక్క విధులను నిర్వర్తించుటకు మరియు సదరు భూమిని సేకరించుటకు మరియు సదరు భూమిని సేకరించుటకు ఉత్తర్వులు తీసికోవలసిందిగా ఆదేశించబడ్డమైనది.

సదరు చట్టంలోని 9 (1) సెక్షన్‌లో తెలిపిన నోటీసును జారీచేసిన తేది తర్వాత 15 రోజుల గడువు ముగిసిన తర్వాత సదరు భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా చట్టంలోని 17 వ సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1) క్రింద గవర్నరుగారు సూచిస్తున్నారు.

భూమి యొక్క ప్లాను భూసేకరణ అధికారి, (మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు, హైదరాబాదు నందు వుంచబడింది. అపీసు వేళలో ఎప్పుడైనా తనిఖీ చేసికోవచ్చును.

జిల్లా	గ్రామం	రెవిన్యూ మండలం	భూమి వివరణ. మెట్ట లేదా మాగాణి. ఇనాం పోరంబోకు సర్వే నెం. లేదా సబ్‌డివిజన్ నెంబరు	అసలు యజమాని లేదా అనుభవదారు పేరు	తీసుకొనవున్న సుమారు విస్తీర్ణం బంజరు లేదా సాగుభూమి
1	2	3	4	5	6
హైద్రాబాద్	లాలాగూడా	సికింద్రాబాద్	లాలాగూడ గ్రామంలో టి.ఎస్. నెం. 14/2. బాద్ధ నెం. 137. బ్లాక్ నెం. "ఎన్" (హెచ్. నెం. 12-5-1/1) నందు గల ఖాళీ స్థలంలోని భాగం. (1) నవాబ్ మోహబియార్‌జంగ్ (2) రామస్వామి (యజమానులు) (3) పాండురంగ పిళ్లై (అనుభవదారు) 117 చ.మీ. లేదా 139.93 చ.గజములు.		

(సం) కలెక్టరు
హైదరాబాదు జిల్లా



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

ఇది పేదవర్గాలకు నష్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 5

నిజాం వైద్య విజ్ఞాన సంస్థలను అదుపీకరణ చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనవల్ల పరూఁలోని పేదవర్గాలకు నష్టం వాటిల్లగలదన్న ఆందోళనను భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బంగారు లక్ష్మణ్ వ్యక్తం చేశారు.

అత్యాధునిక పరికరాలతో నిజాం వైద్య విజ్ఞాన సంస్థను ఆధునికం చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనకు శ్రీ లక్ష్మణ్ హర్షం ప్రకటిస్తూ, దీనివల్ల పేద ప్రజలకు ఇది అందుబాటులో ఉండదేమో నన్న భయాన్ని వెలిబుచ్చారు. ఎటువంటి ప్రకటన లేకుండానే ప్రతిరోగి నుండి ఆ అనుమతి అధికారులు అయిదేసి రూపాయలు వసూలు చేయడం వల్ల ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తరచుగా రోగుల నుండి నెలకు రూ. 50 వేలు వసూలు చేయాలని తంపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ ఆధునీకరణ వల్ల పేదప్రజలకు తీవ్రనష్టం వాటిల్లగలదని శ్రీ లక్ష్మణ్ ఒక ప్రకటనలో ఆందోళన వెలిబుచ్చుతూ, నూపర్ స్పెషాలిటీ అనుమతులలో వైద్యం పేదలకు అందుబాటులో ఉంటేనే మేలని తెలిపారు.

సర్వీసునుంచి ఏలూరు డివిజన్ ఇ. ఇ. తొలగింపు

హైదరాబాదు, మే 5

తూర్పుగోదావరి జిల్లా ఏలూరు డివిజను పూర్వపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి. ఎస్. త్రిశాకరావును రాష్ట్ర ప్రభుత్వం సర్వీసునుంచి తొలగించింది. త్రిశాకరావు మీది అవినీతి ఆరోపణల విచారణ తర్వాత క్రమశిక్షణ చర్యల బ్రిజ్యుల్ విషయాన్ని మేరకు ప్రభుత్వం ఈచర్య తీసుకుంటుంది అవినీతి విరోధకశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ సుశీల్‌కుమార్ చెప్పారు కంట్రాక్టర్లకు అక్రమంగా తోడ్పడుతూ లంచాలు పుచ్చుకున్నారు. ఆయనమీది ఆరోపణలను తమశాఖ విచారించిందని శ్రీ సుశీల్‌కుమార్ తెలిపారు.

ప్రాంతీయ, గ్రామీణ క్రీడల కేంద్రాలకు స్థలం, వసతులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 5:

కేంద్ర క్రీడామండలి హైదరాబాద్‌లో నెలకొల్పనలచిన ప్రాంతీయ క్రీడల కేంద్రానికి ఏదేని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయదలచిన గ్రామీణ క్రీడల కేంద్రానికి అవసరమైన స్థలాన్ని కేటాయించి అన్ని వసతులను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతను వ్యక్తం చేసింది.

కేంద్ర క్రీడామండలి డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ శ్రీ నరేందర్‌సింగ్ ఇవాళ ఉదయం ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావును కలుసుకున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న క్రీడల అభివృద్ధి గూర్చి వారిద్దరూ చర్చించుకున్నారు.

ఈ చర్చలలో సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ ఆయన్న పాత్రుడు, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కాళీ పాండ్యన్, ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ యు. వి. రావు, వేంద్రరావు కూడ పాల్గొన్నారు.

బాంకు పరీక్షలకు శిక్షణ కేంద్రాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 5:

బ్యాంకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు తర్ఫీదునిచ్చే శిక్షణా కేంద్రాలను రాష్ట్రంలో ప్రారంభించడానికి బ్యాంకింగ్ సర్వీసు రిక్రూట్‌మెంట్ బోర్డు (దక్షిణ విభాగం) సంకల్పించింది.

బోర్డు చైర్మన్ శ్రీ కుసుమకృష్ణమూర్తి నేటి ఉదయం విలేఖరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. అవసరమైన ప్రాంతాలలోనే ఇలాటి శిక్షణా కేంద్రాలను నెలకొల్పుతామని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ఈ బోర్డు గత మార్చి 1నుంచి ప్రారంభమైనప్పటికీ ఏప్రిల్ 30న ఆంధ్రాబ్యాంకు చైర్మన్ శ్రీ ఎం. వెంకట రత్నం దీనిని లాంఛనంగా ప్రారంభించినట్లు శ్రీ కృష్ణమూర్తి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వున్న ఏ ఏ బ్యాంకులు తమబోర్డు పరిధిలోకి వస్తాయో అంచనాలు రూపొందిస్తున్నామని కూడ ఆయన తెలిపారు.

ఈ ఏడాదిలోగా బ్యాంకు రిక్రూట్‌మెంట్ పరీక్షలను బోర్డు నిర్వహిస్తుందని శ్రీ మూర్తి తెలిపారు.

కేడియా వనస్పతి కంపెనీ షేర్ల జారీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 5

కేడియా వనస్పతి లిమిటెడ్ కంపెనీ విస్తరణ కార్యక్రమాల కోసం ఒక్కొక్కటి ఏడు రూపాయల విలువజేసే కొమ్మిది లక్షల 50 వేల ఈక్విటీ షేర్లను వేటినుంచి అమ్మకానికి విడుదలచేశారు. ఇందులో 7 లక్షల 50 వేల షేర్లను స్వదేశంలోని వారికి విక్రయిస్తారని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మహేశ్‌కుమార్ కేడియా విలేఖరులకు తెలిపారు.

టూలెట్, లాండ్రీ, డెటర్జంట్ వస్తువులను తయారీకోసం విస్తరణ పథకాన్ని తలపెట్టామని ఆయన చెప్పారు. వాటికి కావలసిన ముడి పదార్థాలను చాలావరకు కంపెనీలోనే తయారవుతున్నాయని, మిగతావి తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.

పంజాబ్‌లో ఇద్దరు వ్యక్తుల హత్య

చండీగఢ్, మే 5:

పంజాబ్‌లో గత 24 గంటల కాలంలో వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులను చంపేశారు. వీరిలో ఒకడు ఉగ్రవాదియై ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఒక బాలికతో సహా ముగ్గురు గాయపడ్డారు. అమృత్‌సర్ జిల్లాలో ఐదుగురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు.

జలంధర్‌లో నిజంతోనెట్టెప్రాంతంలో ఉగ్రవాదిగా అనుమానించబడుతున్న జసా సింగ్ అనే వ్యక్తి వివస్త్రగా రహస్యంగా ఆదురావుండ్లు కాల్చబడి జరిపారు. ఈ సంఘటనల్లో ఒక బాలిక కూడా గాయపడింది.

ఈ కాల్పులను విన్న కొందరు పోలీసులు, సైనికులు అతడిని చుట్టుముట్టగా తిరిగి జసాసింగ్ కాల్పులు జరిపాడు. ఈ సంఘటనల్లో ఒక బాలిక కూడా గాయపడింది.

ఈ కాల్పులను విన్న కొందరు పోలీసులు, సైనికులు అతడిని చుట్టుముట్టగా తిరిగి జసాసింగ్ కాల్పులు జరిపాడు. అతన్ని అదుపులోకి తీసుకోడానికి పోలీసులు తిరుగు కాల్పులు జరపగా అతను చనిపోయాడు.

తరన్ తరన్ జిల్లాలోని మోహరీ గ్రామంలో కొందరు సాయుధులు ఒక వ్యక్తిపై కాల్పులు జరపగా అతను చనిపోయాడు.

వ్యభిచారి హత్య

నంద్యాల, మే 5

నంద్యాలలోని దామకాల్వ తుమ్మచెట్ల వద్ద 25 సంవత్సరాల వ్యక్తిని కొందరు గొంతునులిమి చంపారు.

ఈ వ్యక్తి ఆ ప్రాంతంలో వ్యభిచారానికై వెడుతున్నట్లు తెలిసింది. హంతకులు అతని సూట్‌కేసులోని నగదు, వస్తువులు అపహరించారు. వార్త తెలియగానే ఇన్‌స్పెక్టర్ శ్రీ భాస్కర్ తదితరులు ఆ ప్రదేశానికి వెళ్లారు.

ఆ ప్రాంతంలో వ్యభిచారం సాగిస్తున్న లక్ష్మమ్మను అరెస్టుచేశారు. పోలీసు జాగిలాలను రప్పించి, కొన్ని ప్రాంతాలను గుర్తించారు. దర్యాప్తు సాగుతోంది.

(కం)

రైల్వే మహిళా సంక్షేమసంస్థ 20 ఏళ్ల సేవ

హైదరాబాద్, మే 5

కొంటుంది, మరి రైల్వే పనివారి భార్యా, లయిన ఉద్యోగులను అదుకోడానికి ఒక భారతదేశానికి ఉన్న అతిపెద్ద పిల్లల సంక్షేమాన్ని చూసేదెవరు? పిల్లలు స్వతంత్ర సేవా సంస్థలు కావాలి ఈ కుటుంబం రైల్వే సిబ్బంది వారి యోగక్షేమాలను చూసేదెవరు? వాతావరణంలో ఆరోగ్యంగా అవసరాలను తీర్చడానికి 100 మంది క్షేమాలను కేంద్ర ప్రభుత్వం చూసు పెరిగి బుద్ధిగా అదుపుకోవడానికి, రోగు సమ్యరాంధ్రంతో ఇప్పటికి 19 ఏళ్ళ క్రితం దక్షిణమధ్య రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అవిర్భవించింది. ఇప్పటి వరకు పరిమితమయిన ఈ రైల్వే మండలానికి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ఎనలేని సేవచేసింది.

800 విద్యార్థులతో ఒక్క ప్రాథమికోన్నత పాఠశాల 5 కిండర్‌గార్టెన్ పాఠశాలలు నడుపుతోంది. ఏటా 2 లక్షలు ఖర్చిస్తూ ఉద్యోగినులు ఆఫీసుకి పోతే పిల్లలను చూసేవాడు ఇంట్లో లేకపోతాడు అటువంటి పిల్లలను తాలనచేసే అనురాగ అనే క్రెచ్ ఏర్పాటు చేశారు. అదుకోడానికి పాడుకోడానికి, అమ్మలను మరచిపోయేటట్టు చేసే అన్ని పదుపాయాలు ఉన్నాయి. అనుభవజ్ఞురాలయిన మేట్రన్ అయాలు ఉన్నారు. పాలూ, బిస్కట్లు, యూనిఫారమ్ ఉచితంగా ఇస్తారు. దాదీ ప్రతి విద్యార్థికి రు 50 మాత్ర మే.

పిల్లలు పెద్దవారై ఇంటర్, డిగ్రీకోర్సులు చదివేవారికి మొత్తం 32 మందికి ఏడాదికి రు 300 చొప్పున ప్రతిభతో పాటు పుస్తకాలు వగైరా కొనుక్కోడానికిస్తారు. ఏటా వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు పెట్టి బహుమతులు పంచిపెడతారు.

ఒక్కొక్క పట్టెడ్డులో మంచిమార్కులు సంపాదించుకొన్న రైల్వే డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఏటా 5 బంగారు పతకాలు, నగదు అవార్డులు ఇస్తారు.

ఇక పిల్లల సంగతి వదిలేస్తే రైల్వే సిబ్బంది భార్యలకు వారి కష్టకాలంలో వెంటనే అదుకోడానికి ఆర్థిక సహాయం చేస్తారు. కిందటేడాది రు 32 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పథకానికి నవజీవన్ అని పేరుపెట్టారు. ఇదిగాక పంజివసి పథకం ఒకటి ఉంది. మొండి బాకీలయిన టి. బి. కాన్సర్‌లతో బాధపడేవారికి పౌష్టికాహారం నిమిత్తం కొంత సొమ్ము కేటాయిస్తారు. ఇది ఈ ఏడే మొదలయింది. చక్కగా శుభ్రంగా కళకళలాడుతూ ఉండే ఇంటికికూడా బహుమతులు ఉన్నాయి.

వికలాంగులకు చక్రాల కుర్చీలు, కృత్రిమ అవయాలు ఇవ్వడమే కాకుండా ఆర్థిక సహాయం కూడా అందజేస్తారు.

ఇన్నింటిని సమర్థవంతంగా నిర్వహిస్తూ కాస్తాకూస్తో మిగిలితే ప్రధాని రైల్వే మంత్రి, ముఖ్యమంత్రి సహాయ నిధులకు చెక్కులు పంపిస్తున్నారు.

అన్నిటికి నిధులు కావాలని రాయటం అనవసరం జీవనదిలా జీవ నిధులుంటే ఇంకా చేయవలసినవి ఏన్నో ఉన్నాయని గానకోకిలా భరతనాట్య ప్రదర్శనలు, బజాలు నడిపి కొంతలో కొంత సంపాదించి మూలధనంగా చేరుస్తున్నారు.

ద. మ. రైల్వే మహిళా సంస్థ నిర్వహిస్తున్న హస్తకళా కేంద్రంలో కొవ్వొత్తులు తయారు చేస్తున్న మహిళలు.

ద. మ. రైల్వే మహిళా సంస్థ నిర్వహిస్తున్న 'అనురాగ్' క్రెషిలో బాల బాలికలు.

సాంకేతిక సహకారానికి నార్వేతో ఐసిఐఎల్ ఒప్పందం

హైదరాబాదు, మే 5

భారతదేశంలో క్రమప్రదమంగా నిర్మించబోయే 32-బిట్ సూపర్ మినికంప్యూటర్లకు సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి నార్వేలోని నోర్సుక్ డాటా కంపెనీతో, ఇసిఐఎల్, ఒప్పందం కుదుర్చుకొంది.

రు 10 కోట్ల మూలధనంతో ప్రారంభమయ్యే, సూపర్ కంప్యూటర్లు నిర్మాణ విభాగం, రానున్న రెండు సంవత్సరాలలో 100 కంప్యూటర్లను తయారు చేస్తుంది.

వీటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అంతరిక్ష పరిశోధన, రక్షణ, రైల్వే శాఖలకు, బారీ, మధ్యతరహా పరిశ్రమలకు సరఫరా చేస్తారు.

అగ్రరాజ్యాలపై బ్రిటన్ విసుర్లు

ఐక్యరాజ్యసమితి, మే 5

రాజకీయ కారణాలపై ఐక్యరాజ్యసమితికి నిధులు వసూలు అపివేసిన అమెరికా, సోవియట్ రష్యా, మరో 16పథ్య దేశాలు తమ అంతర్జాతీయ బాధ్యతలను ఉల్లంఘిస్తున్నాయని బ్రిటన్ వ్యాఖ్యానించింది.

అగ్రరాజ్యాలు అనుసరిస్తున్న ఈ పైఖరిసబబుకాదని, అమెరికాయాగ్యంకాదని బ్రిటన్ రాయబారి పరీక్షాన్ థాంప్సన్ చెప్పారు.

ఐక్యరాజ్యసమితికి చెందిన సర్వప్రతినిధిసభ సమావేశం నాలుగోరోజున దమితి ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం" అనే అంశంపైచర్చిస్తూఆయన ఈఅభిప్రాయం వ్యక్తం చేశారు.

సమితిలో ఉద్యోగ తగ్గించడానికి మరింత పథకాన్ని ప్రతిపాదనలు చేయాలిందిగా ఆయన సమితి సెక్రటరీజనరల్ పెరెజ్ డి క్యుల్లర్‌ను కోరారు.

ఎం. ఒ. ఎల్. పరీక్షలు

హైదరాబాదు, మే 5

ఎం. ఒ. ఎల్ పరీక్షలు ఇతర బిరియంటల్ పాఠ్య ప్రారంభించాల్సిన ఉంది కాని పాఠాలు పూర్తికాలేదు అని ఆ విద్యార్థులు వైస్‌ఛాన్సలర్ శ్రీ నవనీత రావుకు అందజేసిన విజ్ఞాపనపత్రం మేరకు వీరి పరీక్షల సమయాన్ని పొడిగించినట్లు తెలిసింది.

వచ్చే నెల 15 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంటుందని ఉస్మానియా యూనివర్సిటీ ఓరియంటల్ కళాశాలకు చెందిన అధికారి ఒకరు తెలిపారు.

నాకు ప్రజల మద్దతు ఉంది : బెనెజీర్

కరాచీ, మే 5

పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా ఎన్నికలు జరపడానికి తరుణం ఆసన్నమయిందని ఆమెకు మద్దతుగా ప్రజలు నిలిచి పూర్తిగా ప్రతిపక్ష నాయకురాలు బెనజీర్ భుట్టో అన్నారు. 10 లక్షల ప్రజల సమక్షంలో మాట్లాడి వచ్చిన తరువాత పత్రికల వారితో మాట్లాడుతూ పాకిస్థాన్‌లో పరిస్థితి ఆందోళనకరంగా వుందన్నారు.

ప్రజలు మార్పుకోరుతున్నారని, ప్రభుత్వంతో ప్రతిపాదించే ఉద్దేశం వారికి లేదని, ఎన్నికలు మాత్రం కోరుకుంటున్నారని అంటున్నారని బెనజీర్ భుట్టో అన్నారు.

ఉప సర్పంచ్ హత్య

గుత్తి, మే 5

పెద్ద వడుగూరు మండలంలోని మేడిపూడంపల్లి గ్రామస్థులైన యం. గరుడ శేఖరరెడ్డి వర్గానికి చెందినవారు ట్రాక్టరులో గుత్తి కోట్టకు వస్తుండగా, మార్గమధ్యంలో గుత్తి అనంతపురంవద్ద 30 మంది ప్రత్యర్థులు వారిని అడ్డగించి మారణాయుధాలతోను, బాంబులతోను దాడి చేశారు. ట్రాక్టరులోని ఉప సర్పంచ్ తెరికి కుళ్ళాయి రెడ్డి బాంబుగాయాలతో అక్కడిక్కడే మరణించాడు.

ఈడిగి బ్రహ్మయ్య అనే వ్యక్తికి బలమయిన గాయాలు తగిలాయి. మరో నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. అనంతపురం డి.ఎస్.పి. ఆధ్వర్యంలో గుత్తి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(కం)

రైళ్ల రాకపోకలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

		పోక		రాక
మద్రాస్ బార్డర్ ఎక్స్‌ప్రెస్	బు.	6-30	ఉ.	10-20
తూర్పుకోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7-15	రా.	8-35
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	సో.	3-00	ఉ.	8-15
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ.	4-15	ఉ.	8-45
కాకతీయ పాస్ట్ పాసింజర్	సో.	5-45	ఉ.	9-45
కాయకీడ్ ఎక్స్‌ప్రెస్	సో.	6-00	ఉ.	8-35
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా.	7-00	ఉ.	7-45
జఫారుద్దీన్ (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా.	8-40	ఉ.	6-35
కొయ్యాయి ఎక్స్‌ప్రెస్	రా.	8-45	ఉ.	6-15
కాజీపేట పాసింజర్	ఉ.	7-50	రా.	11-30
కాయకూర్ పాసింజర్	ఉ.	7-00	ఉ.	9-10
పూనె పాసింజర్	సో.	2-15	రా.	11-00
నర్లపైద్యనాథ్ పాసింజర్	రా.	9-30	ఉ.	11-00.

సికింద్రాబాద్ (బ్రాడ్‌గేజ్)

మద్రాస్ బార్డర్ ఎక్స్‌ప్రెస్	సో.	7-05	ఉ.	9-35
తూర్పు కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7-50	రా.	7-45
ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7-15	మ.	8-00
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ.	6-15	రా.	9-20
కొయ్యాయి ఎక్స్‌ప్రెస్	మ.	12-45	సో.	8-10
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ.	2-30	మ.	1-35
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	సో.	4-50	ఉ.	7-50
మిరాజ్ ఎక్స్‌ప్రెస్	సో.	8-45	ఉ.	12-05
కాకతీయ పాస్ట్ పాసింజర్	సో.	6-15	ఉ.	9-00
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా.	7-35	ఉ.	6-50
సరకొయ్యూర్ ఎక్స్‌ప్రెస్	రా.	8-30	ఉ.	6-25
జఫారుద్దీన్ (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా.	9-20	ఉ.	5-40
నర్లపైద్యనాథ్ పాస్ట్ పాసింజర్	ఉ.	8-30	రా.	6-40
లింగంపల్లి షటిల్	ఉ.	6-20	సో.	5-10
కాజీపేట పాసింజర్	ఉ.	9-20	రా.	9-50
నల్గొండ పాసింజర్	సో.	8-50	ఉ.	11-15

గమనిక:

1. ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ బారమునకు నాలుగుసార్లు సికింద్రాబాద్ నుండి అది, మంగళ, బుధ, శుక్ర వారములలో బయలుదేరును. ఢిల్లీ నుండి వచ్చు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు అది, మంగళ, గురు, శుక్రవారములలో చేరును.

2. బెంగుళూరు-న్యూఢిల్లీల మధ్య కర్నాటక ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్ ద్వారా ప్రయాణించును. బెంగుళూరు నుండి న్యూఢిల్లీ పోవు ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి సోమ, గురు వారములలో సికింద్రాబాద్ నకు ఉ. 6.40 గంటలకు చేరి ఉ. 7.15 గంటలకు బయలుదేరును. న్యూఢిల్లీ నుండి బెంగుళూరు పోవు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ప్రతి సోమ, గురువారములలో రా. 11.45 నకు చేరి, రా. 11.55 గంటలకు బయలుదేరును.

3. మద్రాస్ బార్డర్ ఎక్స్‌ప్రెస్ బారమునకు మూడుసార్లు హైదరాబాద్ నుండి సోమ, బుధ, శుక్రవారములలో బయలుదేరును, మద్రాస్ నుండి సోమ, బుధ, శుక్రవారములలో వచ్చును.

సికింద్రాబాద్ (మీటర్‌గేజ్)

గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	9-00	ఉ.	6-10
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	సో.	4-00	ఉ.	9-50
అజంతా ఎక్స్‌ప్రెస్	సో.	6-40	ఉ.	10-30
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా.	7-40	ఉ.	7-30
మన్మాడ్ పాసింజర్	ఉ.	5-50	రా.	10-40
విజయవాడ్ పాసింజర్	ఉ.	11-40	ఉ.	9-45
అజ్మీర్ పాస్ట్ పాసింజర్	మ.	4-35	మ.	1-15
మన్మాడ్ పాస్ట్ పాసింజర్	రా.	10-05	ఉ.	5-35
తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	సో.	6-00	ఉ.	10-55

కాచిగూడ (మీటర్‌గేజ్)

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ.	4-23	ఉ.	9-25
అజంతా ఎక్స్‌ప్రెస్	సో.	6-00	ఉ.	11-10
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా.	7-00	ఉ.	8-10
ద్రోణాచలం పాసింజర్	ఉ.	6-10	రా.	9-00
మహబూబ్‌నగర్ పాసింజర్	ఉ.	9-15	సో.	5-45
అజ్మీర్ పాస్ట్ పాసింజర్	మ.	3-50	మ.	1-55
కర్నూల్‌టౌన్ పాసింజర్	సో.	5-30	మ.	1-10
మన్మాడ్ పాస్ట్ పాసింజర్	రా.	9-25	ఉ.	6-20
తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	సో.	6,16	ఉ.	10-32
గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	9-25	ఉ.	5-35

గమనిక:— (1) కాచిగూడ - అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ బారమునకు అయిదు పార్టు ప్రతి సోమ, మంగళ, గురు, శుక్ర, శనివారములలో కాచిగూడ నుండి బయలుదేరును. ప్రతి సోమ, మంగళ, గురు, శుక్ర, శనివారములలో కాచిగూడ చేరును.

బెంగాల్ సచివాలయం ఘెరావ్ ఎత్తు రాజకీయ స్టంట్

కలకత్తా, మే 5

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర సచివాలయం రైటర్స్‌బిల్డింగ్స్‌ను మే 21న ఘెరావ్ చేయడానికి కాంగ్రెస్ (ఐ) చేస్తున్న ప్రయత్నం "రాజకీయ స్టంట్"గా మాజీ కేంద్రమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ అభివర్ణించారు. బామపక్ష ప్రభుత్వ "దుష్పరిపాలన"కు విరసనగా రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

ఢిల్లీనుంచి ఇక్కడికి రాగానే హౌరా స్టేషన్ బస్ డిపోవద్ద కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, బామపక్ష ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని ప్రభుత్వ వైఫల్యం గురించి ప్రజలకే నమ్మకం కలిగించడం ముఖ్యమని, ఇతర కార్యక్రమాలవల్ల వలితం పుండదని శ్రీ ముఖర్జీ అన్నారు.

తనను "ప్రజాస్వామ్య విరుద్ధంగా" పార్టీ నుంచి బహిష్కరించారని వచనిత్తంగా వ్యవహరించి పార్టీని ముక్కచెక్కలుచేసే అధికారం పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీకి ఇవ్వబడలేదని ఆయన అన్నారు.

కాంగ్రెస్(ఐ) అధిష్టానవర్గం కైకొన్న నిర్ణయం తుది తీర్పని శ్రీ ముఖర్జీ వ్యాఖ్యానించారు. నినలైన కాంగ్రెస్‌వాదులకు కాదు ప్రజల ముందుకు వెళ్ళి పార్టీ సిద్ధాంతాలను, ఆదర్శాలను ప్రచారం చేస్తానని ఆయన చెప్పారు.

మారిన జాతీయ విద్యావిధానాన్ని విమర్శిస్తూ, దేశంలో 70 శాతం ప్రజలు నిరక్షరాస్యులై వుండగా ఆదర్శ పాఠశాలల గురించి ఆలోచించడం అర్థరహితమని మామూలు బ్లాక్ బోర్డులతో మామూలు పాఠశాలలో మరిన్ని నెలకొల్పడమే ప్రస్తుత అవసరమని శ్రీ ముఖర్జీ సూచించారు.

శ్రీ ముఖర్జీతోపాటు పార్టీ ప్రమోషన్ తర్యకు గురైన శ్రీ ప్రకాశ్ మెహరోత్రా ప్రసంగిస్తూ తాను ఎలాంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదని అన్నారు.

హౌరాస్టేషన్‌లో శ్రీ ముఖర్జీకి స్వాగతం పలికినవారిలో శ్రీ ముఖర్జీ సన్నిహిత సహచరుడు కాసనసభ్యుడు శ్రీ ఆనంద మోహన్ బిశ్వాస్ బద్దరు కాన్సిలర్లు కూడా వున్నారు.

గత లోకసభ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినవారు శ్రీ ముఖర్జీకి స్వాగతం పలికారని వీరిపై క్రమశిక్షణ చర్య తీసుకోవచ్చునని పశ్చిమ బెంగాల్ పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ పి.ఆర్. దాస్ మున్షీ విలేఖరులతో అన్నారు.

శ్రీలంకతో చర్చలు ప్రయోజనకరం

మద్రాస్, మే 5

శ్రీలంక ప్రభుత్వంతో తమిళుల సమస్యపై జరిపిన చర్చలు ప్రయోజనకరంగా వున్నాయని నలుగురు సభ్యుల భారత ప్రతినిధివర్గం నాయకుడు కేంద్రమంత్రి శ్రీ చిందంబరం అన్నారు.

కొలంబో నుంచి ఢిల్లీ తిరిగివెళ్తూ ఇక్కడ దిగిన శ్రీ చిదంబరం పత్రికల వారితో మాట్లాడుతూ చర్చల వివరాలను ప్రధానికి నివేదించగలమని ఆ తరువాత ఆయన తగు చర్యలు తీసుకోగలరని అన్నారు.

కొత్త విద్యావిధానం: ఆంధ్ర ముస్లింల సూచన

హైదరాబాద్, మే 5

కొత్త విద్యా విధానాన్ని రూపొందించే సమయంలో మైనారిటీల నిర్వహణలోని విద్యాసంస్థలకు రక్షణ కల్పించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముస్లిం ప్రతినిధి బృందం ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని కోరింది.

హరిజన, గిరిజనుల సమస్యలు: స్టేట్ బాంక్ అధికారి పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 5

హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటిని సత్వరం పరిష్కరించేందుకు స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజరు శ్రీ పి. జి. కాకోడ్కర్ అంగీకరించారు.

భాగాదారుల సమావేశంలో శ్రీ కాకోడ్కర్‌తోబాటు చీఫ్ రీజనల్ మేనేజర్ శ్రీ వై. రాధాకృష్ణన్, రీజనల్ మేనేజర్ శ్రీ టి. ద్వారకానాథ్ పాల్గొన్నారు.

కోనాయిపల్లి హత్యకేసులో తొమ్మిది మంది అరెస్టు

సిద్దిపేట, మే 5:

సిద్దిపేట డివిజన్ సంగుగూడు మండలం కోనాయిపల్లి గ్రామంలో గతనెల 6వ తేదీన యాదవరెడ్డిని హత్య చేశారన్న ఆరోపణపై తొమ్మిది మంది నిందితులను గతనెల 27న అరెస్టు చేశారు.

వీరు స్థానిక కోటిలింగాలదేవాలయంలో దాగియుండగా పోలీసులు అరెస్టుచేసి కోర్టులో హాజరు పరచగా వారిని మేనెల 15 వరకు రిమాండుకు పంపినట్లు సిద్దిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ షాబుద్దీన్ తెలిపారు.

నిందితులలో ఉపాధ్యాయుడుగా వున్న శ్రీ నిమ్మ మల్లారెడ్డిని సస్పెండ్ చేశారు. నిందితులనుండి ఆయుధాలు స్వాధీనం చేసుకొన్నట్లు శ్రీ షాబుద్దీన్ తెలిపారు.

(కం)

కాంగ్రెస్ ఎం. పి. దేశాయ్ మృతి

బొంబాయి, మే 5

కర్నాటకకు చెందిన కాంగ్రెస్ ఎం. పి. శ్రీ వి.వి. దేశాయ్ గుండె జబ్బుతో మరణించారు. ఆయన వయస్సు 64. భార్య నలుగురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు వున్నారు.

శ్రీ దేశాయ్‌కి ఏడాదిక్రితం అమెరికాలో బైపాస్ సర్జరీ జరిగింది.

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ ఎక్స్‌టెన్షన్ కౌంటర్ ప్రారంభోత్సవసభలో ప్రసంగిస్తున్న స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాదు సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ పి. జి. కోకోడ్కర్.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. చైత్రమాస బ. త్రయోదశి: మంగళవారం

1986 వ సం. మే 6: మంగళవారం. బ. త్రయోదశి: రా. 11-22
రేవతి: రా. 2-52. వర్జ్యం: 1-43 మొదలు 3-28 వరకు.

1986వ సం. మే 7: బుధవారం. బ. చతుర్దశి: రా. 1-23,
అశ్విని: తె. 5-29. వర్జ్యం: రా. 1-02 మొదలు 2-48 వరకు.

శ్రీ క్షయనామ సం. చైత్రమాస బ త్రయోదశి: 6-5-1986 మంగళవారం

చిక్కుల్లో పడిన బర్నాలా

—*—

అమృత్‌సర్ స్వర్ణమందిరంలోకి పోలీసువారు ప్రవేశించి పందుకు నిరపనగా పంజాబు మంత్రులు ముగ్గురు మంత్రివర్గం నుంచి తప్పుకున్నారు. వ్యవసాయశాఖమంత్రి కాప్టెన్ అమరీందర్ సింగ్, విద్యాశాఖమంత్రి శ్రీ సుఖజిందర్ సింగ్, పర్యాటక శాఖామంత్రి శ్రీ ఛోటేపూర్‌లకి ముఖ్యమంత్రి తాము తీసుకోబోయే చర్యనిగురించి చెప్పలేదని ఊహించాలి. మంత్రులు ముగ్గురు శాతుండా అకాలీదళ్ కార్యాచరణ పంథానికి చెందిన ముగ్గురు శ్రీయుతులు బాదల్, తోహ్రా, తెకదార్‌లు కూడా ఆ సంఘంనుంచి తప్పుకున్నారు. అయితే అందరూ అకాలీదళ్‌లోనే ఉండటానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తోంది. గుడిలోనిదౌర్జన్యవాదులని తొలగించటానికి ఈ అకాలీనాయకులు త్యాగుల బట్టులని పంపి ఉండేవారుట. పోలీసు దళాలు పవిత్రమయిన ఆలయాన్ని ప్రవేశించి ఉండరాదని వారు అంటున్నారు.

శ్రీ బర్నాలా ఏ విధంగా చూసినా చిక్కులలోనే ఉన్నారని అంగీకరించాలి. దౌర్జన్యవాదులని అదుపులోకి తీసుకురాక [illegible] నిస్సహాయుడనే చెడ్డపేరు ఇంకా [illegible] ముందు [illegible] గుడిలోకి రక్షకదళాలని పంపితే చెడ్డ పని చేసిన వారుగా విమర్శించబడుతున్నారు. పంజాబులో బాధ్యతలేకుండా ప్రవర్తించని రాజకీయవాదులు ఇంచుమించు కనపడరనే అనాలి. ఇంచుమించు అందరూ ఆవేశాలని ఇంతగా రెచ్చగొట్టకుండా ఉండి ఉంటే ఒక పవిత్రమయిన దేవస్థానంలో దౌర్జన్యవాదులకి చోటులేదని అంగీకరించేవారే ఎక్కువ మంది ఉండేవారు. శ్రీ బర్నాలా తమ పట్టుదలని వదులుకోకుండా దౌర్జన్యవాదుల ఆటలు కట్టటానికి తగిన ప్రయత్నాలు కొనసాగిస్తూ ఉండగలరని ఆశించాలి.

నిరాయుధీకరణ ప్రయత్నాలకు తోడ్పాటు

—*—

సోవియెట్ యూనియన్‌లోని చెర్నోబుల్ అణుశక్తి కేంద్రం మంటలు చల్లారినట్లు వార్తలు తెలుపుతున్నాయి. తూర్పుయూరోపు దేశాలలో ఏమి జరుగుతోందో స్పష్టంగా తెలుసుకోవటం కష్టం కనుక అక్కడి అధికారులు చేసే ప్రకటనలని ఇతర వార్తలతో అన్వయం చేసుకుని ఈ విధంగా ఊహిస్తున్నారు నిపుణులు. పూర్తి వివరాలు వెలువడటానికి కొంత కాలం పట్టవచ్చు. ప్రచ్ఛన్నయుద్ధంలో అణ్వస్త్రాలపాత్ర అతి ప్రధానమయినదిగా ఉంటున్నప్పటికీ సోవియట్ యూనియన్‌లో అణుశక్తికేంద్రం ఒకటి దెబ్బతిన్నదని తెలియగానే పాశ్చాత్య దేశాలవారు తయితం సహాయం చెయ్యటానికి ముందుకు రావటం ముదావహం. ప్రస్తుతం జరుగుతున్న నిరాయుధీకరణం ప్రయత్నాలు ఫలవంతంకావటానికి ఈ సంఘటన తోడ్పడగలదని ఆశించాలి.

అణుశక్తి పాటవపరీక్షలు తప్పు అంటారు కొందరు. ఒక విధంగా చూసినట్లయితే అణుశక్తిద్వారా విద్యుచ్ఛక్తి తయారు చెయ్యటానికి జరిగే ప్రయత్నాలు సయితం హానికరమే అని అంగీకరించాలి. అమెరికాలో, రష్యాలో సంభవించిన ప్రమాదాలే దానికి నిదర్శనం. చెర్నోబుల్ ప్రమాదం ఫలితంగా రేడియోధార్మిక శక్తికల పదార్థాలు వాతావరణంలోకి ఎంత మాత్రం ప్రవేశించాయో చెప్పటం తేలికకాదు. జపాన్‌లోని హిరోషిమాలో అ.బం.రా. వారు అణుబాంబు ప్రేళారన్న సంగతి అందరికీ తెలిసిందేకాని దానివలన జపాన్-అమెరికా సంయుక్తరాష్ట్రాల మధ్య సంబంధాలు పూర్తిగా చెడిపోలేదు. రష్యాదగ్గిర ఉన్న కొన్ని దేశాలలో చెర్నోబుల్ సంఘటన వలన కలిగే భయాలు ప్రచ్ఛన్న యుద్ధం యొక్క తీవ్రతని మరింతగా పెంచవని ఆశించాలి.

పంజాబ్ ఘోరకలి వెనుక....

నాటి స్వాతంత్ర్య సమరంలో అగ్రభాగాన నిలిచింది పంజాబ్. లాలా లజపతిరాయి, భగత్‌సింగ్ వంటి భరతమాత ముద్దుబిడ్డలను జాతికందించింది పంజాబ్. ఆసియన్ బాలాజాగ్ దురాంతానికాదేశాలిచ్చిన పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ సర్ మైకేల్ డయ్యర్‌ను 1940 మార్చి 13న లండన్‌లో కాల్చివేసాడు. సర్దార్ ఉద్దమ్‌సింగ్. డయ్యర్‌మీద కక్ష తీర్చుకొనడానికి రెండు దశాబ్దాలు ఓపిక పట్టాడు పట్టువదలని సర్దార్ ఉద్దమ్‌సింగ్. ఎన్నడో దెబ్బయిపోయిన్నాడే కెనడాలోని సిక్కులను సంఘటిత పరిచి, స్వాతంత్ర్య సాధనకు పురిగొల్పాడు గుదుడత్‌సింగ్ దేశరక్షణదళానికి. ఇంటికొకరి చొప్పున ప్రసాదించింది పంజాబ్. ఐదుగురాష్ట్రాలకి పెద్దఎత్తున ఆహారధాన్యాలనందించి ఆదుకొంటున్నది పంజాబ్. 1965 నాటి యుద్ధంలో పెద్ద సంఖ్యలో పాకిస్థాన్ సైనికులు పారాచ్యూట్‌లపై దిగారు. తొలుదొలత వారిని పట్టుకొని నిర్వచించింది నిరాయుధులైన పంజాబ్ రైతాంగం, గ్రామీణజనం. అటువంటి ఔన్నత్యం గల పంజాబ్ నేడు కుతంత్రులమై ఉడికిపోతున్నది. తీవ్రవాదానికి మారుపేరుగా మిగిలిపోయింది అరాచకం రాజ్యం చేస్తున్నది. హింసావాదం తరాల నృత్యంగావిస్తున్నది. ఈ రావణాసుర కాష్ఠం మన ప్రియతమ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని బొట్టన పెట్టుకొన్నది. పంజాబ్‌శాంతి దూత సంత్ లోంగోవాలాను బలిగొన్నది. అసంఖ్యాకంగా అమాయకులను అహుతిగొన్నది.

అసలు పంజాబీభాష మాట్లాడేవారికి ప్రత్యేకించి ఒకరాష్ట్రం రూపొందినదాకే ఈ సమస్యకు పంజాబ్ రూపకల్పన అటు భాషా సమస్యను పరిష్కరించదు సరిగదా, ఇటు మతతత్వాన్ని మరొకవంక మతతత్వాన్ని కూడా పెంపొందిస్తుందని 1986లోనే హెచ్చరించింది రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం.

కానీ మనం వినలేదు. పర్దూప్‌కైరోన్ కాలంలోనే సిక్కులకొక ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఆలజడివున్నది. అది సాధ్యపడకపోతే కనీసం సిక్కు మెజారిటీతోవున్న రాష్ట్రమన్నా వుండాలనేవాదమొకటుండేది. పంజాబీమనదు మువిలిపిలో భాషా అధికార భాష చెయ్యాలనేది వారికోరిక. కేంద్ర సర్వీసులలో జనాభా ప్రాతిపదికపై సిక్కులకు ప్రత్యేకమైన వాటా కావాలనేవారు. దాని కంగీకరించిన సర్దార్ వల్లభాయి, అదామాషా సైనిక దళాలకుకూడా వర్తింపగలదని రెండు విప్లవదంతో, అవాదం సద్దుమణిగింది. అకాలీలదొక అపూర్వ రాజకీయ శక్తిగా లోకానికి చూపాలని, అకాలీదళ్ ఆనందపుర్‌లో ఢిల్లీలో ప్రదర్శనజరపడానికి పిలుపునిచ్చారు భారానింగ్. పంజాబీలుభాష ప్రత్యేక సిక్కురాష్ట్రం నినాదాలిచ్చారు. లారీలపైనా, రైళ్ళపైనా వచ్చే ప్రదర్శకులకు అన్నపానాదులందించడానికి దారిపొడుగునా శిబిరాలు వెలిశాయి ఉక్కు మనిషి వల్లభాయిపటేల్ జాతాసింగ్‌మనిర్వహించారు. ఈ శిబిరాలను పెల్లాచెదురు చేశారు. ఆందోళనను అణచివేశారు. 1965 నాటి యుద్ధంలో పెద్ద సంఖ్యలో పాకిస్థాన్ సైనికులు పారాచ్యూట్‌లపై దిగారు. తొలుదొలత వారిని పట్టుకొని నిర్వచించింది నిరాయుధులైన పంజాబ్ రైతాంగం, గ్రామీణజనం. అటువంటి ఔన్నత్యం గల పంజాబ్ నేడు కుతంత్రులమై ఉడికిపోతున్నది. తీవ్రవాదానికి మారుపేరుగా మిగిలిపోయింది అరాచకం రాజ్యం చేస్తున్నది. హింసావాదం తరాల నృత్యంగావిస్తున్నది. ఈ రావణాసుర కాష్ఠం మన ప్రియతమ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని బొట్టన పెట్టుకొన్నది. పంజాబ్‌శాంతి దూత సంత్ లోంగోవాలాను బలిగొన్నది. అసంఖ్యాకంగా అమాయకులను అహుతిగొన్నది.

అసలు పంజాబీభాష మాట్లాడేవారికి ప్రత్యేకించి ఒకరాష్ట్రం రూపొందినదాకే ఈ సమస్యకు పంజాబ్ రూపకల్పన అటు భాషా సమస్యను పరిష్కరించదు సరిగదా, ఇటు మతతత్వాన్ని మరొకవంక మతతత్వాన్ని కూడా పెంపొందిస్తుందని 1986లోనే హెచ్చరించింది రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం.

కానీ మనం వినలేదు. పర్దూప్‌కైరోన్ కాలంలోనే సిక్కులకొక ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఆలజడివున్నది. అది సాధ్యపడకపోతే కనీసం సిక్కు మెజారిటీతోవున్న రాష్ట్రమన్నా వుండాలనేవాదమొకటుండేది. పంజాబీమనదు మువిలిపిలో భాషా అధికార భాష చెయ్యాలనేది వారికోరిక. కేంద్ర సర్వీసులలో జనాభా ప్రాతిపదికపై సిక్కులకు ప్రత్యేకమైన వాటా కావాలనేవారు. దాని కంగీకరించిన సర్దార్ వల్లభాయి, అదామాషా సైనిక దళాలకుకూడా వర్తింపగలదని రెండు విప్లవదంతో, అవాదం సద్దుమణిగింది. అకాలీలదొక అపూర్వ రాజకీయ శక్తిగా లోకానికి చూపాలని, అకాలీదళ్ ఆనందపుర్‌లో ఢిల్లీలో ప్రదర్శనజరపడానికి పిలుపునిచ్చారు భారానింగ్. పంజాబీలుభాష ప్రత్యేక సిక్కురాష్ట్రం నినాదాలిచ్చారు. లారీలపైనా, రైళ్ళపైనా వచ్చే ప్రదర్శకులకు అన్నపానాదులందించడానికి దారిపొడుగునా శిబిరాలు వెలిశాయి ఉక్కు మనిషి వల్లభాయిపటేల్ జాతాసింగ్‌మనిర్వహించారు. ఈ శిబిరాలను పెల్లాచెదురు చేశారు. ఆందోళనను అణచివేశారు. మళ్ళీ పటేల్ జ్ఞప్తికొస్తున్నాడు ఆ ఆందోళన తలెత్తలేదు. అయితే అప్పట్లో జాతాసింగ్‌కి ద్రవ్య సహాయాన్నందిచేది కేంద్రంలో రక్షణ శాఖామంత్రిగానున్న శ్రీ బలదేవ్‌సింగ్ గావడం. గమనార్హం. సర్దార్‌పటేల్ శ్రీ బలదేవ్‌సింగ్ చెయ్యి మెలిపెట్టే పరిస్థితి కొంతవరకూ సద్దుకొంది.

దేశంలో భాషా ప్రయుక్తరాష్ట్రాలు అవిర్భవించడంతో, అకాలీలపంజాబీ సుభాషాదానికి కొత్త ఊతంవచ్చింది. ఆ ఉద్యమం ఉధృతంగాసాగేరోజుల్లో లాల్‌బహదూర్‌శాస్త్రి దేశీయాంగ మంత్రిగా నుండేవాడు. సాయిబులెటూ తమనుండి జారిపోయాడు గనుక, ఉన్న సిక్కులనైనా వదులుకోకుండా,గట్టిగా పట్టుకొందామని ఆలోచనలో పడ్డాడు. లాల్‌బహదూర్ ప్రధాని కావడంతో, పంజాబ్ విభజనపై ఒక నిర్ణయాని కొచ్చాడు. 1966లో కాంగ్రెస్ కార్యవర్గంలో పంజాబ్ విభజన కూడ్డదని, గట్టిగా వాదించాడు శ్రీ యు సు ఖ మొరార్జీదేశాయి, రాంకిషన్‌సింగ్, బిజూపట్నాయక్, హిందువులు, సిక్కుల మధ్య అంతరాలు, అగాధాలు దీనివల్ల అధికం కాగలవని, నెత్తి-నోరుబాదుకొన్నాడు, శ్రీ బిజూపట్నాయక్‌కు మిరిటరీ అనుభవంవున్నది. సైగాపెళ్ళి చేసుకొన్నది పంజాబ్‌లో. సరిహద్దు రాష్ట్రం పటిష్ఠంగా పెద్దదిగానుండడం, దేశభద్రతదృష్ట్యా అవసరమనివిజూ వాదం, పంజాబీ-హిందీ మాట్లాడేవారి మధ్య విభజనరేఖ కేవలం సిద్ధాంత పరమైనదేగాని, ఆచరణరీత్యా అమలులోలేనిదని వారి విశ్వాసం. పశ్చిమ పంజాబ్‌నుండి అన్ని జిల్లాలకు జనం వలసపోవడంతో, ఈ విభజన రేఖ మరింత మిధ్యగా మిగిలిపోయింది. మేడమ్‌గాంధీ ప్రధాని అయిన వెంటనే, పంజాబ్ విభజనకు పాకిస్థాన్‌ను కియమించారు. వారేమోవివాదాస్పదమైన 1950 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకొన్నారు. అల్పసంఖ్యాక వర్గాలవారిని దగ్గరకు తీయడం ద్వారా, జవహర్‌లాల్ కొన్ని రాజకీయ ప్రయోజనాలను సాధించగలిగారు. మేడమ్‌గాంధీ కూడా ఆ పంథాలోనే పయనించారు. సిక్కులు కూడా అల్పసంఖ్యాకులేగనుక, వారిని చేరదీయడంవల్ల రాజకీయ ప్రయోజనాలు సిద్ధించగలవని. అనిందారు. 1966 నవంబర్ మొదటి తేదీన, మేడమ్‌గాంధీ ప్రధానయి పట్టుమని పదిమాసాలుకూడా పూర్తికాకుండానే పంజాబ్ మూడుముక్కలుగా చీలిపోయింది. దేశవిభజన సమయంలో లాహోరుకు బదులుగా పంజాబ్‌కు పదుమానంగా వచ్చిన చండీఘర్ పంజాబ్, హర్యానాలకు ఉమ్మడి రాజధాని అయ్యింది, పైగా అది కేంద్ర పాలిత ప్రాంతంగా మిగిలిపోయింది. మేడమ్‌గాంధీ పెత్తనానికొచ్చిన కొద్ది కాలానికే ఈ చీలికరావడానికి కారణం, ప్రధానిగా ఆమె కార్యదక్షతను ప్రదర్శించడానికే. తనముందు ప్రధానిగానున్న లాల్‌బహదూర్‌శాస్త్రిగా, తాను అనిశ్చయత్వపు బండిభారాలో పడి గొట్టుమిట్టాడనని, తన తండ్రి జవహర్‌లాల్ మాదిరిగా క్లిష్ట సమస్యలను పరిష్కరించకుండా నానబెట్టనని, లోకానికి చూపడంకోసమే, ఆ విధంగా, అంతవేగిరంగా పంజాబ్‌ను మూడు ముక్కలు చేయడం. ఆ తదుపరి మరొక యాబై సంవత్సరాలకి హిమాచల ప్రదేశ్ పుట్టుకొచ్చింది. ఏమైతేనేం, స్వాతంత్ర్యం వచ్చినప్పుడు అమృత్‌సర్ మంది హర్మందిరపరకూ విస్తరించి వున్న పంజాబ్, కేవలం యాబై వేల చదరపు కిలోమీటర్లకు కుంచించుకు పోయింది. మిగిలివున్న పంజాబ్‌లోని హిందువుల జనాభా 42 శాతానికి దిగజారింది. దీనికితోడు అకాలీల కార్యకలాపాలు కేవలం సిక్కులవరకే పరిమితం గావించుకొన్నారు. ఆ విధంగా నుండటమే వారికి ప్రత్యేక గుర్తింపు విశ్వగలదని నమ్మాడు- తద్వారా నమ్మకమైన అనుచరవర్గాన్ని, గురుద్వారా అస్తులపై పెత్తనాన్ని దక్కించుకొనవచ్చని విశ్వసించారు. అలా కొనసాగితమే, వారి రాజకీయ మనుగడకు శ్రీరామరక్షయని భావించకపోయినా- అదే గుడునానక్ రక్షయని తలచారు. దానితో అకాలీల కార్యకలాపాలను హిందువులలోకి విస్తరించాలనే ప్రయత్నంగానీ, హిందువులలోకూడా బలం సంపాదించాలనే తాపత్రయంగానీ లేకుండా పోయింది. మొత్తం పంజాబ్ ప్రజల ఆశయాలను- అభీష్టాలను ప్రతిబింబించాలనే ఆశయం కూడా వారికి లేకుండా పోయింది. ఇది క్రమంగా మనగురించి- సిక్కులకు మధ్య వైరుధ్యాన్ని పెంపొందించింది. ఎంజాబ్‌లోని హిందూ కుటుంబాలలో అదాగా ఒక ఆదాత ముండేది. మొదటిబిడ్డను సిక్కుమతంలోనికి మార్చేవారు. దేశవిభజనకు ముందు, మదన్ మోహన్ మాలవీయా కాలంలో హిందూ - ముస్లిం మత సంఘర్షణల దృష్ట్యా, సిక్కులు హిందువుల రక్షణదూసే యోధులుగా పేర్కొని, మొదటిబిడ్డను సిక్కుగా మార్చమని పిలువువిచ్చారు. అకాలీ ఆందోళన తీవ్రంగానున్న రోజులలో కూడా హిందూ మహిళలు, బిడ్డలను సిక్కుగా మార్చడానికి స్వర్ణదేవాలయానికి తీసుకొని వెడుతూనే వుండేవారు. దేశ విభజన కూడ దవి జారిపోయాడు సిక్కులు, హిందువుల మధ్యే. అటువంటి సుదీర్ఘ చరిత్ర, అన్యోన్యత వున్న హిందు-సిక్కుల మధ్య అంతరాలు అగంతమయ్యాయి. అరవి అగ్నిజ్వాలలు పంజాబ్‌అంతటా అలముకొన్నాయి. దీనికి ప్రధాన బాధ్యులు అకాలీలే- సిక్కులది ప్రత్యేకజాతిగా వాడు పేర్కొనడం ద్వారా, హిందువులను కావాలనే దూరం చేసుకొన్నారు-

—డా॥యలమంచిలి శివాజీ

రాజధాని - రాజధానేతర ఉద్యోగులు

ఆర్యా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పనిచేసే ఉద్యోగులకు, రాష్ట్ర రాజధాని నగరంలో పనిచేసే ఉద్యోగులకు పనివారంలో, పనిపరిస్థితుల్లో తారతేడా ఉంది, ఈ తేడాలు కుప్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఇప్పటివరకూ నియమించబడిన పేరిపిజన్ కమీషనర్లెవరూ పట్టించుకోలేదు. రాజధాని నగరంలో పనిచేసే ఉద్యోగులకు కొన్ని సౌకర్యాలను పెంచాలనే విషయం ప్రభుత్వానికి పట్టడంలేదు.

1. సెక్రెటేరియట్ - నాన్ సెక్రటేరియట్ ఉద్యోగులమధ్య ప్రభుత్వం తేడా చూపిస్తున్నది. 30 ఏళ్ళనుండి ఉద్యోగులు ఈ తేడాను రూపుమాపాలని మొర పెడుతున్నా ప్రభుత్వం వినలేదు. మరి రాజధాని - రాజధానేతర ఉద్యోగులమధ్య కూడా ప్రభుత్వం తేడాఎందుకుచూపదు ?

2. ఉదాహరణకు ప్రకాశంజిల్లా వైశాల్యం 17620 చదరపు కిలోమీటర్లు అంత విశాలమైన భూమిలో 23 లక్షలమంది ప్రజలు సౌకర్యంగా నివసిస్తున్నారు. అయితే అంతకంటే ఎక్కువ మందిజనం కేవలం 217 చదరపుకిలోమీటర్ల వైశాల్యంగల పట్టణంలో కిక్కిరిసి నివసిస్తున్నారు. వాస్తవానికి ఎవరికి ఎక్కువ సౌకర్యముంది? జనసాంద్రత తమబట్టి అలవెన్సులు పెంచవద్దా ?

3. నగరశివార్లలో నివసించే ఉద్యోగి కనీసం 30 కిలోమీటర్లు ప్రయాణం చెయ్యాలి. అంటే జిల్లాలలోని ఉద్యోగులకంటే రాజధానిలోని ఉద్యోగులు ఒకగంటముందే బయలుదేరాలి. ఒకగంట ఆలస్యంగా ఇంటికి చేరాలి. అంటే రెండుగంటలు కేవలం ప్రయాణానికే వెచ్చించాలి? దీనికి ప్రతిఫలం ఏది ?

4. రోజురోజుకు పెరిగిపోతున్న జనాభా కొత్తగావెలుస్తున్న కార్యాలయాలు ప్రభుత్వ కేంద్రీకరణ తర్యవల్ల రాజధానిలో గృహ సమస్యలాలు తీవ్రమైపోయింది. రాజధానిలో 70శాతంఉద్యోగులకు ప్రస్తుతం స్వంతఇళ్ళులేవు. అద్దెలు భరించలేని స్థాయిలోఉన్నాయి. ప్రభుత్వ క్వార్టర్లు కొత్తగా కట్టడంలేదు. అవి లభించాలంటే భగీరది ప్రయత్నం చెయ్యాలి అప్పటికీ క్వార్టర్ లభించటం అసాధ్యమే. మరి రాజధాని నగరపు ఉద్యోగులకు "ప్రత్యేక ఇంటిఅద్దె"ను మంజూరుచేయవద్దా ? ప్రతిఏడు కొత్తగా క్వార్టర్లు కట్టించవద్దా ? స్వంతఇళ్ళవైస్థలాలు కేటాయించవద్దా ?

ఈ పనులన్నీ చేయకపోతే రాజధానిలో ఉద్యోగం పెట్టాకిరిలాగానే ఉంటుంది.

ఎస్. రహంతుల్లా ఇంటినంబర్ 5-64 భవానీనగర్. దిల్‌సుఖ్‌నగర్ పోస్ట్, హైదరాబాద్-36.

చలపతి-గణపతి — కళాభి

లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు

నీటి ఎద్దడి

ఆర్యా, మహబూబ్‌నగర్‌జిల్లా కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో నీటిఎద్దడి తీవ్రంగా ఉంది మిడ్గిల్, వెల్పండ, ఆమన్‌గల్, కల్వకుర్తి మార్కుల, తలకొండపల్లి, బంగారు మండలాల్లో నీటిఎద్దడితీవ్రంగా ఉన్నాకాని నీటి సమస్య పరిష్కారానికి అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారో ప్రజలకు అర్థంకాకుండాఉంది. దేశంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, మారినాకాని, మా గ్రామాల ప్రజల పరిస్థితి మారడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు దర్శనమిస్తారని ఎన్నికలు అయిపోయిన తదుపరి వాళ్ళ దర్శనాలు లేవని ప్రజలు అంటున్నారు. రాజకీయ నాయకులు అవసరముంటే కాళ్ళు పట్టుకుంటారు. అవసరము తీరిన తదుపరి చెప్పులో కొడతారని స్థానికులు అనుకుంటున్నారు. దీనికి ఉదాహరణ మహబూబ్‌నగర్‌జిల్లాలోని పలుగ్రామాల్లో నీటి ఎద్దడిని బట్టి చెప్పవచ్చును. దేశానికి స్వాతంత్ర్యంవచ్చిందికాని మా గ్రామాలకు స్వాతంత్ర్యం రావడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

గ్రామప్రజలతర్ఫున పోలిశెట్టి శాలకృష్ణ, 37-69 వల్లభనగర్, పనపర్తి, 509103

రేట్లు మారవా ?

ఆర్యా, ఆంధ్రరాష్ట్రంలో ఏపట్టణంలోగాని, ఏ పల్లెలోగాని, ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం, కొన్ని "తినుబండారాల రేట్లు" కేవలం బోర్డులో, బోర్డుపై పెద్ద, పెద్ద అక్షరాల రూపంలో గోడరాయబడేవే తప్ప, ఆచరణలో మాత్రం" శూన్యంగా కనబడుతున్నాయి.

కేవలం ప్రజల కంటి తుడుపుగా కనబడే యీ చట్టాలు, ఆచరణలో పెట్టించలేనప్పుడు. ప్రభుత్వం అటువంటి చట్టాలను తెచ్చి ప్రయోజనం లేదు.

బచ్చు వీర్రాజు. నెహ్రూ జంక్షన్, రాజమండ్రి-1

ఉత్తరకాండ

-యమిశెల పద్మాకరప్రసాదు

15వ సర్గ

—: మాణిభద్రుడు :—

తతస్తాన్ లవ్య విత్రస్తాన్ యక్షేంద్రాంశ్చ సహస్రశః
ధనాధ్యక్షో మహాయక్షం మాణిభద్ర మథాబ్రవీత్

రావణ రాక్షసక్రత్యానికి అదిరి బెదిరి చెల్లాచెదరైన యక్షులు వేలసంఖ్య మీద ఉన్నారు. ఆ దురవస్థ చూసి ధనపతి మాణిభద్రుడు అనే యక్షవీరుణ్ణి చూసి అన్నాడు.

రావణం జహి యక్షేంద్ర ! దుర్వృత్తం పాపచేతసం
శరణం భవ వీరాణాం యక్షాణాం యుద్ధశాలినామ్ 2

యక్షేంద్రా ! మాణిభద్రా ! వెళ్ళు ! దుశ్చరిత్రుడు, పాపచిత్తుడు ఆ రావణుణ్ణి హతమార్చిరా ! యుద్ధం చెయ్యాలనీ ఉత్సహించినా వాడిముందు నిలవ లేకున్న మనవారికి నువ్వు శరణు అవాలి.

—: మహోదాహు :—

ఏవముక్తో మహోదాహుః మాణిభద్రః మదుర్జయః
వృతో యక్ష సహస్రైస్తు చతుర్థి స్సమయోదయన్ 3

ధనపతి అలా చెప్పింది విని దుర్జయుడైన మాణిభద్రుడు నాలుగువేలమంది యక్ష సైనికులను వెంటనుండుకుని యుద్ధానికి ఉపక్రమించాడు.

(సశేషం)

ఓయిలీ సీరియల్

[గతసంచిక తరువాయి]

69 సుజాత కంగారుపడింది. "నేను మిమ్మల్ని దైవంగానే భావిస్తున్నాను. దైవం తన భక్తుడిని అన్యాయం చేయదేమో ! మనమే బిడ్డను వుంచుకుందాం." భయపడుతూనే చెప్పింది.

చక్రవర్తి నిశ్చయంగా అన్నాడు." మనకు పిల్లలు పుడతాడు. నీబిడ్డ మన పిల్లలలో అడ్జస్టు కాగలదా ?" అడిగాడు.

"వారికి ఎలా తెలుస్తుంది ఎవరో చెప్తే తప్ప ?"

ఏం జవాబు చెప్పాలో తోచలేదు చక్రవర్తికి, "మనం మొదట్లో అనుకున్న ప్రకారం, నువ్వా బిడ్డను నీ ప్రియుడికే యిచ్చేస్తావో, అనాథాశ్రమంలో వుంచుతావో... నిర్ణయం నీది. నేనుమాత్రం యిది భరించలేను." నిశ్చయంగా అన్నాడు.

"ఆ విషయం యిప్పుడే ఎందుకులెండి... ఇంతకీ మీ ప్రెండు గురించి చెప్తూ టాపిక్ మనగురించి చెప్తున్నాడు... అది చెప్పండి."

"అన్నట్టు మరిచేపోయాను. ఒక పనిచేద్దాం" ఆగాడతను.

"ఏమిటి ?"

"ఏం లేదు. నువ్వు ప్రసవించాక నాతో పాటు వచ్చేసెయ్... నేను నీ ప్రియుడిని ఎక్కడున్నా వెదికి తీసుకువస్తాను. మనం ముగ్గురం ఒకే యింట్లో వుందాం. నేను నీకు భర్తగా సమాజంతో సంప్రదాయం రక్షణయిస్తాను... మీరిద్దరూ ముసుసటి జీవితం గడుపుకోవచ్చు." చక్రవర్తి నిజానికి యిలా మాట్లాడాలనుకోలేదు. కాని చటుక్కున నోటినుంచి జారిపోయిన మాటలు.

సుజాతకు నవ్వొచ్చింది. "తెలుగు సినిమాలు చూడటం అలవాటు చేసుకున్నారా ? అసలు భార్యకి మరో వ్యక్తితో సంబంధం వుందని తెలిస్తేనే భరించలేదు భర్తలు. అటువంటిది మీరు నన్ను నా ప్రియుడికి అప్పగించి మీరు చూస్తూవుంటారా ?"

ఆమె ధైర్యాన్ని అభినందించాడు చక్రవర్తి.

"సరేలే నేను లేనప్పుడు మీ ప్రెండొస్తే... ఏంచేస్తావు... కుర్చీవేసి, కాఫీయిస్తావా ?"

"లేదు. కుర్చీవేయను, కాఫీ యివ్వను. నేను మరొకరి భార్యనని గుర్తు చేస్తాను. ఇకపైన రాకుండ్డని మందలిస్తాను. అతను ఎదురుతిరిగితే మరోదారి చూస్తాను." సుజాత అంటోంది.

"ఏంచేస్తావు" అడిగాడతను.

"నా భర్త వున్నప్పుడు రమ్మంటాను... భర్త సమక్షంలో అతనికి విషం యిచ్చి చంపేసి నాదారికి అడ్డం తొలగించుకుంటాను. పోలీసులు, కేసులు, కోర్టులు అన్నా భయపడను."

సుజాతకు విశ్వనాథ్ గుర్తుకొచ్చాడు. అతనుచేసిన దారుణం గుర్తుకొచ్చింది. చేసిన మోసం చెక్కిరిస్తోంది. అందుకే ఆవిధంగా చెప్పింది జవాబు. చక్రవర్తి విశ్వనాథ్ గురించే చెప్తున్నట్లు గ్రహించిందామె.

"కాని అనుకున్నంత తేలికగాదు ఆవిషయం. ఆడదాన్ని అర్థం చేసుకోడం తేలికగాదు. నువ్వుకూడా తెలుగుసినిమాలు చూసే చెప్పిన డైలాగులూవుంటున్నాయి" ఎల్లాగో అన్నాడు అతను.

"మీరు ఎలా అనుకున్నాసరే... కాని మీరు నాకు చేసిన ఉపకారం కృతజ్ఞతగా భావిస్తున్నాను." అంది సుజాత.

"ఆ విషయం నువ్వు గుర్తుంచుకోవాలి..." కొంచెం తటపటాయించాడు.

"ఏమిటి" ఆత్రంగా అడిగింది.

"ఇది అనిశ్చిత [illegible] రోజు గడవాలంటే ఎంత కష్టంగా వుంటోంది. దినదిన గండంగా వున్న రోజులు. నాకేదైనా జరగరానిది జరిగితే మాత్రం నువ్వూ నీ ప్రెండునే పెళ్ళిచేసుకోవాలి. నేను ఉత్తరంరాసి సిద్ధిస్తాను అందరికి చూపించి మీరిద్దరూ ఒకటైతే అంతకన్నా కావల్సిందేముంటుంది." చక్రవర్తి తెలివింపు కళ్ళని దాచే ప్రయత్నం చేస్తున్నాడు

"అలాగయితే మీరు నాకు మరో ఉపకారం చేయాలి."

చక్రవర్తి ఆశ్చర్యంగా అడిగాడు "ఏమిటి" అని.

[ఇంకావుంది]

దినఫలం

6 5 1986 మంగళవారం శక సం 1908 వైశాఖం 16

మేషం: ఏమో ! దినఫలం ఎలాగుంటుందో ! ఈ దిన కార్యక్రమం ఎలా సాగుతుందో. రావలసిన డబ్బు రాలేదే ! అని ఆందోళన చెందరాదు. ఒక్కవంచి పనిచేస్తే అన్నంటా అనుకూలమే

వృషభం: సాహిత్యసభలందు కొందరు పేరుతెచ్చుకొంటారు. స్థిరాస్తిని అంతో ఇంతో అభివృద్ధిచేయాలని కొందరు సంకల్పిస్తారు. రాజకీయంగా శ్రమించుటవసరం.

మిథునం: మాటకు విలువ పెరుగుతుంది. సభా మర్యాదకు కొందరకు అవకాశమున్నది. వ్యాపారంలో నిరాశేపణగా అనుకూలమున్నది. శుభకార్యాదరణానికి అవకాశమున్నది.

కర్కాటకం: వ్యవహారరీత్యా ఉత్తమ ఫలదాయక దినం. యత్న కార్యసిద్ధి. రాజకీయంగా అనుకూలం. బాకీలు వసూలు కాగలవు. అభీష్టం సిద్ధిస్తుంది. గ్రహించండి.

సింహం: ఉద్యోగమందు కొ

"శాంతినివాసం" సెట్లో జాతీయ ఉత్తమనటి సుహాసినిని అభినందిస్తున్న రాధిక, అంగర సత్యం, అంగర విజయకుమార్. దర్శకుడు రామ్మోహనరావు, కెమెరా దర్శకుడు రఘు

"కమర్షియల్ చిత్రాలలో నటించడం తగ్గిస్తాను"

కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరము చిత్రపరిశ్రమకుయిచ్చే అవార్డులలో యీ ఏడు ఉత్తమనటిగా ప్రముఖనటి "సుహాసిని" (సందుబైరవి)ని ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే. ఉత్తమ నటిగా ఎంపికకాబడిన సుహాసినిని అభినందించడానికి వాహిని స్టూడియోకి వెళ్ళాను. ఆ రోజు ఆమె అంగరసత్యం నిర్మిస్తున్న "శాంతినివాసం" చిత్రంలో మాస్టర్ స్టార్ కృష్ణతో నటిస్తోంది. ఆ రోజున.

"తారినాటిరాత్రి చలిటీరిపోయే వేళ

సినిమా వార్తలు.

ఒడిలోని నాచెలి సొగసారిపోనివేళ" అనే పాటను దర్శకుడు జి. రామమోహనరావు కృష్ణ - సుహాసినిలపై చిత్రీకరిస్తున్నాడు. షాట్ షాట్‌కి మధ్య ఉండే సమయంలో సుహాసినితో కొన్ని విషయాలను ముచ్చటించడం జరిగింది.

ప్రశ్న : జాతీయస్థాయిలో ఉత్తమ నటిగా ఎన్నిక అయ్యారన్నవార్త తెలిసినప్పుడు ఎలాంటి అనుభూతి పొందారు?

సమా: ఇంత అని చెప్పలేను. వార్త తెల్పినవెంటనే నిజమనిపించింది అ తర్వాత ఎంతో ఆనందించాను. నిజం చెప్పాలంటే గతసంవత్సరమే నాకు యీ అవార్డు రావాల్సింది. కొందలో తప్పి పోయింది. అయినా యిప్పుడు ఎంతో ఆనందంగావుంది. యీ వార్తతెల్పిన వెంటనే మొట్టమొదట దర్శకుడు బాల చందర్‌గారితో ఫోన్‌లో మాట్లాడాను. నాకు మొట్టమొదట ఫోన్‌చేసి చెప్పాడు. ఆ తర్వాత ప్రేమనజీర్‌గారి అబ్బాయి షానవాజ్ ఫోన్ లోనే కంగ్రాట్స్ చెప్పాడు ప్రతాపోపాఖ్యాన ముందుగా యింటికి వచ్చి అభినందించాడు. యిది జరిగింది 28-4-86న అయితే నాకు యీరోజువరకూ కేంద్రప్రభుత్వం నుంచి ఏ సమాచారమూ అందలేదు. ఏమో యీపాటికి ఇంటికి టెలిగ్రామ్ వచ్చే ఉంటుంది.

ప్రశ్న : ఉత్తమనటిగా ఎంపికయిన విషయాన్ని ముందుగా మీకు ఎవరు చెప్పారు?

సమా: సుమలత నేను బాగా స్నేహితులం. జాతీయ అవార్డుల కమిటీలో ప్రేమనజీర్‌గారున్నారు. వారిద్వారా యీ విషయం తెలుసుకున్న సుమలత అమ్మగారు ఉంటుందేమో" అంటూ ముసిముసిగా నవ్వారు.

ప్రశ్న : ఉత్తమనటిగా ఎన్నికయిన తర్వాత ఏమన్నా సరికొత్త నిర్ణయాలు తీసుకోబోతున్నారా?

సమా : ఇప్పటి నా ఇమేజ్‌కి తగ్గే స్థాయిలో ఉండే చిత్రాల్లో మాత్రం నటించను.

ప్రశ్న : అంటే డాన్సులు గట్రా చెయ్యరా?

సమా : అబ్బే అలాంటిదేమీకాదు. పాత్రపరంగా చక్కని పాత్రల్ని ఉండే కథాచిత్రాల్లో నటిస్తానని నా అభిప్రాయం. కమర్షియల్ చిత్రాల్లో నటించడం తగ్గించడానికి ప్రయత్నిస్తాను.

ప్రశ్న :- మీకింతటి పేరురావడానికి ముఖ్య కారకులు ఎవరనుకుంటున్నారు?

సమా :- ఇంకెవరు- దర్శకులు బాలచందర్ గారే! వారి చిత్రం "సింధుభైరవి"లో రావడం ఎంతో ఆనందదాయకమైన విషయం. అలాగే కృష్ణగారితో నటిస్తున్న తొలి సినిమా యది. ఈ సందర్భంలో యీ షూటింగ్‌లో యింత ఆనందాన్ని పంచుకోవడాన్ని నేనెన్నటికీ మరువలేను.

ప్రశ్న :- కృష్ణగారిగురించి మీ అభిప్రాయం?

సమా :- "చాలా డిసిప్లిన్‌గా వుండే మంచిమనిషి శ్రీ కృష్ణగారు."

—జగన్

జాతీయ ఉత్తమ నటి సుహాసిని కొత్త నిర్ణయం

ప్రజలు, పరిశ్రమల అవసరాలు తీరుస్తున్న టెక్కలి విద్యుత్ కేంద్రం

సుమారు 36కోట్లరూపాయల ఖర్చుతో పూర్తిచేయబడిన టెక్కలి 132 కె.వి. విద్యుత్ కేంద్రానికి నేడుగా విజయనగరంజిల్లా గరివిడినుండి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతోంది. టెక్కలి స్టేషన్‌లో ఓల్టేజి తగ్గింపి 33కె.వి. ప్రత్యేక లైనులద్వారా పాలకొండ, పాతపట్నం, ఇచ్ఛాపురం, పలాసా, సోంపేట ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఆయాసబ్‌స్టేషన్లలో 11కె.వి. ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాగా పరిశ్రమలకు, పంపుసెట్లకు, చిన్న కుటీరపరిశ్రమలకు, కొన్ని పెద్ద రైల్వే స్టేషన్లకు సరఫరా నిర్విరామంగా కొనసాగుతోంది. మధ్యతరహా పరిశ్రమలకు, మడిపాం చేపడుమిల్లుకు, అమృతాలవంస చక్కెర కర్మాగారమునకు, పలాసాలో ఉన్న ఆంధ్రా సీఫుడ్స్‌కు ఇతర పరిశ్రమలకు 33కె.వి. లైన్లద్వారా సరఫరా జరుగుతోంది. త్వరలో నిర్మాణం పూర్తి కానున్న దావనపాడు చేపలరేవుకు, త్వరలో ప్రారంభంకానున్న అతిపెద్ద భారీ పరిశ్రమ నౌపడాదగ్గర ఉన్న మెగ్నీషియం ఫ్యాక్టరీకు కూడా విద్యుత్ సరఫరా చేయుటకు చర్యలు తీసుకొంటున్నారు.

టెక్కలి కేంద్రంనుంచి శ్రీకాకుళం జిల్లాలో 30,000ఇండ్లదీపాలకు, 171 చిన్నతరహా పరిశ్రమలకు, 10మధ్యతరహా పరిశ్రమలకు, 2భారీ పరిశ్రమలకు 1000 పంపుసెట్లకు అనునిత్యం నిర్విరామంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది.

ప్రజలకు పరిశ్రమలకు అవసరమయ్యే విద్యుత్ సరఫరా నిరాటంకంగా జరపడానికి ఏర్పాట్లు వున్నాయని సబ్‌స్టేషన్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వి.వి. ప్రసాదరావు తెలిపారు. ఈ 132 కె.వి. లైనుకు అనుగుణంగా విజయనగరం, కొచ్చెరిం శ్రీకాకుళం డివిజన్లు సమర్థవంతంగా పనిచేయుచూ దీనిపై అజమాయిషీచేయుటకు ఇటీవలనే శ్రీకాకుళం సర్కిల్‌ను కొత్తగా ప్రారంభించారు. సూపరింటెండింగ్ ఇంజనీరుగా శ్రీ కె. సీతారామారావు ఇటీవలనే పదవీబాధ్యతలను స్వీకరించారు. కోస్తాప్రాంతంలో ఉప్పుగాలి మూలంగా పాడయిపోయిన విద్యుత్ లైన్లను పరిచేయుటయేకాక, శ్రీకాకుళం జిల్లాలో అనేక హరిజన, గిరిజన గ్రామాలకు నూతనముగా గ్రామీణ విద్యుద్దీకరణలో అసమాన ప్రజ్ఞను చూపి ప్రజలకు అతి త్వరలో విద్యుత్ సరఫరాను అందించుటలో దోహదపడిన డివిజనల్ ఇంజనీర్ శ్రీ కె. ఎస్ ఆర్. మూర్తికూడా అతి సమర్థుడైన అధికారి అనక తప్పదు.

—పి. రంగారావు



టెక్కలి 132 కె.వి. విద్యుత్ కేంద్రం

వాడపాలెంలో బహిర్భూమి పథకం

కొత్తపేట, మే 5: "తెలుగుగ్రామీణ క్రాంతిపథం" పథకం క్రింద ఇక్కడికి సమీపంలోని వాడపాలెం గ్రామంలో నిర్మించిన "తెలుగు మహిళ బహిర్భూమి"కి జిల్లా తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి గుత్తుల ప్రభావతి ప్రారంభోత్సవం చేశారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి కె. ప్రతిభాభారతి దీనిని ప్రారంభించవలయాలని నిర్వాహకులు సన్నాహం చేయగా, చివరి నిముషంలో ఆమె పర్యటన రద్దుకావడం వలన శ్రీమతి ప్రభావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా తెలుగు యువత అధ్యక్షులు శ్రీ మంతెన రామకృష్ణంరాజు, స్థానిక సర్పంచ్ శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం, వాడపాలెం గ్రామసర్పంచ్ శ్రీ పట్టా వెంకన్న తదితరులు హాజరయ్యారు. నిర్వాహకులు బాణాసందా వగైరాలతో ఎంతో అడంబరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. (క)

తె. దే. నైతిక విలువలు కోల్పోయింది

చిలకలూరిపేట, మే 5 : తెలుగుదేశం ప్రభుత్వం నైతిక విలువలు కోల్పోయిందని, ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణిలో పని చేస్తోందని, గతంలో ప్రజాస్వామ్య పరిరక్షణకొరకు ఎన్నికలలో మిత్రపక్షాలన్ని కలసి పోటీ చేయవలసి వచ్చిందని, తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత అవలంభించిన విధానాల వల్ల ప్రజలు ప్రతి పక్షాలు దూరం కావలసి వచ్చిందని బి. జె. పి. రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ బంగారు లక్ష్మణ్ అన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలలో లంచం కొండ తనం కాంగ్రెస్ ప్రభుత్వం తంపే తెలుగుదేశం ప్రభుత్వంలో అధికమైందని రాష్ట్రంలో కరవు అధికంగా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నిధులు విడుదల చేయలేదని, నిందలు వేయటం తప్ప రమ వంటు కర్తవ్యం నిర్వహించుట లేదని, ఆయన ఆరోపించారు. "దేవుడిచ్చిన నీటికి పన్ను ఏమిటి" అన్న ముఖ్యమంత్రి నీటి తీరువా పెంచుటలో వారిఉద్దేశ్యమేమిటని శ్రీలక్ష్మణ్ ప్రశ్నించారు.

శ్రీ లక్ష్మణ్ ఇక్కడి వాసవికన్యకా పరమేశ్వరీ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగించారు.

మే 15 నుండి జూన్ 15 వరకు గ్రామాలకు తరలిరండి అనే కార్యక్రమాలపై 3 వేల మంది కార్యకర్తలు రాష్ట్రంలోని మండలాలలో పర్యటించి వారి సమస్యలు మండలాధికారులకు, జిల్లా అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికు తెలియజేయదురని కూడ ఆయన తెలిపారు. (క)

తణుకులో యువజన కాంగ్రెస్ కార్యాలయం

తణుకు, మే 5: ఇక్కడి యువజన కాంగ్రెస్ కార్యాలయానికి కాంగ్రెసు నాయకులు శ్రీ చిట్టూరి లాజీ నీడు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యిందుకూరి కాంగ్రెసు నాయకులు, జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. రామతిరుపతిరెడ్డి యువజన నాయకులు అనిత్యరించారు. మాజీ కాసనసభ్యులు శ్రీ గన్నమని యిందిరా చౌదరి పనితీరు విమర్శించారు. మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ చిట్టూరి యువజన కాంగ్రెసు ప్రథమ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అనంతరం జిల్లాపరిషత్ ఆవరణలో బహిరంగసభ జరిగింది. స్థానిక యు. కాం. అధ్యక్షులు శ్రీ యిందుకూరి కిశోర్ అధ్యక్షత వహించారు.

శ్రీ సుబ్బారావు చౌదరి, శ్రీమతి సత్యవతినేని కాంగ్రెసు నాయకులు, అధ్యక్షులు శ్రీ బాలిన మూర్తి నాయకులు, శ్రీయుతులు యిందుకూరి, గన్నమని, అల్లూరి అర్జునరాజు, చిట్టూరి వెంకటేశ్వరరావు, అమృత రామప్రసాద్, పి. రాపతిరుపతిరెడ్డి ప్రసంగించారు. (వి)

బోరు పంపుల బాగులో శిక్షణ

శ్రీకాళహస్తి, మే 5 : శ్రీకాళహస్తి సమితిలోని, యువకులు 42 మందికి, పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రెండురోజులు బోరు పంపు అసిస్టెంట్‌మరమ్మతులు ఎలాచేసేది అను విషయంపై శిక్షణాశిబిరం కోట్టంబేడు సమితి కార్యాలయంలో యేర్పాటుచేశారు.

ముగింపుకార్యక్రమానికి సమితివైస్ చైర్మన్ శ్రీ కొంకారాంబాబర్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా వి. డి. ఓ శ్రీ వి. రామమూర్తి పాల్గొన్నారు.

డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పాల్గొనగలరు పలికారు.

శ్రీ కృష్ణయ్య మాట్లాడుతూ యీ సమితిలో యిప్పటికి 329 బోర్లు వేసామని, 293 బాగానపనిచేస్తున్నవని తెలిపారు.

స్టేట్ బ్యాంకుల్లో స్పీడ్‌లైన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, మే 5: చెక్కులు, డాక్టుల మొత్తాలు వసూలు అవడానికి 10 రోజులనుంచి 15 రోజుల వరకూ జాగుఅవుతోంది అనే కారణాలను నివారించడానికి, స్టేట్‌బ్యాంకు వారు "స్పీడ్‌లైన్" అనే ఒక సరికొత్త విధానాన్ని (1,మే) నుంచీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టారు. స్టేట్‌బ్యాంకు మెయిన్ బ్రాంచిలో జరిగిన ఒక ప్రత్యేక సమావేశంలో బ్రాంచిమేనేజర్ శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులు ఈ కొత్త విధానానికి ప్రారంభోత్సవంచేస్తూ, హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, వరంగల్, తిరుపతిపట్టణాలలో ఈ "స్పీడ్‌లైన్" విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలియచేశారు. రాష్ట్రంలోని 50శాతం వ్యాపారం ఈ కేంద్రాలలోనే జరుగుతున్నట్లు తెలియచేశారు.

శ్రీ ఆంజనేయులు ఇంకా ఇలా తెలియచేశారు : "ఇదివరకు పై గ్రామాలకు చెక్కులూ, డ్రాఫ్టుల కలెక్షన్‌కి 10 నుంచి 15 రోజులు పడుతోంది. ఈ కొత్తవిధానం వలన 7 నుంచి 10 రోజులకి తగ్గుతోంది. ఈ 6 పట్టణాలలో వున్న 109 స్టేట్‌బ్యాంకు బ్రాంచీలకి ఈ కొత్తవిధానం వర్తిస్తుంది" అన్నారు.

గ్రంథస్వీకారం

శ్రీరామక్షేత్ర స్తోత్రము, ప్రతులకు- పురాణపండ రాధాకృష్ణమూర్తి. జయశ్రీ టాకీస్‌రోడ్, రాజమండ్రి-4.

* * *

జన్మరాహిత్య ప్రబోధము - అధ్యాత్మికసూచనాత్మక, సంపాదకులు-శ్రీమతి లక్ష్మీ శ్రీశైలము. ప్రతులకు- ఎడిటర్ జన్మరాహిత్య ప్రబోధము, గీతాప్రచార మండలి, వెల్లటూరు-522257.

లాటిన్ అమెరికాలో అడుగుజాడ- మ్యూబా-రచన :- టి.అడుగు, కొప్పర్తి వెంకట రమణమూర్తి. వెల: అరురూపాయలు. ప్రతులకు ప్రకాశ్ బుక్ హౌస్, కారల్ మార్క్స్‌రోడ్డు- విజయవాడ-2.

* * *

శ్రీ రాఘవ శతకము,రచన: పొత్తూరి వీరరాఘవ వరప్రసాద్, రాయశర్మ; వెల: మూడు రూపాయలు. ప్రతులకు- మేనేజరు, శ్రీ వీరరాఘవ రాయకవీంద్ర గ్రంథాలయము, సంత మాగలూరు-522302.

* * *

శ్రీ కాకానీపుర మల్లికార్జున తారావళీ దండకము, శ్రీ కాకానీపురీప్రమరాంబికా తారావళీ దండకము. రచన- పొత్తూరి వీరరాఘవ వరప్రసాద్ రాయశర్మ. ప్రతులకు, మేనేజర్ శ్రీ వీరరాఘవ రాయకవీంద్ర గ్రంథాలయము, సంత మాగలూరు.

* * *

మానవకర్తవ్యం - రచన బులుసు వేంకటేశ్వర్లు. వెల: రెండురూపాయలు, ప్రతులకు - బులుసు వేంకటేశ్వర్లు, 8-10-22. కమలా దేవి పేట్లి కాకినాడ-4.

పోస్టర్ (నాటిక) హిందీమూలం- డాక్టర్ శంకర్‌శేష్. అనువాదం- యం, శ్రీరాములు చౌదరి; నాటకీకరణ - బల్లిముంత శివరామకృష్ణ. వెల: అయిదు రూపాయలు; ప్రతులకు శ్రీ రామ బుక్ డిపో, రాజగోపాలాచారివీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

శాంతిపథంలో క్రాంతిరథం

మైత్రిశ్రీ

వెల: రు. 5.00లు

ప్రతులకు :- మైనేనివేణు: గంటా వారివీధి. రాంనగర్ పోస్టు: నిడదవోలు 534303

అంతర్జాతీయంగా ఈ నిండు ప్రపంచాకాశాన్ని యుద్ధమేఘాలు మూసేశాయి. దేశాలమధ్య ద్వేషాగ్నులు పేలుతున్నాయి. ప్రపంచసంస్కృతి, నాగరికతఅంతా ఒక్క నిమిషంలో దగ్ధమయ్యే మారణాయుధాలను మానవుడు కనుగొన్నాడు. మల్లిక్ చెప్పినట్టుగా "కవి అన్నవాడు యిలాగ ఈ ప్రమాదాన్ని దర్శించలేకపోతే వార్నవికుడూ కాడు; రుషి అంతకన్నాకాలేదు. నేడు ఉత్తమ దర్శనికతకు గీటురాయి పావురాయి" అంటే శాంతి,

ఈ కావ్యం మూడు భాగాలుగా విభజింపబడింది. శాంతిపర్వం. స్నేహపర్వం. సమతాపర్వం. మా చేతిలో వున్న ఈ చిన్నకవితా సంపుటిలో ఏడెనిమిది పాటల్లో సహోపాతిక గీతాలున్నాయి. కవితాస్థాయి, పదచిత్రాలచిక్కదనం గురించి తర్జన భర్జన పడి తూనికరాళ్ళ కోసం తిప్పలు పడనక్కరలేదు" అని ముందుమాట రాసిన మల్లిక్‌గారు చెప్పాడు. అట్లాచెప్పినవాడు ఆ మాట మీదనేఉండక యింతమంచి భావాన్ని ఘంనా అందమైనకవిత్వంగా పల్చడం న్యాయం అని అంటున్నాడు.

బిరోరె! పెట్టుబడిదారుల పెద్దోడ
నాబోదేశాల నిడిపేవోడ
పెరిషింగుల మోహరింపులతోడ
నీవే పెరిషయి బోతావురోరె!"

అనే పెట్టుబడిదారీ వ్యవస్థ వ్యతిరేకపు పాట "ఇబద్దార్" బాగుంది.

రాజ్యాలకు హద్దులున్నా
మానవతకు హద్దులే లేవని
మనుషులు తాతలు చేతైనా
మానవ మమతలు ఒకటేనని

ఈ కవి తన కవిత్వంద్వారా పాటుతున్నాడు.

విధి విలాసము

(కథాకావ్యం)

షేక్ అలీ

వెల :- రు. 5 00లు.

ప్రతులకు :- షేక్ అలీ, జూనియర్ తెలుగు లెక్చరర్; గవర్నమెంటు జూనియర్ కాలేజీ; దోనకొండ (అర్. ఎస్) ప్రకాశంజిల్లా. 523305.

ఇదొక పద్యకావ్యం. ఇతివృత్తం చాలాచిన్నది. కావ్యంకూడా చిన్నది. ఒక రైలు ప్రయాణంలో జరిగిన ఒక సంఘటన ఆధారంగా నిర్మింపబడిన కథ ఇది. వృద్ధుని సూట్‌కేస్ యువకునికి తారుమారు అవటంతో కథ ఒక మలుపుకు తిరిగింది. ఆ సూట్‌కేసులో తన కుమార్తె పెళ్ళి కట్నముంది. పీటలమీద పెళ్ళి అందుకోసమై ఆగిపోతుంది. అంతలో ధనమున్న సూటుకేసును తీసుకుని ఆ వృద్ధుని వెతుక్కుంటూ యువకుడూ అక్కడకు వస్తాడు. పెళ్ళికూతురు మొదటి పెళ్ళికొడుకును తిరస్కరించి ఈ యువకుణ్ణి పెళ్ళాడుతుంది. ఇది కథ. ఈ కథను సంప్రదాయ పద్యకావ్యంగా షేక్ అలీ రాశాడు.

చదివిన లాభమేమి, గుణ
సార మెడుంగర సందరించినన్
ముద మొనగూడ దించుకయు
ముఖ్యము శీలము. శీలవంతు సం
పద విలుచున్. దురూహంబు
పాల్పడువానికి కష్టపట్టముల్
పొదివి తవింపజేయు నిది
పోనిజ ధర్మము విశ్వనుందునన్

ఇదీ వీరి కవితాపద్ధతి; ధార్మిక పద్ధతి.

(ఓ. స)

రుద్రాక్షాది మాలలు - ఫలములు

రచయితలు : శ్రీ అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ. ప్రకాశకులు : శ్రీ హనుమత్సేవాసమితి, ముదిగంటివారివీధి, సత్యనారాయణపురం, విజయవాడ-11

వెల : రు.5/-

ఒక అజ్ఞాత శిష్యుడువచ్చి గురువుగారూ! వేదాంతానికి ఉపనిషత్తులున్నట్లే రుద్రాక్షలకూ తులసి పూసలకూ ఉపనిషత్తులున్నాయా? ఉంటే అయా పూసలను ఏ విధంగా ధరించాలి? పుడుగులు ధరించవలసేవేవిని? శ్రీలు ధరించవలసేవేవి? పవిత్రంఏమిటి? ఒక్కొక్క పూసకి ప్రత్యేక పవిత్రం ఉందా? అదేమిటో చెప్పండి" అని అడుగుతాడు.

"అక్షమాలికోపనిషత్తు. రుద్రాక్షోపనిషత్తు ఉన్నాయి. ఇవికాక పురాణాలలో కూడా వీటి వివరాలున్నాయి. ముందుగా పూసలభేదంవిను-అని గురువుసమాధానం చెప్తూ

అక్షమాలికోపనిషత్తునుంచి వాక్యాలు ఉదహరిస్తాడు. ఇది కుమారస్వామికీ బ్రహ్మకూ జరిగిన సంవాద రూపాన ఉంటుంది. ప్రవాళములు (పగడాలు) ముత్యములు, స్ఫటికములు, శంఖములు, వెండి, బంగారు, గంధపుపూసలూ, పుత్రజీవిక గింజలూ, తామరపూసలూ రుద్రాక్షలూ అని పూసలజాతులూ వాటిని కూర్చదగిన సూత్రాలూ, వాటిదేవతలూ సప్రమాణంగా చెప్తాడు.

రుద్రాక్ష-ఏకముఖాదిగాచెప్పి వాని ఫలితాలు చెప్తాడు. అలాగే తులసివిసురించి చెప్పిన కథ తులసిమహిమ శ్రీ పురుషులు పిన్నలూ పెద్దలూకూడా తెలుసుకోవలసింది యీ గ్రంథంలోఉంది.

వీటితోపాటు సాలగ్రామచరిత్ర చివరి భాగం, పరమపవిత్రమైన విషయం.

చెప్పినదంతా సప్రమాణంగా అయా గ్రంథాల నుంచి మూలం ఎత్తిచూపుతూ శర్మగారు యీ గ్రంథాన్ని ప్రామాణికంగా సంతరించారు.

ఇరవై విషయాల సంకలనం ఇది. సనాతనమైన సంప్రదాయం తెలుసుకోవాలనే కోరికకలవారికి అవశ్యంచదవదగినది.

ప్రారంభములో "ప్రజాపతిర్బ్రహ్మ వవ్రచ్చ-అని ఉన్న వాక్యానికి ప్రజాపతి కుమారస్వామి యిట్టులడిగినాడు- అని బ్రాహ్మణ-తైత్తిరీయ సంహితలో చెప్పబడిన ఉంటుందనుకుంటాను. ప్రజాపతిగుహుని (కుమారస్వామిని) అడిగెను అని.

జ్ఞానమూర్తి శ్రీ హయగ్రీవ అవతారతత్త్వము

వ్యాఖ్యాత : శ్రీ యన్.సి. రామానుజాచార్యులు, అల్కాట్ బంగాళా, దియసాఫికల్ సొసైటీ, అడయారు-మద్రాసు-20

మూల్యం : రు. 3/-

శైవావతార మూర్తులలో దక్షిణామూర్తి, వైష్ణవావతార మూర్తులలో హయగ్రీవుడూ జ్ఞానప్రధానమూర్తులుగా బహుళప్రసిద్ధి.

"గురోస్తు మౌనం వ్యాఖ్యానం
శిష్యాస్తు ఛిన్న సంశయాః"

మౌనముద్రతో సమాధానమిచ్చే గురువు దక్షిణామూర్తి. ఆ విధంగా శిష్యుల సందేహాలు తీరిపోయేవి. హయగ్రీవుడు సహజంగా స్ఫటికాకృతి. జ్ఞానానందమయుడు సర్వవిద్యలకూ ఆధారం అలాటి దేవుణ్ణి ఉపాసిస్తే అంతరమైన జ్ఞానం అవాంతరం లేదుంటా కలుగుతుందనడం స్వభావోక్తి.

జ్ఞానం తారకయోగాలలో ప్రధానం. అలాటి జ్ఞానప్రదాతలను గూర్చి తెలుసుకోవడం ఏకాలము వారికైనా అవశ్యకర్తవ్యం. శ్రీ వేదాంత దేశికులు చెప్పిన హయగ్రీవ స్తోత్రానికి తెలుగు వ్యాఖ్యకృతి యీ

జ్ఞానమూర్తి: యీ స్తోత్రములో ఇరవైశ్లోకం అందరికీ పఠనీయం. పారాయణ చెయ్యదగినది. దానికి అవాద్యుల వారి తెలుగు:

"శ్రీ హయగ్రీవుని పాదకమలములు బ్రహ్మ ఇంద్రాది కిరీటధారులయిన దేవతల చేత నిత్యము పూజింపబడుతాయి. ఆ పాదపద్మముల ధూళి ధూపరములు నాపైని ప్రసరించి నా నుదుటిపైని బ్రహ్మరాతను క్రమపరచుగాక"—

* * *

దేశికుల కవితగురించి ఎవ్వరూ నేడు యోగ్యతావక్రం ఇవ్వనక్కరలేదు. ఆ దివ్యావతార పురుషుని హృదయాన్ని తెలుగులో చక్కగా ప్రదర్శించిన రామానుజాచార్యుల వారిని అభినందిస్తున్నాను. హయగ్రీవతత్వం చక్కగా వివరించి ధన్యులయారు. ఉత్తమాటలతో చెప్పడం కాక స్తోత్రమునకంతకూ విడివిడిగా ప్రతిపదార్థం, భాష్యార్థమూ విశేషార్థం ఇచ్చారు కాబట్టి సంస్కృతం రానివారికి చాలా మేలుచేసినట్లు భావించవచ్చు.

ఉత్తమోత్తమ మనదగిన యీ కృతికి తిరుమల- తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయం ముద్రణ విషయమై సార్థకమయింది.

—యామిజాల పద్మనాభస్వామి

కొత్తపల్లికి సన్మానం

బొబ్బిలి, మే 5 : పార్వతీపురంలోని నీటి పారుదలశాఖ ఉద్యోగుల సాంస్కృతిక సంఘంవారు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషాసంఘం అధ్యక్షులైన డా॥ కొత్తపల్లి వీరభద్రరావుకి సన్మానం చేశారు.

ఈ సన్మాన సందర్భంగా డా॥ వీరభద్రరావు మాట్లాడుతూ ఈ ప్రాంతం ధనంలో వెనుకబడిన ప్రాంతంగా ఉండవచ్చునేమోగాని, అభిమానంలో మాత్రం ముందడుగు వేసిన ప్రాంతమని అన్నారు. విజయనగరం మహారాజా కళాశాలలో ఆయన తెలుగు ఉపన్యాసకులుగా చేసిన కృషిని వివరించారు.

ఈ సభకు నీటిపారుదల శాఖ సూపరిన్‌టెండెంట్ ఇంజనీరు శ్రీ ఎం. రామారావు సభకు అధ్యక్షత వహించారు

శ్రీ వి. రామచంద్రరావు. (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు). పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ సయ్యద్ నిర్ముహమ్మద్, బి.డి.ఒ. శ్రీ కె. రామకృష్ణ, న్యాయవాది శ్రీ అర్. రామలింగస్వామి; ఉపాధ్యాయులు శ్రీ యన్. హరిగోపాలరావు మొదలగువారలు ఉపన్యసించారు, లలిత సంగీత కార్యక్రమానంతరం చివరగా శ్రీ డి. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (క)

కవి సమ్మేళనం

బొబ్బిలి, మే 5 : స్థానిక శుభోదయ యువజన సంఘం, శ్రీ విశ్వాసేశ్వర్జీ పరిషత్ జంట సంస్థలు కవిసమ్మేళనాన్ని నిర్వహించాయి. ఈ సభకు పార్వతీపురం బాలభారతి విద్యాసంస్థ ప్రిన్సిపాల్ శ్రీ కె. సోమేశ్వరరావు అధ్యక్షతవహించగా శ్రీయుతులు పంతులు సీతాపతి, ఎం. శ్రీరాములు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు

తొలుత ఎం. సన్యాసిరావు ప్రార్థన జరుపగా శ్రీ ఎస్. రామగోపాలశాస్త్రి, శ్రీ పంతుల విశ్వనాథం, శ్రీ పి, చంద్రమపుళిలు ప్రసంగించారు.

కవి సమ్మేళనంలో పరిచయకర్తగా, సమీక్షకులుగా శ్రీ ఎన్.వి.అర్ సత్యనారాయణమూర్తి వ్యవహరించారు.

ఎందుకంటే క్రొత్త మేలుపర్చబడిన ఫారెక్స్
మొదట మొదట ఘన ఆహారాలకు మారే పాపాయికి
సహాయకరంగా అత్యావశ్యక పదార్థాల సమ్మేళనం.

ప్రొటీన్లు మరియు క్రొవ్వు పదార్థాల సరియైన కలయిక.
ఫారెక్స్, పాపాయి బలంగా మరియు ఆరోగ్యవంతంగా పెరిగేలా తోడ్పడుటానికై ప్రొటీన్లతో సమృద్ధమైనది. పాపాయి యొక్క సున్నిత జీర్ణశక్తికి అనువుగా పరియైన పాళ్లలో క్రొవ్వు పదార్థంతో ప్రత్యేకంగా రూపొందించబడినది.
పాపాయి రక్తాన్ని ఆరోగ్యవంతంగా వుంచడానికి తగినంత ఐరన్.
నాణ్యత నెలవ్పటికి పాపాయి యొక్క ఐరన్ నిల్వ తరిగిపోతుంది. పాపాయి రక్తాన్ని ఆరోగ్యవంతంగా వుంచి రోగాలను ఎదుర్కోడానికి సహాయకరంగా తగినంత ఐరన్ కల్గినది ఫారెక్స్.
కాల్షియం-ఫాస్పరస్‌ల ఆదర్శవంతమైన నిష్పత్తి.
దినం-దినమూ, పాపాయి పళ్ల, ఎముకల బలంగా మరియు ఆరోగ్యవంతంగా పెరిగేలా తోడ్పడుటానికి. ప్రత్యేకంగా రూపొందించబడిన ఫారెక్స్‌లో కాల్షియం, ఫాస్పరస్‌ల ఆదర్శవంతమైన 2:1 నిష్పత్తిలో కలవు.
మరి మీద పాపాయికి పెట్టే ప్రతి చెంచాడు పోషణ తత్వ-యుక్త ఫారెక్స్ మరింత రుచికరం. కలపడానికి మరింత సులభం.

పాలు చేర్చే అవసరం లేదు. నీళ్ళతో కలపండి.

క్రొత్త మెలు పర్చబడిన ఫారెక్స్®

CLARION/BOM/13/203 TEL

అవసానదశలో ఆయుర్వేదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 5

సంస్కృతికి-సాంప్రదాయాలకి కైవార మనుట వదకాలమని చెబుతున్న తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ పాలనలో మన సంస్కృతికి అలంబనగా నిలిచిన ఆయుర్వేద చికిత్సా విధానం అవసాన దశకు చేరుతూ అవుతోంది. స్వప్రయోజనాల పరిరక్షణకు తమ అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకు కొందరు అధికారులు పంద్రాలకిరణాటి నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి అమలు చేయలేదు.

రాష్ట్రంలోని ఏ ఆయుర్వేద కళాశాలలో ఏడు డిపార్టుమెంట్లు లేవు, శ్రీ టి. హనుమగ్రీవాచార్ వారితీయ వైద్యశాఖ మంత్రిగా వున్నప్పుడు ప్రతికళాశాలలో ఏడాదికో కొత్తశాఖ చొప్పున ప్రారంభిస్తామని చేసిన ప్రకటన అమలుకు నోచుకోలేదు. ఏఖ్యంది సంఖ్యకూడ అదే విధంగా వుంది.

64 స్థానాలే వరంగల్ కళాశాలలో 16 మంది, విజయవాడలో 14 మంది హైదరాబాద్‌లో తెలుగు-హిందీ విభాగాలను కలుపుకొని 25 గురు బోధనా సిబ్బంది పనిచేస్తున్నారు. ఇకలెక్చరర్లు ప్రొఫెసర్ల విద్యార్హతలు. అనుభవానికి సంబంధించి గడచిన కొన్ని నెలలుగా ఆయుర్వేద వైద్య విద్యార్థులలో తీవ్ర అసంతృప్తి నెలకొన్నది.

ఇంటర్మీడియెట్ పూర్తిచేసి ఆయుర్వేద కళాశాలలో చేరిన తమకు అధునిక శాస్త్ర పరిజ్ఞానం ఎంతమాత్రంలేని పదవ తరగతి తదనాక డిప్లొమా లు చేసిన వారు పాఠాలు బోధిస్తున్నారని కొందరు విద్యార్థులు పేర్కొన్నారు. వారి బోధనాస్థాయి చాలా అధ్వాన్న స్థితిలో వున్నదని వారు ఆరోపించారు. అయితే ఆయుర్వేద వైద్య విధానంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన వారికేం కొరత లేదు. అయితే పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులేవీ డిపార్టుమెంటులో చేరిన వారిని బోధన సైపు కాకుండా డిస్పెన్సరీలకు, పరిపాలనా నిర్వహణ విభాగాలకు పరిమితం చేస్తున్నారని తెలిసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా నగరంలోని ఆయుర్వేద కళాశాలలో 1984 ఏప్రిల్ జూన్ నెలలో ఏ.జి. ప్రొఫెసర్ల స్థానే గ్రాడ్యుయేట్ టీచర్లదరినీ నియమించారని కొందరు విద్యార్థులు పేర్కొన్నారు. ఇదిఇలా వుండగ్గ కళాశాలలోని "శల్య శాక్య ప్రసూతి పోస్టు గ్రాడ్యుయేటు విభాగానికి ఒక డిప్లమా హోల్డరును అధిపతిగా నియమించారు. తుయనకు శల్య శాక్య ప్రసూతి విభాగంలో. దిగిశ్రా రంగంలో ఏమాత్రం అనుభవం లేదనీ, ఆ శాఖ మొదలయినప్పటి నుంచి దానిని అభివృద్ధి పరచి తరగతులను నిర్వహిస్తున్న అనుభవజ్ఞుడయిన పి.జి. టీచర్‌ను తొలగించి అయనను నియమించారని కొందరు పి.జి. విద్యార్థులు ఆరోపించారు.

కాయ చికిత్స పి.జి. విభాగానికి కూడా ఒక డిప్లొమా హోల్డరునే అధిపతిగా నియమించారు. సీనియారిటీ పద్ధతిలో వారి నియామకం జరిగిందని అధికారులు చెబుతున్నా బోధన సిబ్బంది నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ళ క్రితం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు (ఎం. ఎస్. నెంబరు 430 ఎం.అండ్ హెచ్)లో పోస్టు గ్రాడ్యుయేట్ అభ్యర్థులు లభించని తరుణంలోనే పోస్టు గ్రాడ్యుయేటేతరులను ప్రొఫెసర్లుగా నియమించాలని స్పష్టంగా పేర్కొన్నది.

అయితే భారతీయ వైద్య కళాశాలలోని అంతర్గత రాజకీయాలు, రాజకీయ నాయకుల ప్రాబల్యం గల వారి ప్రయత్నాలను మూలంగా హైదరాబాదులోనే వుంచాల్సివచ్చిన ఆయుర్వేద వైద్యులను వారి అర్హతలలో నిమిత్తం లేకుండా కళాశాలలోని ఏదో ఒక డిపార్టుమెంటులో బోధకులుగా నియమిస్తున్నారు. వారేం చెప్పలేదని సంబంధిత శాఖ వారు విద్యార్థులు నిర్వర్తించేస్తే వారికేం క్లాసులివ్వకండి మార్పోటానికి వో కుర్చీ టేబుల్ చూపండని డైరెక్టరేట్ లోని ఒక ఉన్నతాధికారి చెప్పారట.

ఇక కళాశాలకు అనుబంధంగా వున్న వరికోరక కేంద్రం ఆయుర్వేద ఆస్పత్రుల వరిసితి దీనికి విరుద్ధంగా ఎంత మాత్రం లేదు. మలక్‌పేటలో వ్రత్యేకంగా వుండిన వరికోరక కేంద్రాన్ని బార్మినార్ వద్దవున్న ఆయుర్వేద ఆసుపత్రి ఓ. పి. విభాగంలోని వో మారుమూల గదిలోకి తరలించి వేశారు, అక్కలాది రూపాయలు విలువ చేసే వరికోరకా వరికరాలు దుమ్ముకొట్టుకొని పోతున్నాయి.

విజయవాడ, వరంగల్ పట్టణాలలో పాటు నగరంలోని ఆయుర్వేద ఆసుపత్రులను ఇంతవరకు బోధన ఆసుపత్రులుగా ప్రకటించలేదు.

శిబిరాగ్ర సభ: రాజీవ్‌కు ఆహ్వానం

మెక్సికోసిటీ, మే 5

విరాయుధీ కరణ, "అణు మారణ హోమ" విరోధాలపై చర్చించటానికి ఆగస్టు 8న ఇక్కడ జరిగే శిఖరాగ్ర సభకు ప్రధాని శ్రీ రాజీవ్‌ను ఆహ్వానించినట్లు మెక్సికో అధ్యక్షుడు శ్రీ మాడ్రిడ్ తెలిపాడు.

శ్రీ రాజీవ్‌తోపాటు అర్జెంటీనా అధ్యక్షుడు శ్రీ అల్ఫాన్సిన్, స్వీడన్ ప్రధాని శ్రీ కార్ల్‌సన్, టాంజీనియా మాజీ అధ్యక్షుడు శ్రీ నైరేరె, గ్రీకు ప్రధాని శ్రీ పపాండ్రియోలను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించాడు.

రెండు అగ్రరాజ్యాల మధ్య విరాయుధీకరణ, అయుధ విల్పల తగ్గింపు అన్నవి జరుగుతున్న సంభాషణలను ప్రోత్సహించటానికి 1984 మే నెలలో ఏర్పడిన "షట్ సభ్య బృందం" (గ్రూప్ ఆఫ్ సిక్స్)గా ఏర్పడ్డాడు.

మెక్సికో అధ్యక్ష భవనం విడుదల చేసిన ప్రకటనలో "ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో రెండు అగ్రరాజ్యాల మధ్యరాజకీయ సంబంధాలు, ద్వైపాక్షిక చర్చలను ప్రోత్సహించటం అత్యవసరం"అని అన్నారు.

ప్రపంచ శాంతికి చారిత్ర తీసుకుంటున్న యీ ఆదర్శాలు అయుధ పోటీని నిరోధించి, అణుమారణ హోమ నివారణకు కృషి చేయాలని ప్రకటనలో కోరారు. అంతరిక్షంలో అయుధ పోటీ నివారణ, అణుపరీక్షల నిలుపుదల, విరాయుధీకరణ అత్యవసరమని 1985 జనవరిలో ఢిల్లీలో కలుసుకున్న యీ ఆరుగురు నాయకులు ఆంగీకరించారు.

పంజాబ్‌లో 14 మంది హతం

చండీగఢ్, మే 5:

పంజాబ్‌లో గత 24 గంటల కాలంలో జరిగిన వివిధ సంఘటనల్లో 14 మంది తీవ్రవాదుల మూకల కాల్పులకు బలయ్యారు. నలుగురు గాయపడ్డారు. ఉగ్రవాదులుగా అనుమానించిన ఐదుగురు మరో ఇద్దరు కూడా కాల్పుల్లో మరణించారు.

జలాలాకు 6 కి. మీ దూరంలో గల కోజేవర్ గ్రామంలో నలుగురు వ్యక్తులను ముగ్గురు తీవ్రవాదులు కాల్చివేసారు.

శ్రీ తిరత్‌రామ్, అతని కుమారులు శ్రీ ధరంపాల్, శ్రీ కాశ్మీరీలాల్. ఒక కూలివని వారు తలని గోధుమ నూర్చిడి యంత్రంవద్ద పని చేసుకుంటూండగా యీ దాడి జరిగింది. వీరిని కాల్చివేసి తీవ్రవాదులు పారిపోయారు.

ఇదిలా వుండగా ఫిరోజ్‌పూర్ వద్ద నలుగురు తీవ్రవాదులు ఒక వ్యక్తిని కాల్చివేసి, ఇద్దరు పిల్లలతోసహా నలుగురిని గాయపరచారు, ఈ తీవ్రవాదులలో ఒక మహిళ కూడా వున్నట్లు తెలిసింది.

తరన్ తరన్‌లో కర్ఫ్యూ

అమృత్‌సర్ జిల్లా తరన్ తరన్ పట్టణంలో సోమవారంనాడు పెట్రరిస్టులు నలుగుర్ని కాల్చి చంపారు. పెట్రరిస్టులు ముగ్గురేసి చొప్పున మూడు బృందాలుగా ఆటోమేటిక్ ఆయుధాలను పట్టణంలోని మూడుప్రాంతాలలో కాల్పులు జరిపారు. అనేక మంది గాయపడ్డారు.

ఈ సంఘటన జరిగిన వెంటనే ప్రజలు ఆగ్రహంతో పోలీసు స్టేషన్‌ను చుట్టుముట్టి రాళ్లు దువ్వడం ప్రారంభించారు. ముందు జాగ్రత్తదృష్ట్యా పట్టణంలో కర్ఫ్యూ విధించారు.

అమృత్‌సర్, గురుదాస్ పూర్, కపుర్తలాల్లో చాలా కేసులలో సంబంధముండి పోలీసుల కళ్ళుగప్పకుండా తప్పించుకు తిరుగుతున్న సుక్‌దేవ్‌సింగ్ వలేరా అనే ఉగ్రవాదిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. సకిడను పట్టిచ్చిన వారికి రు. 50 వేల నగదు బహుమతిని కూడా లోగడ ప్రభుత్వం ప్రకటించింది.

జలంధర్ జంట్లోనైంబట్‌లో నిన్న వివక్షణారహితంగా కాల్పులు జరిపి, పోలీసులు తిరుగు కాల్పులు జరపగా గాయపడిన ఇస్పాసింగ్ విహాంగ్ అనే ఉగ్రవాది ఆస్పత్రిలో నేడు చనిపోయాడు.

నేరస్థుడి ఘనత

పంజాబ్‌లో గత కొద్ది సంవత్సరాలుగా జరిగిన హత్యలతోనూ, మొత్తం 8 కిమినల్ కేసులతోనూ తన కు సంబంధముందని కిందటి గురుదాసపూర్ అరెస్టయిన అవిలబారత శిక్కు విద్యార్థి సమ్యుక్త చెందిన సీనియర్ సభ్యుడు గుర్దదర్శన్ సింగ్ పోలీసులకు తెలియచేశాడు.

ఈ నేరస్థుడు కొంతవరకు దంబాలు నలుకుతున్నట్లు కనిపిస్తున్నప్పటికీ విశ్వాసాలు తామ వరిశీలిస్తున్నామని సీనియర్ పోలీస్ అధికారులు చెపుతున్నారు.

పోలీసు రిమాండుకు పంపే నిమిత్తం ఇతనిని కోర్టు కు హాజరుపరచగా "న్యూఢిల్లీలో సీటాన్స్ మేజిస్ట్రేట్ కోర్టు లాంటే తీర్పహజారీ కోర్టు భవనాన్ని పేలుద్దామని పథకం వేసుకున్నాను. అలాగే "కనాట్‌ప్లేస్" ప్రాంతాలలోని పాలికా బజార్‌ను కూడా లేపేద్దామనుకొన్నాను." అని గుర్దదర్శన్ చెప్పాడు.

పాక్ ప్రోత్సాహం

న్యూఢిల్లీ: భారత-పాక్ సరిహద్దు ప్రాంతంలో గత 2 నెలల కాలంలో పట్టుబడ్డ ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారాన్ని విశ్లేషించగా, పొరుగుదేశమే వారికి ఆయుధాలు, శిక్షణ ఇచ్చిందనీ ఒక అభిప్రాయం కలుగుతున్నదని అంతరంగిక భద్రత మంత్రి శ్రీ అరుణ్‌నెహ్రూ చెప్పాడు.

తన మంత్రిత్వశాఖకు అనుబంధంగా ఉన్న పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

మార్చి 1 తర్వాత సరిహద్దులవద్ద జరిగిన సంఘటనల్లో దాదాపు 70మంది మరణించినట్లు ఆయన తెలిపాడు.

స్వర్ణాలయంనుంచి ఉగ్రవాదులను ఏరివేయడానికి పంజాబ్ ప్రభుత్వం తీసుకున్న తర్వాత పక్కులు ఏకగ్రీవంగా ఆమోదించాయి. సెలవిదోహ కార్యక్రమాల పాలను అరికట్టడంలో పంజాబ్ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామని శ్రీయుతులు పి. కె. బన్వాల్ (కాంగ్రెస్), అద్వాని (బిజెపి), పి ఎం వాధ్ చటర్జీ (సి. పిఎం), సయ్యద్ షాబుద్దీన్(జనతా) హామీ ఇచ్చారు.

మహిళల ప్రదర్శన

న్యూఢిల్లీ, మే 5

బిల్లుకు నిరసన తెలుపుతూ పార్లమెంటు భవనంవద్ద సుమారు 100 మంది మహిళలు ప్రదర్శన జరిపారు. వ్రజా స్వామ్య మహిళాసంఘం, భారతీయ మహిళా జాతీయ సమాఖ్యలకు చెందిన వీరు ఒకరిచేయి ఒకరు పట్టుకొని రోడ్డుకు అడ్డంగానుంచుని ట్రాఫిక్ అడ్డగించారు.

గేట్లవద్ద బలీసులబలగం యీ ప్రదర్శకుల పంగారిట ప్రదర్శనను చూసి ఆశ్చర్యపోయారు. ఈ పరిస్థితి వస్తుందని వారు వూహించలేదు. మహిళా పోలీసులు కూడాలేరు.

ఈ దుష్టశాసనం నశించాలి అని ప్రదర్శకులు నినాదాలు చేశారు. అఖిల భారత జనాస్వామ్య మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి విమాలారణధివే జనవాది మహిళా సమితి నాయకురాళ్ళు శ్రీమతి ఇందూ అగ్నిహోత్రి శ్రీమతి రీటా కారియర్ ప్రదర్శకులకు నాయకత్వం వహించారు. ఆ ప్రాంతంలో నిషేధాజ్ఞలు అమల్లో వున్నందున వారిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రదర్శకులు ఒక పెద్దబాబు ఇనుపగొలుసుతో తమను తాము బంధించుకుని ధర్నా జరపడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. అగ్నిహావక దళం వారి సహాయంతో ఈ గొలుసును కత్తిరించి అరెస్టుచేసి తీసుకు వెళ్లారు.

ఇటలీకి భారత్ సాంకేతిక విజ్ఞానం

మద్రాసు, మే 5:

ఒక ఇటాలియన్ కంపెనీలో టివిఎస్ సర్కిల్ కనెక్షన్లకు వాడే పూజల తయారీలో భారతదేశంలోని వ్యూహగేర్ ఎలక్ట్రిక్ కంపెనీ సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి చేసింది.

ఇటాలియన్ కంపెనీ మిలాన్ నగరంలోని ఫ్యాక్టరీలో వీటిని తయారు చేస్తుంది. వీటి అమ్మకంమీద రాయల్టీతోపాటు లక్ష పౌండ్ల మార్కెటింగ్ మాక్కులను ఇస్తుంది. యూరప్ దేశాలలో నుండి ఎలక్ట్రిక్ పరిజ్ఞానంలో భారతదేశ సాంకేతిక పరిజ్ఞానం కోరడం ఇదే మొదటిసారి అని కంపెనీ మేనేజింగ్ డైరక్టరు శ్రీ ఆర్. కె. ఆర్. వణికర్ చెప్పారు.

రాష్ట్రంలో మరో 200 హోమియోపతి డిస్పెన్సరీలు

హైదరాబాదు, మే 5

భారతీయ వైద్య పద్ధతి లేక హోమియోపతి డిస్పెన్సరీలు లేని మండలాల్లో 1986-87 సంవత్సరంలో మరో 200 హోమియోపతి డిస్పెన్సరీలను నెలకొల్పుందుకు ప్రతిపాదించినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

దీనికిగాను 1986-87 బడ్జెటులో రూ 70,600 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించారు. ఏడవ పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యేలోగా మండల కేంద్రాలలో లేక మండలాలలో ఎక్కడైనా భారతీయ వైద్య విధానం లేక హోమియోపతి డిస్పెన్సరీని నెలకొల్పేందుకు ప్రభుత్వం నిశ్చయించినట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 402 డిస్పెన్సరీలు కలవు. అందులో 185 ఆయుర్వేద, 123 యునాని, 94 హోమియోపతి డిస్పెన్సరీలు. ఇవి రాష్ట్రంలో వున్న 14 ఆస్పత్రులకు (6 ఆయుర్వేద, 4 యునాని, 4 హోమియోపతి) అనుబంధంగా కలవని ఆయన చెప్పారు.

భవనం కూలి 8 మంది మృతి

వారణాసి, మే 5

వారణాసిలోని శెట్టిపురం ప్రాంతంలో ఒక రెండంతస్తుల భవనం కూలిపోయి ఎనిమిది మంది మరణించారు. 10 మంది గాయపడ్డారు.

మృతులలో ముగ్గురు పిల్లలు కూడా వున్నారు.

ఏడుగురు అక్కడికక్కడే మరణించగా ఒకరు ఆసుపత్రికి తరలిస్తూండగా చనిపోయారని అధికారులు తెలిపారు.

వివాహ సందర్భంగా వచ్చిన బంధువులతో ఆ భవనం క్రిక్కిరిసి పోవటంతో యీ ప్రమాదం జరిగిందని అగ్నిమాపక అధికారులు తెలిపారు. వారు శిథిలాల నుండి మృతదేహాలను వెలికి తీసి, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.

కదిరి ఆర్. టి. సి. డిపో ప్రగతి

కదిరి, మే 5:

అనంతపురం జిల్లాలోని 7 ఆర్.టి.సి. డిపోలలో డి జి ల్ పొదుపు చేసినందుకు అనంతపురం ఆర్. టి. సి. డివిజన్‌కు రు. 25 వేల నగదు బహుమతి లభించింది అన్ని డిపోలకన్న కదిరి డిపో ఎక్కువ ఆదాయాన్ని సంపాదించింది. లాభదాయకంగా నడుస్తూ ముందంజలో వుందని డిపో మేనేజర్ శ్రీ లక్ష్మణరావు తెలిపారు.

తక్కువ బస్సులతో, ఎక్కువదూరాన్లలో తిరిగి, కలెక్షన్లు అధికంగా తెస్తున్న డ్రైవర్లు, కండక్టర్ల నిజాయితీని ప్రశంశించారు.

ప్రభుత్వంనుండి వచ్చిన రు. 25వేలు కార్మిక సంక్షేమానికి వినియోగిస్తే బాగుంటుందని కార్మికులు సూచించారు. కేవలం 60 బస్సులతో గ్రామీణ ప్రాంతాల చిన్న రూట్లలో తిరిగే కదిరి డిపో ఐ బస్సులు మార్చి నెలలో రు. 1.75 లక్షలు కలెక్షన్లు చేశాయి.

కదిరి నుంచి హైదరాబాద్, మద్రాసు, బెంగుళూరు రూట్లలో బస్సులు ప్రవేశపెట్టాలని ప్రయాణీకులు సూచించారు.

(కం)

8న కాంగ్రెస్ కార్పొరేటర్ల నిరాహార దీక్ష

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 5

ఈనెల 7వ తేదీలోగా జంటనగరాల్లోని వ్రతి మునిసిపల్ డివిజనులోను 15 గొట్టపు బావులు తర్వకాకి ప్రభుత్వం తర్వలు గైకొనకపోతే,వి 8వ తేదీన పబ్లిక్ వాలయం ముందు కాంగ్రెస్ కార్పొరేటర్లు అంతా ఒక రోజు నిరాహారదీక్ష చేయాలని నిర్ణయించారు.

హైదరాబాదు నగరపాలక సంఘంలోని కాంగ్రెస్(ఐ) కార్పొరేటర్ల సమావేశం నేడిక్కడ పార్టీ నాయకుడు శ్రీ ఎస్. గోపాలరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో నగరంలో మంచినీటి ఎద్దడి గురించి సుదీర్ఘ లోకవం చేశారు.

వదిరోజులక్రితం నగరపాలక సంఘంలోని కాంగ్రెస్ కార్పొరేటర్ల ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు సుకల్పు కాని, వ్రతి మునిసిపల్ డివిజన్‌లోను కనీసం 15 గొట్టపు బావులు నిర్మించవలసిందిగా విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించినట్లు శ్రీ గోపాలరావు తెలియజేశారు. అయినప్పటికీ ఇంతవరకు ప్రభుత్వం ఎటువంటి తర్వలు గైకొనలేదని ఆయన చెప్పారు. అందువల్ల ఈనెల 8వతేదీన పబ్లిక్ వాలయం ముందు నిరాహార దీక్ష జరపాలని నిర్ణయించినట్లు శ్రీ గోపాలరావు చెప్పారు.

ముస్లిం మహిళల బిల్లుకు నగర డిప్యూటీ మేయరు మద్దతు

హైదరాబాదు, మే 5

సోమవారం తర్పకు రాకున్న ముస్లిం మహిళల బిల్లుకు పూర్తి మద్దతు ఉన్నాయని, అన్ని పార్టీల ఎం.ఎల్.ఎ లు హైదరాబాదు డిప్యూటీ మేయరు శ్రీ ఎమ్. కె. మొబీన్ విజ్ఞప్తిచేశారు.

బిల్లులో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ వ్రతిపాదించిన సవరణతో, బిల్లును వ్యతిరేకించేవారి సందేహాలు తీరిపోయాయని అన్నారు. తెలుగుదేశం యీ బిల్లుకు వ్యతిరేకించినట్లయితే, ఆ పార్టీకి ముస్లింల పట్ల పానుభూతి లేదనే ఓటరు విరుపణ అవుతుందని ఆయన అన్నారు.

పది కాలేజీలలో కంప్యూటర్ కోర్సులు

(ఆంధ్రపత్రిక వ్రతినిధి)
హైదరాబాదు, మే 5

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఎంపిక చేసిన కొన్ని డిగ్రీ ఇంటర్ పోస్టు గ్రాడ్యుయేట్ కళాశాలల్లో కంప్యూటర్ కోర్సులను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం తీవ్ర అనంతృప్తి చెందినట్లు తెలుస్తోంది. ఈనెలలో నియమించబడిన కొంతకాలంవరకు ఆయన పరిగానే ఉన్నారనీ. ఇటీవల ఆయన తన క్రింది సిబ్బందిపైనా, ప్రభుత్వంపైన శత్రుత్వ ధోరణిలో వ్యవహరిస్తున్నారనీ కొందరు అధికారులు అంటున్నారు.

శ్రీ గోపాలకృష్ణ పదవీకాలం వచ్చే అక్టోబర్ నెలాఖరుకు పూర్తిఅవుతుందో ఆయన వ్రస్తుత ధోరణిని బట్టి చూస్తే ఈ ఆరు మాసాలూ ఆయనను యీ పదవిలో కొనసాగించడం కష్టమని భావిస్తున్నారు.

నాగార్జున విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవి తమకు లభించగలదని ఆయన భావించినట్లు చెప్పబడుతోంది. ఆ మేరకు పెద్దలు హామీకూడా ఇచ్చారట. కాని తీరా ఆ ఉపాధ్యక్ష పదవికి నియామకం జరిగిన సమయంలో ఆయన పేరు లేదట. దీనిపై తుయనకు ఆగ్రహం, అసంతృప్తి కలిగాయని అంటున్నారు.

ఈ ఆగ్రహాన్ని ఆయన తన క్రింది సిబ్బందిమీద చూపడం వింతగా ఉన్నదని కొందరు ఉద్యోగులు అన్నారు. దైనందిన పరిపాలనలో క్రింది ఉద్యోగులుచేసే ప్రతిపాదనలను ఆయన త్రిప్పికొడుతున్నారని చిన్నచిన్న విషయాలలో సయితం ఆయనక్రింది వారిమీద వత్తిడి తెస్తున్నారని, ఒక మహిళా లెక్చరర్‌కు కవలలున్నప్పటికీ, కొంతకాలంపాటు పెంపుకోసం దరఖాస్తు చేసారని ఆ నెల రోజుల సమయం డైరెక్టరు నిరాకరించారని చెప్పబడుతోంది.

నాగార్జున విశ్వవిద్యాలయంలో "లీన్" పై పనిచేస్తున్న తమ శాఖ ఉద్యోగిని తిరిగి తన పూర్వపు ఉద్యోగంలో చేరమనిచెప్పారని కాకీదు వంపారట. కాపీదు పంపడమేకాదు ఆ విశ్వవిద్యాలయం నిజామాబాద్, వైస్. చాన్సలర్‌కు పోస్టుచేసి మరీ చెప్పారట.

లెక్చరర్లు పమ్మె విరమించి, పనులలో తిరిగిచేరి చాలా కాలమైనప్పటికీ, వారి సమ్మెకాలం జీతం విషయం ఇంకా పరిష్కారం కాలేదు. ఆ విషయాన్ని గురించి ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. ఇందుకుకారణం డైరెక్టరేనని లెక్చరర్లు సంఘం నాయకులు కొందరు ఆరోపిస్తున్నారు.

ట్యూషన్‌లు చెప్పే లెక్చరర్లపై దాడులు జరిపి ప్రభుత్వం తర్యతీసికొంటోంది. వీరినందరినీ వందమందికిపైగా పస్పెండు చేస్తున్నారు. అదే సమయంలో లెక్చరర్లను మూకుమ్మడిగా బదిలీ చేయబోతున్నారు. ఈ బదిలీలలో డైరెక్టర్ యింకా ఎంత కక్ష సంగా వ్యవహరిస్తారో అని లెక్చరర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆయనకు కొందరు ఇష్టులున్నారనీ, వీరి విషయాలలో ఆయన జాగ్రత్త వహిస్తారో లేదో చూడవలసి వున్నదనీ, వారు అంటున్నారు.

విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, శ్రీకాకుళంవంటి కొన్ని కాలేజీలలో నీవి మరీ చెప్పారట.

లెక్చరర్లు పమ్మె విరమించి, పనులలో తిరిగిచేరి చాలా కాలమైనప్పటికీ, వారి సమ్మెకాలం జీతం విషయం ఇంకా పరిష్కారం కాలేదు. ఆ విషయాన్ని గురించి ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. ఇందుకుకారణం డైరెక్టరేనని లెక్చరర్లు సంఘం నాయకులు కొందరు ఆరోపిస్తున్నారు.

ఇక శ్రీ గోపాలకృష్ణ ఆడునెలలో పదవీ విరమణ చేయగలరనీ, అంతవరకూ పద్దుకుపోవాలనీ అధికారులు కొందరు అంటున్నారు కాని పరిస్థితి అందుకు పూర్తిగా విన్నంగా ఉన్నదని భావించబడుతోంది.

"జేమ్స్‌బాండ్"

విద్యాశాఖ డైరెక్టరు సెలవు పెట్టి సినీమాకు వెళ్ళడం ఆ శాఖ సిబ్బంది చోద్యంగా చెప్పుకుంటున్నారు. ఆయన ఏప్రిల్ 29 మధ్యాహ్నం సెలవు పెట్టి "జేమ్స్‌బాండ్" సినీమా చూసారట. ప్రస్తుతం ఆ యన ప్రభుత్వంపై యుద్ధం చేస్తున్నందున, ఆ యుద్ధాన్ని మరింత వేడ్కుగా జోరుగా సాగించడానికి "జేమ్స్‌బాండ్" సినీమాచూసి ఉంటారని ఉద్యోగులు కొందరు వింతగా వ్యాఖ్యానించారు.

ఉన్నత విద్యా శాఖ డైరెక్టర్ పనితీరుపై ప్రభుత్వం అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 5

ఉన్నత విద్యా శాఖ డైరెక్టర్ శ్రీ గోపాలకృష్ణ వ్యవహరిస్తున్న తీరుపట్ల ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి చెందినట్లు తెలుస్తోంది. ఈనెలలో నియమించబడిన కొంతకాలంవరకు ఆ యన పరిగానే ఉన్నారనీ. ఇటీవల ఆయన తన క్రింది సిబ్బందిపైనా, ప్రభుత్వంపైన శత్రుత్వ ధోరణిలో వ్యవహరిస్తున్నారనీ కొందరు అధికారులు అంటున్నారు.

శ్రీ గోపాలకృష్ణ పదవీకాలం వచ్చే అక్టోబర్ నెలాఖరుకు పూర్తిఅవుతుందో ఆయన వ్రస్తుత ధోరణిని బట్టి చూస్తే ఈ ఆరు మాసాలూ ఆయనను యీ పదవిలో కొనసాగించడం కష్టమని భావిస్తున్నారు.

నాగార్జున విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవి తమకు లభించగలదని ఆయన భావించినట్లు చెప్పబడుతోంది. ఆ మేరకు పెద్దలు హామీకూడా ఇచ్చారట. కాని తీరా ఆ ఉపాధ్యక్ష పదవికి నియామకం జరిగిన సమయంలో ఆయన పేరు లేదట. దీనిపై తుయనకు ఆగ్రహం, అసంతృప్తి కలిగాయని అంటున్నారు.

ఈ ఆగ్రహాన్ని ఆయన తన క్రింది సిబ్బందిమీద చూపడం వింతగా ఉన్నదని కొందరు ఉద్యోగులు అన్నారు. దైనందిన పరిపాలనలో క్రింది ఉద్యోగులుచేసే ప్రతిపాదనలను ఆయన త్రిప్పికొడుతున్నారని చిన్నచిన్న విషయాలలో సయితం ఆయన క్రిందివారిమీద వత్తిడి తెస్తున్నారని, ఒక మహిళా లెక్చరర్‌కు కవలలున్నప్పటికీ, కొంతకాలంపాటు పెంపుకోసం దరఖాస్తు చేసారని ఆ నెల రోజుల సమయం డైరెక్టరు నిరాకరించారని చెప్పబడుతోంది.

నాగార్జున విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవి తమకు లభించగలదని ఆయన భావించినట్లు చెప్పబడుతోంది. ఆ మేరకు పెద్దలు హామీకూడా ఇచ్చారట. కాని తీరా ఆ ఉపాధ్యక్ష పదవికి నియామకం జరిగిన సమయంలో ఆయన పేరు లేదట. దీనిపై తుయనకు ఆగ్రహం, అసంతృప్తి కలిగాయని అంటున్నారు.

ఈ ఆగ్రహాన్ని ఆయన తన క్రింది సిబ్బందిమీద చూపడం వింతగా ఉన్నదని కొందరు ఉద్యోగులు అన్నారు. దైనందిన పరిపాలనలో క్రింది ఉద్యోగులుచేసే ప్రతిపాదనలను ఆయన త్రిప్పికొడుతున్నారని చిన్నచిన్న విషయాలలో సయితం ఆయన క్రిందివారిమీద వత్తిడి తెస్తున్నారని, ఒక మహిళా లెక్చరర్‌కు కవలలున్నప్పటికీ, కొంతకాలంపాటు పెంపుకోసం దరఖాస్తు చేసారని ఆ నెల రోజుల సమయం డైరెక్టరు నిరాకరించారని చెప్పబడుతోంది.

నాగార్జున విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవి తమకు లభించగలదని ఆయన భావించినట్లు చెప్పబడుతోంది. ఆ మేరకు పెద్దలు హామీకూడా ఇచ్చారట. కాని తీరా ఆ ఉపాధ్యక్ష పదవికి నియామకం జరిగిన సమయంలో ఆయన పేరు లేదట. దీనిపై తుయనకు ఆగ్రహం, అసంతృప్తి కలిగాయని అంటున్నారు.

ఈ ఆగ్రహాన్ని ఆయన తన క్రింది సిబ్బందిమీద చూపడం వింతగా ఉన్నదని కొందరు ఉద్యోగులు అన్నారు. దైనందిన పరిపాలనలో క్రింది ఉద్యోగులుచేసే ప్రతిపాదనలను ఆయన త్రిప్పికొడుతున్నారని చిన్నచిన్న విషయాలలో సయితం ఆయన క్రిందివారిమీద వత్తిడి తెస్తున్నారని, ఒక మహిళా లెక్చరర్‌కు కవలలున్నప్పటికీ, కొంతకాలంపాటు పెంపుకోసం దరఖాస్తు చేసారని ఆ నెల రోజుల సమయం డైరెక్టరు నిరాకరించారని చెప్పబడుతోంది.

నాగార్జున విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవి తమకు లభించగలదని ఆయన భావించినట్లు చెప్పబడుతోంది. ఆ మేరకు పెద్దలు హామీకూడా ఇచ్చారట. కాని తీరా ఆ ఉపాధ్యక్ష పదవికి నియామకం జరిగిన సమయంలో ఆయన పేరు లేదట. దీనిపై తుయనకు ఆగ్రహం, అసంతృప్తి కలిగాయని అంటున్నారు.

ఈ ఆగ్రహాన్ని ఆయన తన క్రింది సిబ్బందిమీద చూపడం వింతగా ఉన్నదని కొందరు ఉద్యోగులు అన్నారు. దైనందిన పరిపాలనలో క్రింది ఉద్యోగులుచేసే ప్రతిపాదనలను ఆయన త్రిప్పికొడుతున్నారని చిన్నచిన్న విషయాలలో సయితం ఆయన క్రిందివారిమీద వత్తిడి తెస్తున్నారని, ఒక మహిళా లెక్చరర్‌కు కవలలున్నప్పటికీ, కొంతకాలంపాటు పెంపుకోసం దరఖాస్తు చేసారని ఆ నెల రోజుల సమయం డైరెక్టరు నిరాకరించారని చెప్పబడుతోంది.

నాగార్జున విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవి తమకు లభించగలదని ఆయన భావించినట్లు చెప్పబడుతోంది. ఆ మేరకు పెద్దలు హామీకూడా ఇచ్చారట. కాని తీరా ఆ ఉపాధ్యక్ష పదవికి నియామకం జరిగిన సమయంలో ఆయన పేరు లేదట. దీని

"ముదుగు" అన్నది ముదుగు కాల్వలో మాత్రం ప్రవహించాలి కాని యిలా "రోడ్డు"న పడకూడదు. "దేవుడేయిచ్చాడు వీధిబక్కట్టి" అని గట్టిగా నమ్ముతూ ఆదే పుటపాత్ మీద వంటిల్లు, నట్టిల్లు కూడా తయారుచేసుకొనే పేదవాడుంటాడు. కాదుల్లో వెళ్ళేవాడుంటాడు హుషారుగా స్కూళ్ళకు వెళ్ళే భావిభారత పౌరులుంటారు. ఈ దృశ్యం విజయవాడ-ఒకటవ టౌన్‌లో దేవరాజు సుబ్బరామయ్య హైస్కూలు వీధిలోనిది!

చంద్రబాబు బహిరంగసభలో అల్లరి

అనంతపురం, మే 5

తె. దే. ప్రచార కార్యదర్శి శ్రీ చంద్రబాబు నాయుడు పాల్గొన్న బహిరంగ సభలో ప్రజలు "హామీల రాజ్యం మాకొద్దు" అని అరవటం, కేకలు పెట్టటంలో సభ అర్ధాంతరంగా ముగిసింది.

శ్రీ చంద్రబాబు అనంతపురం కలెక్టరేట్ సందర్శనం సందర్భంగా పట్టణంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కానన సభ్యులతో ఊరేగింపు జరిగింది. ఆయన పట్టణంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రజలనూదా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడే పనులు సత్వరంగా పూర్తవుతాయని అన్నాడు

సాయంత్రం కృష్ణి కళామందిరంలో జరిగిన బహిరంగసభలో ప్రజల అడుపులు, కేకలవలన వక్తల ప్రసంగాలు సరిగా వినబడలేదు. ప్రసంగించవలసిన వాడు వున్నా ప్రజలు హామీల రాజ్యం తమకు అక్కరలేదని పెదియెత్తున నినాదాలు చేయటంతో సభ మధ్యలోనే ముగిసిపోయింది.

అంతకుముందు శ్రీ చంద్రబాబు నాయుడు పట్టణంగా శంగనపల్ల వద్ద రైతులు ఆయనకు అపి, నీడువాలక తొన్నపంట ఎండిపోయిందని చెప్పారు. స్థానిక చెరువుకు తుంగభద్రనీరు సరఫరా చేయిస్తామని ఎన్నికల ముందు చెప్పారని వాడు కానసనభ్యుడు శ్రీ జయరాం ఎదుటనే చెప్పారు. తామ తప్పక చెరువుకు నీటిసరఫరా ఏర్పాటుకు కృషిచేస్తామని శ్రీ చంద్రబాబు హామీ యిచ్చాడు.

శ్రీ చంద్రబాబు వెంట కానసనభ్యులు శ్రీయుతులు నారాయణస్వ, నాగిరెడ్డి, గాదిలింగప్ప, నర్సిగౌడ్, రామకృష్ణ-జిల్లాపార్టీ అధ్యక్షుడు శ్రీ లింగరాజు, కార్యదర్శి శ్రీ బి.రామన్నచౌదరి, మండలాధ్యక్షుడు శ్రీ వెంకటరామయ్య, వి.వి శ్రీ జయరాం, మున్సిపల్ చైర్మన్ శ్రీ నారాయణస్వామి వున్నారు. (వి)

అభివృద్ధి పనులకే అధిక ప్రాధాన్యం

బోధన్, మే 5

రాష్ట్ర ప్రభుత్వం బలహీనవర్గాల దళితులకోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేయటానికి అధిక ప్రాధాన్యం యిస్తోందని గనులశాఖమంత్రి శ్రీ సత్యనారాయణ తెలిపారు.

ఆ కృషిలో భాగంగానే బోధన్‌లోని కిర్లిస్టియన్ కాలనీలో ఇళ్ళస్థలాల పంపిణీ జరుగుతోందని ఆయన అన్నారు. ఆయన 150 ఇళ్ళస్థలాల పట్టాలను యిక్కడ పంపిణీ చేశారు. ఈ స్థలాలను బోధన్ మున్సిపాలిటీవారు బలహీనవర్గాలవారికోసం తవతధరలకు కేటాయించారు.

ప్రభుత్వం అందించిన స్థలాలలో యిళ్ల కట్టుకోకుండా కొందరు వాటిని యితరులకు అమ్మివేస్తున్నారని తెలిసిందని, అలాటి అమ్మకాలు తగవని, గృహ నిర్మాణానికి కృషి చేయాలని మంత్రి అన్నారు. పేదలకు, దళితులకు ప్రభుత్వం కలిగే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పథకం అధ్యక్షత వహించిన కానన సభ్యుడు శ్రీ బషీరుద్దీన్ స్థలాల పంపిణీలో ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ మదుకర్‌ను ఆయన అభినందించాడు.

మున్సిపల్ పరిధిలో లింకురోడ్డ నిర్మాణానికి రు. 7 లక్షల మేరకు ప్రారంభించిన పనులలో అధికభాగం పూర్తయాయని చైర్మన్ శ్రీ మధుకర్ తెలిపారు. అలాగే రు. 25 లక్షల అంతనాతో తలపెట్టిన మురికి వాడల అభివృద్ధి కూడా వాలా వరకు పాధించామని ఆయన అన్నారు.

మంత్రి శ్రీ సత్యనారాయణ తగ్గెల్లి గ్రామంలో రు. 1.9 లక్షలతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని, అంబం గ్రామంలో రు. 7 లక్షలతో కట్టిన వంతెనను ప్రారంభోత్సవం జరిపారు. అంబం, ఆళాపూర్‌లోని ఉద్యోగుల కాలనీలను కూడా ఆయన సందర్శించారు.

మంజూరైన దోబీఘాట్‌లను నిర్మించండి

అనంతపురం, మే 5

ప్రభుత్వం మంజూరుచేసిన దోబీ ఘాట్‌లను వెంటనే నిర్మించాలని అనంతపురం జిల్లా రజకాభివృద్ధి సంస్థ కార్యకర్తల సమావేశంలో కోరారు.

రజకులకు యిళ్ళ స్థలాల విషయం కలెక్టరు, సంబంధిత మండలాధికారులు పరిశీలించాలని, అప్పులు మంజూరు, గొట్టపుదావుల నిర్మాణం కూడా చేయిస్తామని సభలో పాల్గొన్న జిల్లా పౌరసంక్షేమాధికారి తెలిపారు. రజకులను షెడ్యూలు కులాలలో చేర్చాలని, ఉపన్యాసకులుగా పాల్గొన్న గడెహోదూడు సర్పంచ్ శ్రీ వాగేశ్వరరావు కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో దోబీఘాటాల నిర్మాణానికిగాను 1985-86సంవత్సరం ప్రణాళిక వద్దులో రెండవ విడతగా రు 1.50 లక్షలు మంజూరు చేసిందని జిల్లా సాంఘిక సంక్షేమాధికారి తెలిపారు. ఈ మొత్తాన్ని యూనిట్టుకు రు. 50 వేలు మించకుండా వివిధ స్థలాలలో దోబీఘాటాలను నిర్మించవలసివుంది.

డా. బెన్‌గుప్తారు సన్మానం

ప్రముఖ అంతర్జాతీయ రవాణా సంస్థ అధినేత శ్రీ డా. బెన్‌గుప్తాను రాయలసీమ కళాశాల వైద్య విద్యార్థి గృహంవారు సన్మానించారు. శ్రీ బెన్‌గుప్తా ప్రస్తుతం అమెరికాలో వుంటున్నాడు.

విద్యార్థులు కష్టపడి చదివి యిలాటి సంస్థలకు సహాయం చేయాలని డా. గుప్తా అన్నాడు. పాతపూరు కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగిన సన్మానసభలో ప్రసంగించిన డా. గుప్తా దేవాలయ గోపుర నిర్మాణానికి రు. 2 లక్షలు, చెరువు, నూతు, అంద విద్యార్థులకు రు. 13 లక్షలు విరాళాలు ప్రకటించాడు. డాయింట్ కలెక్టర్ శ్రీ భయాకరరావు డా. గుప్తాను దుశ్శాలువతో సన్మానించాడు. (వి)

ఇకపై బి.జె.పి. ఒంటరిగానే పోటీ

ఆలూరు, మే 5

రాష్ట్రంలో ఏ విధమైన ఎన్నికలు జరిగినా తమ పార్టీ యికపై ఒంటరిగానే పోటీ చేస్తుందని బి. జె. పి. కానసనభ్యుడు శ్రీ రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు.

అధికారంలోవున్న కె. దే. ప్రభుత్వం యిష్టానుసారంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న క్రాంతి పథకం కార్యక్రమం ప్రాంతి పథకంగా తయారైందని, దానివల్ల రాష్ట్ర అభివృద్ధి కించిత్తూ జరుగదని శ్రీ రెడ్డి విమర్శించారు.

పత్రికలలో ప్రభుత్వం యిస్తున్న పూర్తి పేజీ ప్రకటనల వెనుక దాగివున్న నిజాలను ప్రజలకు తెలుపనని శ్రీ రెడ్డి అన్నాడు. ప్రకటన నిమిత్తం ఏడాదికి రు. 10 కోట్లు ప్రభుత్వం ఖర్చుచేస్తోందని అయన వివరించారు.

రాయలసీమ ప్రజల దస్పిక తీర్చటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఇక కొద్ది రోజులలో అనంతపురం జిల్లాలో దప్పిక చావులు సంభవించ వచ్చునని అయన హెచ్చరించారు.

తీవ్ర దుర్భిక్షానికి గురైన కర్నూలు జిల్లాలో యింకవరకు కడవు పనులు చేపట్టలేదని. గత కాంగ్రెస్ ప్రభుత్వాలురాయల సీమకన్యాయం చేయాలన్నవుంటే యీ నాడు యీప్రాంతం రాళ్ళసీమగా మారేదికాదని శ్రీ రెడ్డి విమర్శించారు.

వేలాది మంది వ్యవసాయ కూలీలు, చిన్న, సన్నకారు రైతులు వలసపోతున్నారని, పశువులకు మేతలేక వాటిని అడవులలో వదిలి వేస్తున్నారని మండల కేంద్రాలకు వెంటనే పశువులమేత సరఫరా చేయాలని బి. జె. పి. ఆలూరు మండల కార్యదర్శి శ్రీ జక్కనాచారి కోరారు.

ఆలూరు, ఆస్పరి ప్రాంతాలలో యిటీవల పెనుగాలులువీచి ఎన్నో గుడిసెల్లు కప్పులు ఎగిరిపోయాయి. ఆలూరులోని కోయనగర్ కాలనీలో గుడిసెలు దెబ్బతిన్నాయి, చిన్న దుకాణాలపైన రేకులు కూడా ఎగిరిపోయాయి.

సుమారు రు. 50 వేల విలువైన మామిడికాయలు రాలిపోయాయి. చెట్లు వడిపోయాయి, ఎల్లార్తి, హొళగుంద, అరికెర, హుశేనాపురం, కుప్పా వాయి గ్రామాలలో తోటల యజమానులు యీ పరిణామానికి తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మామిడి కాయలు 100 కు ధర రు. 50 దాకా వలుపలోంది. ఈ వెలలో యీ ధర రు. 100 కు చేరుతుందంటే ధనిస్తున్నారు.

చిన్నహోత్తూరు, ఆస్పరిల మధ్య 7 విద్యుత్తు స్తంభాలు నేలకూలి గ్రామాలకు విద్యుత్సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దెబ్బతిన్న మామిడి తోటల యజమానులకు ఆర్థిక సహాయం చేయాలని బి. జె. పి. ఆలూరు మండల అధ్యక్షుడు శ్రీ జక్కనాచారి ప్రభుత్వాన్ని కోరారు. (కం)

మహిళలను విద్యావంతులు చేయడమే ఏకైకమార్గం

తిరుపతి, మే 5

మైన మహిళలు విద్యావంతులుకావడానికి పక్కాని అవకాశాలు ఏర్పాడ్డాయన్నాడు.

83 పిల్లలిరిలో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవంలో 74 మంది గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, గవర్నరు శ్రీమతి కుముద్ బెన్ జోషి నుండి డిగ్రీలను అందుకున్నారు. మరో 47మందికి డిగ్రీలను పంపించారు, పరకు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు ప్రొఫెసర్ వనజాతయ్యంగార్ అధ్యక్షత వహించారు.

అర్థిక స్వాతంత్ర్యంతో మహిళలు సాంఘికంగా పురోగమించడానికి, వారిని విద్యావంతులను చేయడమే ఏకైకమార్గమని ఇందిరాగాంధి జాతీయ పార్శ్వతిక విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ జి. రామ్‌రెడ్డి అన్నారు.

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవంలో అయన, దేశంలో పార్శ్వతిక విశ్వ విద్యాలయాల ఏర్పాటులో అనేక అర్థిక సామాజిక కారణాలవలన, విద్యకుదూర వహించారు.

ఇక్బాల్ మీనన్ అరెస్టు

బొంబాయి, మే 6.

మహారాష్ట్ర, గుజరాత్ పరిహద్దులలోని తలాసారి వద్ద జనవరిలో పట్టుబడిన మత్తు పదార్థాలకు సంబంధించి పోలీసులు అన్వేషిస్తున్న ఇక్బాల్ మీనన్ అలియాస్ ఇక్బాల్ మిర్చిని పోలీసులు అరెస్టు చేశారు.

తలాసారి వద్ద పొలంలో రు.8.77 కోట్ల విలువైన 610 కిలోల హీరాయిన్, 4565 కిలోల గంజాయి, నాలుగు కిలోల మేండ్రెక్స్ మాత్రలు పట్టుకున్నారు. అప్పట నుండి ఇక్బాల్ కోసం రెవెన్యూ ఇంటలిజెన్స్ డైరెక్టరు అన్వేషిస్తున్నారు.

అతడు జనవరి 20న బొంబాయి పోలీసులకు దొరికిపోయాడు. అతడిని "కాప్ పోసా" కింద నిర్బంధించారు. మెట్రోపాలిటన్ కోర్టు అతడిని రు 2 లక్షల పూచీకత్తుపై విడుదల చేయగానే తిరిగి నిర్బంధించారు. పట్టుబడిన మత్తు పదార్థాలు అక్రమ రవాణా చేయించటానికి ప్రయత్నించాడని పోలీసులు భావిస్తున్నారు

ప్రాజక్టులలోని ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు : బాగారెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 5;

ప్రాజెక్టులలో పనిచేసే ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలను ప్రత్యేక నిధులను కేటాయించాలని కానసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. బాగారెడ్డి ప్రభుత్వానికి సూచించాడు.

ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ వార్షిక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ బాగారెడ్డి ప్రాజెక్టుల కేటాయించిన నిధులలో హెచ్చు భాగం నిబ్బంది జీతభత్యాలకే ఖర్చవుతున్నందున ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలను ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరాడు.

ప్రాజెక్టులలో పనిభారం పెరిగినదృష్ట్యా. కార్మికుల సంఖ్యను పెంచాలని అయన ప్రభుత్వాన్ని కోరాడు.

రంగారెడ్డి జిల్లా పరిషత్ హాలులో ఆదివారం జరిగిన ఈ సమావేశానికి కేంద్ర సంఘ అధ్యక్షులు శ్రీ మహ్మద్ లతీఫుద్దీన్ అధ్యక్షతవహించారు.

ఇంజనీరింగ్ వర్కర్ల సంఘ మహబూబ్‌నగర్ జిల్లాశాఖ గౌరవ అధ్యక్షులు, కానసనభ్యులు శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ ప్రసంగిస్తూ, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు ప్రయాణభత్యం ఇవ్వాలని, డాబ్‌వార్డ్‌లను ప్రవేశపెట్టాలని కోరాడు.

సంఘాలు ఎన్నికలు

కడిరి, మే 5

అఖిలభారత తపాలా ఉద్యోగుల సంఘం కడిరికాశాఖ 3వ ప్రాంతీ ఉద్యోగుల విభాగానికి అధ్యక్షునిగా సి. మస్తాన్‌ఖాన్ కార్యదర్శిగా ఎన్. నరసింహారావు ఎన్నికయ్యారు.

4వ ప్రాంతీ ఉద్యోగుల విభాగానికి అధ్యక్షునిగా కె. నారాయణ, కార్యదర్శిగా ఎ. గంగన్న ఎన్నికయ్యారు. (కం)

బీహార్‌లోఉన్నతాధికారుల బదిలీలు

పాట్నా, మే 5

ఉన్నతస్థాయి పాలనాయంత్రాంగంలో పెద్ద ఎత్తున మార్పులు చేస్తూ బీహార్ మంత్రివర్గం 17 మంది ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్, అధికారులను బదిలీ చేసింది.

బీహార్ హౌసింగ్‌బోర్డు చైర్మన్ శ్రీ లాల్ తిర్కీలను విభాగ కమీషనరుగా బదిలీ చేశారు. ప్రస్తుత కమీషనరు శ్రీమతి లక్ష్మీసింగ్ తీర్థ కాలిక శెలవులో వెడతారని మంత్రిమండలి సమావేశం తరువాత ప్రధానకార్యదర్శి శ్రీ శ్రీవాస్తవ యీ విషయాలను విలేకరులకు తెలిపారు.

సహకార మార్కెటింగ్ యూనియన్ ఎం. డి. శ్రీకాంత్‌ను సంతాల్ పరగణా విభాగ కమీషనరుగా నియమించారు.

బస్సు నదిలో పడి 50 మంది మృతి

ఢాకా, మే 5;

నైరృతి బరిసాల్ జిల్లాలో ఒక బస్సు నదిలో పడి కనీసం 50 మంది మరణించినట్టు తెలుస్తున్నది.

బస్సులో మొత్తం 75 మంది ప్రయాణీకులు ఉన్నారని, బస్సు కాలితీరా నదిని దాటడానికి బల్ల కట్టును ఎక్కుతున్నప్పుడు డ్రైవరుకు అదుపు తప్పి 25 అడుగుల లోతు నీళ్ళలోకి బస్సుదొర్లి పోయిందని వార్తా పత్రికలు ప్రాశాయి.

బస్సును బైటికి తీయడానికి జరిగిన తొలి ప్రయత్నాలు ఫలించలేదని ఈ దుర్ఘటనలో కనీసం 50 మంది మరణించి ఉంటారని భావింపబడుతున్నదని వార్తలు తెల్పాయి.

జీవు, టిక్కు డీ: 5 గురి మృతి

నాగపూర్, మే 5;

నాగపూర్, అమరావతి రోడ్డు పై కరంజావద్ద జీ పు, టిక్కు డీకొని యిద్దరు మహిళలతో సహా అయిదుగురు మరణించారు. అరుగురు గాయపడ్డారు.

11 మంది కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న జీపును ట్రక్కు డీ కొనటంతో ఈ దుర్ఘటన సంభవించింది. అయిదుగురు అక్కడి కక్కడే మరణించారు. గాయపడిన వారిని స్థానిక మేయో ఆసుపత్రిలో చేర్చారు. ఈ కుటుంబం నాగపూర్ నుండి అకోల వెడుతున్నారు. ఈ సంఘటన శనివారం జరిగింది.

గురువారం నాడు యిదే రోడ్డుమీద కాడు, ట్రక్కు డీకొని వి సి. డబ్ల్యు. సి. నాయకుడు శ్రీ మనోహర్ భంగ్ అక్కడి కక్కడే మరణించాడు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నం. 3/86 నకు

సవరణ నం. 2. తేదీ: 28-4-86

అయిటం నం.	పని పేరు
5)	అంగలకుర్తి - కంకర వేయటంలో చేరి పట్టాలు వేయుట తురియు కలుపుట.

గడువు తేదీ 16-5-86 నాడు అందుకోవలసివున్న టెండర్లు 3-6-86 నాడు మ. 3 గం.లకు బాయిదా వేయబడినవి. టెండరు ఫారములు 30-5-86 నాటి వరకు జారీ చేయబడును, దరావత్తు సొమ్మును 3-6-86 నాడు మ. 12 గం.లకు ముందుగా నగదుగా చెల్లించవలెను.

టెండర్లు 3-6-86 నాడు మ. 3.30 గం.లకు తెరువబడును.

డివిజనల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్),
గుంతకల్.

PUB 67/86-87

దక్షిణ మధ్య రైల్వే

టెండర్ నోటీసు నం. DEN/C/II/W/Cont/SNF/TDR తేది. 8-4-86 నకు

సవరణ No. 1

క్రమ సంఖ్య	పని వివరణ	పని సుమారు విలువ రూ.	చెల్లింపవలసిన ధరావతు సొమ్ము డిపాజిట్ రూ.
1)	మహబూబ్‌నగర్ వద్ద కి. మీ. 174/9-10 నడుమ గల లెవెల్ క్రాసింగ్ నం. 27/T "A" క్లాసునకు బదులు రోడ్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయు పందర్భంలో రోడ్డును శాశ్వతంగా మళ్లించుట.	3.5 లక్షలు	6800

గమనిక:- టెండరుతోపాటుగా టెండరుదారులు యిటువంటి పనులలో తమకుగల అనుభవం జాబితా వివరాలను, సాల్వెన్సీ వగైరాలు తెలుపవలెను, లేనిపక్షంలో టెండరు అసంపూర్తిగా మన్నట్లు భావించి తిరస్కరించబడును, టెండరు తెరిచిన తర్వాత యీ వివరాల నిమిత్తం టెండరు దార్లతో సంప్రదింపులు జరుపబడవు.

పై పనికి టెండర్లు అందుకోబడు గడువు తేదీని 28-5-1986 నాడు మ. 3 గం.ల వరకు పొడిగించబడినది.

టెండర్లు 28-5-86 నాడు మ. 3.30 గం.లకు తెరువబడును.

టెండర్లు స్వయంగా 27-5-86 నాడు సా. 5 గం.ల వరకు జారీ చేయబడును.

టెండర్లు పోస్టు ద్వారా 20-5-86 నాటి వరకు జారీ చేయబడును, ఇతర నియమ నిబంధనలు యథాతథంగా వుండును.

డివిజనల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)II
సికింద్రాబాద్.

PUB 66/86-87

Gort No. 199 I(PW) తేది: 25-2-1986

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం నెం. 2 ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కరీంనగర్ జిల్లా, జమ్మికుంట్ల మండలము, నిరిసేడ్ గ్రామంలో ఉన్న భూమి ప్రకాశిత కార్యాలకు అంటే 12 యర్‌డిలియం,16 కి.మి.0.000 మంటి 0.900 విస్తీర్ణం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923, భూసేకరణ (పరిహార చట్టం) 1923లో 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉండే, 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయాన్ని గురించి అందుకు సంబంధించిన వారందరికి తెలుపు నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక ఉప కలెక్టరు అధికారి హుజూరాబాదుగారికి అయన నియోగించి, వారి వారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

(ఎ) ఆ చట్టంలోని 3వ విభాగం (సి) ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు ప్రత్యేక కలెక్టరు హుజూరాబాదుగారిను ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

(బి) ఆ చట్టములోని 17 వ విభాగపు (4)వ ఉప విభాగంక్రింద ఈ విషయంలో పత్యరమే చర్య తీసుకోవాల్సిన అవసరం వున్నదృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టములోని 5-A విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తింపరాదని ఇందుమూలంగా ఆదేశించియున్నారు.

షెడ్యూలు

జిల్లా: కరీంనగరము మండలం: జమ్మికుంట గ్రామము: నిరిసేడ్

భూమి యొక్క నివరము/మాగాణి/మెట్ట, తరి, బుస్కి	సర్వే నంబరు	పట్టాదారు/అనుభవదారు	విస్తీర్ణం	సాగు భూమి లేక బంజరు భూమా
1	2	3	4	5
బుస్కి	580/1	కె. మధుసూదన్ రెడ్డి పన్ను కేశవరెడ్డి	0-06	సాగు భూమి
"	582	కర్లెం రాజయ్య మల్లయ్య చిన్న మల్లయ్య, రాజిరెడ్డి	1-00	"
"	588	పుట్టిబక్క రాజయ్య గొడు రామయ్య, రాజయ్య, కర్లెం మల్లయ్య, బాసల లక్ష్మయ్య, బైరు మొండయ్య, భూంరెడ్డి, రాజయ్య, వీరయ్య, రామయ్య, లక్ష్మయ్య,	1-00	"
	587	జి. రాజయ్య, జి. వీరయ్య జి. కర్రె వీరయ్య, పెద్ద లింగయ్య, రాజయ్య, భూంరెడ్డి, పెద్ది రాజయ్య, లింగయ్య.	0-38	"

మొత్తము 3-04 ఎకరములు

ప్రత్యేక ఉప కలెక్టరు,
భూ సేకరణ విభాగము,
హుజూరాబాదు.

Ro. No. 1454/Adl/C2/86

రైల్ కళారంగ ఆడిటోరియంలో భరత నాట్య ప్రదర్శన చేసిన శ్రీమతి చిత్రా విశ్వేశ్వరన్. సభలో ప్రసంగిస్తున్న గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి. వేదికపై ద. మ. రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి. కె. శ్రీనివాసన్, ద.మ. రైల్వే మహిళల సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా శ్రీనివాసన్ ఉన్నారు.

హోస్పేటను జిల్లా చేయాలని వినతి

బళ్లారి, మే 5

కర్నాటక ప్రభుత్వం నియమించిన శ్రీ టి. ఎం. హుండేకర్ నేతృత్వంలోని జిల్లా పునర్వ్యవస్థీకరణ సమితికి, తుంగభద్ర తాలూకాను, హోస్పేటను జిల్లాగాను మార్చాలని ప్రముఖులు విజ్ఞప్తి చేశారు. హోస్పేట బి. డి. సి. సి. బ్యాంకు ఆవరణలో జరిగిన సమావేశంలో శ్రీ హుండేకర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.

ప్రారంభంలో శ్రీ హుండేకర్, జనులలో అసంతృప్తి తొలగించేందుకు, పునర్వ్యవస్థీకరణ యివ్వాలని కోరారు. పకీలు శ్రీ గుడు శంకరయ్య, కాంగ్రెస్ నాయకుడు శ్రీ హనుమంతప్ప, నగర పభావదస్యుడు శ్రీ రాజేశాంసింగ్, జనులు శ్రీ భీమనేని కొండయ్య, పత్రికా రచయిత శ్రీ హుళదప్ప ప్రభృతులు హోస్పేటను జిల్లాగా మార్చాలని ఉద్ఘాటించారు.

కొత్తగా 17 జిల్లాలను, 40 తాలూకాలను ఏర్పరచాలని తమకు విజ్ఞప్తులు అందాయని జూన్ నెలాఖరున తమ సమితి నివేదికను ప్రభుత్వానికి అందచేస్తుందని శ్రీ హుండేకర్ వెల్లడించారు.

ప్రత్తిమిల్లుల ప్రమాదానికి ప్రభుత్వమే కారణం

ఇటీవల బళ్ళారి పట్టణంలోని ప్రత్తి మిల్లులలో సంభవించిన అగ్నిప్రమాదాలకు జనతా ప్రభుత్వమే కారణమని బళ్ళారి తాలూకా కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ మానవల్లనగౌడ్ ఆరోపించారు.

రైతులు పండించిన ప్రత్తిని వేరే రాష్ట్రాలకు సరఫరా చేయడాన్ని నిషేధించిన ప్రత్తి నిగమళాళ, తాము సంగ్రహించిన ప్రత్తిని దస్తాల రూపంలో సురక్షిత ప్రదేశంలో భద్రపరుచకపోవడం వల్ల, కోట్లాది రూపాయల ప్రత్తి అగ్నిప్రమాదానికి ఆహుతయ్యిందని అన్నారు. ఇందుకు కారణం జనతా ప్రభుత్వమేనని దీని న్యాయాధీశుడే విచారించవలెను. రైతులకు పరిహారధనం మంజూరు చేయాలని ఆయన కోరారు.

అధికారుల సందర్శన

అగ్నిప్రమాదానికి గురయిన ప్రత్తి మిల్లులను అగ్నిమాపక శాఖాధికారులు శ్రీ మహాపాత్ర, శ్రీ నిజాముద్దీన్ సందర్శించి, అగ్నిమాపక యంత్రాలను మిల్లు ఆవరణలో ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.

కరెంటు సరఫరా కోత

బళ్ళారి ప్రాంత గ్రామీణ రైతులు తమ వ్యవసాయాభివృద్ధికి పంపుసెట్లను అమర్చుకోవడం జరిగింది. కాని విద్యుత్ శక్తికొఱత వాడు ఒక నియమం లేకుండా తమ యిష్టానుసారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతోంది. దీనివలన విద్యుత్శక్తిపై ఆధారపడిన పంట రైతులకు చాలా యిబ్బంది కలుగుతోంది. విద్యుత్శక్తి కొఱవాడు ఒక నియమ కాలంలో విద్యుత్ సరఫరా అవు చేయడానికి నిర్ణయించుకొని, ప్రకటనలద్వారా ముందు తెలియపరచాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి నిధికి విరాళం

రాజీపడలైనగని ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం మొత్తం రు. 67,809 లను కర్నాటక ముఖ్యమంత్రి కరువు సహాయ నిధికి విరాళంగా యిచ్చారు. రాజీపడలైనగని ఖనిజ ఉత్పత్తి శాఖా కార్యనిర్వాహకులు శ్రీ పి. అర్. త్రిపాఠి, చెక్కును జిల్లాధికారి శ్రీ సుధీర్‌కుమార్‌కు అందచేశారు.

శిరుగుప్ప నూతన అధ్యక్షులు

శిరుగుప్ప పురసభా ఎన్నికలలో అధ్యక్షులుగా ముత్తిలమ్మ, ఉపాధ్యక్షులుగా జి. ఆర్. బాబుజి ఎన్నికయ్యారు.

తుంగభద్ర మండలి రద్దుకై విజ్ఞప్తి

తుంగభద్రా మండలిని రద్దు చేయాలని కోరుతూ, కర్నాటక రైతులు, యువకులు టి. బి. డాంలో సైకిల్ ర్యాలీ సాగించారు. తదుపరి తుంగభద్రా మండలి కార్యదర్శి శ్రీ టి. శ్రీనివాస్‌కు మనవి పత్రాన్ని సమర్పించారు.

సైనికబాలుర నిలయం

ధారవాడ సైనిక బాలుర విద్యార్థి నిలయంలో ప్రవేశించు అభిలాషగలవారు బళ్ళారి జిల్లాలో మాజీ సైనికులు, సైనిక శాఖలో మరణించిన లేక వికలాంగులైన ప్రాథమిక మాధ్యమిక వర్గాల వారి పిల్లలై వుండాలి. గత పరీక్షల్లో 45 శాతం పైగా మార్కులు తెచ్చుకొన్న విద్యార్థులకు కుటుంబానికి ఒకడునొప్పున దరఖాస్తు చేయవచ్చును. విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం వుంటుంది. దరఖాస్తులను సైనిక కల్యాణ, పునర్వసతి శాఖ, ధారవాడకు మే 15 లోగా పంపించాలి.

భూసంరక్షణ కార్యక్రమం

గుల్బర్గా విభాగం వ్యవసాయాభివృద్ధి సంచాలక అధ్యక్షుడు శ్రీ హనుమంతరావ్ దేశాయ్, కూడ్లిగి తాలూకా జిల్లాప్రదేశాలను సందర్శించి, భూసంరక్షణా, అరణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. బళ్ళారి జిల్లాలో 9 చిన్న జలప్రదేశాలలో భూసంరక్షణ, అరణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి భూసార సంరక్షణ విభాగం నుండి రు. 19 లక్షల వ్యయంతో వివిధ కార్యాలను పూర్తి చేయడం జరిగింది.

దీనివలన 2100 మంది కార్మికులకు పని లభించింది. అరణ్యాభివృద్ధి కార్యక్రమంలో 2 లక్షల వృక్షాలను పెంచారు.

ఆహారధాన్యం వితరణ

బళ్ళారి జిల్లాలో మేనెలలో పంపిణీకై న్యాయధరల అంగడులద్వారా 16 000 క్వింటాళ్ళ బియ్యం విడుదల చేశారు. పెనుకవిడిన ప్రదేశాలలో ప్రతి కార్డుకు 5 కేజీలు, నగర ప్రదేశంలో 3 కేజీలు పప్పు కారులవారికి 10 కేజీలు బియ్యం పంపిణీ చేయబడుతుంది.

ఉచిత పాలసరఫరా

పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సరియైన పౌష్టికాంశం కలిగించడానికి పాలు పంపిణీ అవశ్యకమైనవని కర్నాటక పాలు ఉత్పాదన బళ్ళారి జిల్లా శాఖాధికారి శ్రీ ఆమ్‌దాల్ ఉద్ఘాటించారు. హలకుంది గ్రామంలో ఉచిత పాలు పంపిణీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

జెమ పరిహార కార్యక్రమం విస్తరింప ఇండ్లపట్టాలను మంజూరు చేశారు. (కం)

★ వ్యాధి నిరోధానికి శబ్ద చికిత్స

బెంగళూరు, మే 5

వ్యాధులను నయం చేయటంలో ముఖ్యంగా వికలాంగుల విషయంలో "శబ్ద ప్రభావాన్ని" గూర్చి పావని సంగీత అంతర్జాతీయ సంస్థ పరిశోధనలు చేపట్టనున్నది.

విదేశాలలో తాను జరిపిన పరిశోధనలు ఆధారంగా రోగులకు చికిత్సచేయటానికి, పరిశోధనలు జరపటానికి వైద్యులు, సంగీతజ్ఞులు కలిసిన బృందాన్ని నెలకొల్పనున్నట్లు సంస్థ డైరెక్టర్ డా. వేణుముకుంద తెలిపారు.

డా. వేణుముకుంద అణుశాస్త్రవేత్త. తదుపరి ఆయన వీణా విద్వాంసుడయ్యారు.

శబ్దాలు రెండు రకాలని ఆయన అన్నారు. కొన్ని రాష్ట్రాలకు, దేశాలకు సంబంధించిన సంగీతానికి అలవాటు పడిన మనస్సుకు పత్రించేవి. ప్రాథమిక శబ్దాలు అని ఆయన వివరించారు. రెండవ రకమైన ప్రాథమిక శబ్దాలు బుద్ధి పూర్వకంగా అవగతం చేసుకున్నవి. లేకపోయిన వ్యక్తిభావాన్ని చూపగా, మొదటివి వ్యక్తుల స్వంత రాష్ట్ర, దేశీయ సంగీతాలకే పరిమిత ప్రభావం కలిగివుంటాయి.

మనస్సును ఖరీదు చేయటంలో "ఓం" శబ్దానికి అపారమయిన శక్తి వుందని. దీనిపై అధ్యయనం కొనసాగుతుందని డా. ముకుంద తెలిపారు.

అయిదు నెలల క్రితం నెలకొల్పిన యీ సంస్థ అనాథ శరణాలయాల వంటి సంస్థలలో సంగీత కచేరీలు ఏర్పాటు చేయనున్నది. తద్వారా ప్రజల్లోకి సంగీతాన్ని తీసుకువెళ్ళే కార్యక్రమం నిర్వహిస్తారు. సాంప్రదాయ సంగీత పునరుజ్జీవనానికి కూడా యీ సంస్థ కృషి చేస్తుంది.

రు. 50 లెక్కలడిగి కుటుంబాన్ని పోగొట్టుకున్నాడు

బరోదా, మే 5

భార్యను రు 50 లకు లెక్కలడిగి మొత్తం కుటుంబాన్ని పోగొట్టుకున్నాడు ఒక భర్త.

బరోదాలో ఒక భర్త భార్యను రు 50 లకు లెక్క చెప్పమని నిలదీసి అడిగాడు. ఆ తడి ప్రవర్తనకు కోపం వచ్చిన భార్య ఏడేళ్ళ కూతురిని, నాలుగేళ్ళ కొడుకును తీసుకుని ఒక మడుగులో దూకేసింది.

అగ్నిమాపక దళంవారు ఆమె, కూతురి శరీరాలను బయటకుతీశారు. కాని కొడుకు శవం లభించలేదు. లెక్కలడిగేముందు జాగ్రత్తగా, మెల్లిగా అడగవద్దుటండీ.

గ్రామీణ విద్యుదీకరణ

కదిరి, మే 5

ముదిగుబ్బ మండలంలోని ఒడ్డుపల్లి తండా, పాముదుర్తి కొట్టాల గ్రామాల విద్యుదీకరణకు కదిరి శాసన సభ్యుడు శ్రీ అబ్దుల్‌రసూల్ ప్రారంభోత్సవం చేశారు. దీనికి రు. 1.20 లక్షల ఖర్చయింది. ఇండ్లకు, వీధిలైట్లకు, బావులకు కనెక్షన్లు లభించాయి.

పల్లమ్మ కొట్టాలలో 30 మందికి ఇండ్లపట్టాలను మంజూరు చేశారు. (కం)

నందికొట్కూరులో మే డే పందర్భంగా జరిగిన పూరేగింపు దృశ్యం. ఈ పూరేగింపు తరువాత బహిరంగసభలో పలువురు కార్మిక నాయకులు ప్రసంగించారు.

న్యూస్‌రీల్స్, డాక్యుమెంటరీల నిర్మాణ ఖర్చు బూడిదలో పన్నీరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 5

రాష్ట్ర ప్రభుత్వం అనాసక్తతవల్ల సినిమాటోగ్రాఫీ నిబంధనలు అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగం కొరవడటం వల్ల న్యూస్‌రీల్స్, డాక్యుమెంటరీలు నిర్మించేందుకు ప్రభుత్వం వెచ్చిస్తున్న డబ్బు బూడిదలో పోసిన పన్నీరు మాదిరవుతోంది.

రాష్ట్రంలోని సినిమా థియేటర్లలో ప్రదర్శించటానికి తలన చిత్రాభివృద్ధి సంస్థ (ఫీల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్) వీటి నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. లక్షల రూపాయల్ని వెచ్చించి శ్రమకోర్చి నిర్మించిన వార్తా తరంగిణి, వార్తా సంచిక, డాక్యుమెంటరీలను చూసే అవకాశం ప్రేక్షకులకు ఎంత మాత్రం లభించటంలేదు.

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు, ఆసక్తికర సంఘటనలు, కార్యక్రమాలను గూర్చి వివరించే లక్ష్యంతో వార్తా తరంగిణి పేరిట న్యూస్‌రీల్, వార్తా సంచిక, డాక్యుమెంటరీలను నిర్మించటం జరుగుతోంది.

నెలకు రెండు న్యూస్‌రీళ్ళు, రెండు నెలలకొక డాక్యుమెంటరీని ఎస్.డి.సి తీస్తోంది, "బ్లాక్ అండ్ వైట్"లో తీస్తున్న చిత్రాలే కాకుండా ప్రత్యేక సందర్భాలలో వార్తా సంచికలను రంగులలో కూడ తీస్తున్నారు. చూపిస్తున్న విషయాన్నిబట్టి ఒక్కో న్యూస్ రీల్‌కు 54 నుంచి 120 దాకా కాపీలను నిర్మించేస్తున్నారు. డాక్యుమెంటరీలు, వార్తా సంచికలకు కూడ దాదాపు ఇదే సంఖ్యలో కాపీలను తయారు చేస్తున్నారు. ఈ లెక్కన ఏటా సుమారు 300 న్యూస్ రీళ్ళను డాక్యుమెంటరీలను వార్తా సంచికలను ఎస్. డి. సి. సిద్ధం చేస్తోంది. కనీస ఖర్చులప్రకారం చూసినా వీటి నిర్మాణంకు సుమారు 30 లక్షలకు మించి ఖర్చవుతున్నదని ప్రభుత్వ రికార్డుల ఇట్టి తెలుస్తోంది.

రాష్ట్రంలోని 24 మండల సినిమా థియేటర్లలోవీటిని ప్రదర్శించేందుకుపిల్మ్స్ డివిజన్ రాష్ట్రశాఖద్వారా విడుదల చేస్తున్నారు. హైదరాబాద్ — విజయవాడల్లోని తమ ఆఫీసులద్వారా 15 రోజులకోమారు న్యూస్‌రీళ్ళ తదితర ఎస్. డి. సి. నిర్మాణాలను ఈ సంస్థ ప్రదర్శనదారులకు వంపిణీ చేస్తోంది. వీటికితోడు కేంద్ర ప్రభుత్వం నిర్మించిన వార్తా సంచికలను డాక్యుమెంటరీలనుకూడ ఫీల్మ్ డివిజన్ రాష్ట్రంలో విడుదల చేస్తున్నది.

దేశంలోని సినిమా హాల్స్‌లో ప్రతి ఆటకుముందుగా ఇరవై నిముషాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించిన డాక్యుమెంటరీలను. న్యూస్‌రీళ్ళను ప్రదర్శించాలని సినిమాటోగ్రాఫీ నిబంధనలు స్పష్టంగా నిర్దేశిస్తున్నాయి. అయినా ఫిల్మ్ డివిజన్ వంపిణీ చేస్తున్న, ప్రాంతీయ, జాతీయ డాక్యుమెంటరీలను. న్యూస్‌రీళ్ళను వ్రద్ద ర్శించటం లేదు. హైదరాబాద్ నగరాన్నిం లోని అన్ని సినిమా థియేటర్ల యజమానులు వీటిని చూపటానికి మారుగా అడ్వర్టయిజుమెంటు ఫిల్మ్‌లను చూపటానికి వినియోగించుకుని కానులు సంపాదిస్తున్నారు.

సినిమాటోగ్రాఫీ నిబంధనల్లోపేర్కొన్న పరిమితికి లోబడి 20 నిముషాలవ్యవధికి మించని విధంగా వున్న న్యూస్ రీళ్ళను డాక్యుమెంటరీలు ప్రేక్షకుల దృష్టినపడటం లేదు.

సినిమా ప్రారంభమవటానికి ముందు వీటిని ప్రదర్శించక పోవటం చట్టరీత్యా నేరం. కనుక నామ మాత్రంగా మూడు నిముషాలపాటు న్యూస్‌రీల్ తునకో, డాక్యుమెంటరీ ముక్కో చూపెడుతున్నారు.

కొన్నిచోట్ల అదికూడా లేదు. కేవలం అడ్వర్టయిజ్‌మెంట్ ఫిల్మ్‌లను మాత్రమే ప్రదర్శిస్తున్నారు. న్యూస్‌రీళ్లు, డాక్యుమెంటరీలు ప్రదర్శించినందుకుగాను ఫిల్మ్స్ డివిజనుకు చెల్లించవలసిన డబ్బు మాత్రమే చెల్లించి సినిమా హాళ్ళ యజమాన్యాలు చేతులు దులుపుకుంటున్నాయి. న్యూస్‌రీళ్ళ, డాక్యుమెంటరీల నాణ్యత సరిగా లేదని, ప్రేక్షకులు సరిగా ఆదరించటం లేదనీ వాటిని నిలిపి వేయాలని కోరుతున్నారని కొందరు సినిమా హాళ్ళ యజమానులు సాకు చెబుతున్నారు.

వీటిని వ్రదర్శించమని హాళ్ళను తనిఖీ చేసే వాటి లైసెన్సులను రద్దుచేయవచ్చు. ఆ అధికారం జిల్లా కలెక్టర్లకున్నా, ఎస్. డి.సి.కి వున్నా ఏమాత్రం పట్టించుకోవటంలేదు.

సినిమాటోగ్రాఫీ నిబంధనలను అమలు చేయటానికి తమకు తగినంత సిబ్బందిగాని తగిన అధికారాలుగాని లేవని ఎస్. డి. సి. కి చెందిన ఒక అధికారి పేర్కొన్నారు.

తమకివాడు ప్రభుత్వానికి మల్లే సమాచార పౌర సంబంధాలశాఖ ద్వారా సినిమా విభాగాన్ని మన ప్రభుత్వం కూడ నెలకొల్పితే ఈ చిత్రాలు తప్పనిసరిగా ప్రదర్శించబడతాయని ఆయన సూచించాడు.

న్యూస్‌రీళ్లు, డాక్యుమెంటరీలవల్ల ఎస్. డి. సి. కి సాలుసరివచ్చే ఆదాయం రూ 5 లక్షలకు మించదని కూడ ఆయన తెలిపాడు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎస్. డి. సి. కి రూ 70 లక్షలను కేటాయించాడు.

ఆరోగ్య సిబ్బంది నియామకాలపై రగడ

అనంతపురం, మే 5

అనంతపురం పురపాలక సంఘంలో ప్రజారోగ్యశాఖలో నియామకాల విషయమై అవకతవకలు జరిగాయని కౌన్సిలర్ శ్రీ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ శ్రీ గౌస్ అహమ్మద్ ఆరోపించారు.

సంఘం అత్యవసర సమావేశంలో యీ ఆరోపణ చేస్తూ సీనియారిటీకల బారికి న్యాయం జరగాలని గత సమావేశంలో తీర్మానించినా దానిని పాటించక పోవటం కౌన్సిలను అవమానించటమే నని విమర్శించాడు.

అధ్యక్షత వహించిన వైస్ చైర్మన్ శ్రీ నారాయణస్వామి జవాబు చెపుతూ కమీషనరు సలహా మేరకే నియామకాలు జరిగాయని, వీలుంటే భర్తీచేసిన పోస్టులను రద్దుచేసే విషయం ఆలోచిస్తానని, యింత మందిని నిరుత్సాహ పరచటం తనకు యిష్టంలేదని అన్నాడు. అంతేకాక కమీషనరుపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించి యోచనలో వున్నానని అన్నాడు.

కమీషనరు తమకు సహకరించటం లేదని కలెక్టర్‌కు వ్రాయటం కౌన్సిలును అవమానించటమేనని శ్రీ రామకృష్ణారెడ్డి, శ్రీ రామచంద్రయ్య విమర్శించారు. ఆరోగ్య సిబ్బంది నియామకాలలో అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి. ఎం. పి. శ్రీ డి. నారాయణస్వామి కలెక్టర్‌ను కోరారు.

మందుల కొనుగోలులో అవక తవకలు

అనంతపురం జిల్లా ప్రణాళికా కోర్టు సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి మందుల కొనుగోలులో అవక తవకలు జరిగినట్లు పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. యింత మందిని నిరుత్సాహ పరచటం తనకు యిష్టంలేదని అన్నాడు. అంతేకాక కమీషనరుపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించి యోచనలో వున్నానని

ఆళ్లగడ్డ తాలూకాలో గృహనిర్మాణ పథకం

ఆళ్ళగడ్డ, మే 5:

మల్లారెడ్డి పేదనగరం సమితిలోని బలహీనవర్గాల వారికి 500 గృహాలు నిర్మించటానికి ప్రతిపాదనలను జిల్లా ప్రణాళికా మండలికి పంపారు.

ఒక్కొక్క యింటిని రు. 8 వేలతో నిర్మించటానికి కొన్ని గ్రామాలను ఎంపిక చేశారు.

రుద్రవరం మండలం కడపు ప్రాంతంగా గుర్తించారని మండల వికాసాధికారి శ్రీ రామకృష్ణయ్య చెప్పారు. ఎర్రగుడి దిన్నె, బిలకలూరు రహదారికి రు. 24 వేలు, చిన్నకంబలూరు — పెద్దకంబలూరు రహదారికి రు. 10 వేలు, కొండమాయపల్లిదాని పునర్నిర్మాణానికి రు 15 వేలు, కందరాళ చెరువు పునర్నిర్మాణానికి రు. 45 వేలు, ఎర్రగుడి దిన్నచెరువు అభివృద్ధికి రు. 50 వేలు మంజూరైనవని కడపు పనులక్రింద ఆ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. (కం)

అటెండరుపై కత్తులతో దాడి

ఆళ్ళగడ్డలోని శాఖ గ్రంథాలయంలోని అటెండరు శ్రీ డి. దస్తగిరిపై వడియాల కృష్ణమూర్తిశెట్టి, అతని భార్య కలిసి కత్తులతో దాడిచేసి తీవ్రంగా గాయపరచారని తెలిసింది.

ఈ సంఘటనలో శ్రీ దస్తగిరిచెయ్యి, చెవి తెగిపోయాయి. తలపై బలమైన దెబ్బలు తగిలాయి. అతడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. దాడిజరిపిన కృష్ణమూర్తిశెట్టిని, అతని భార్యను రిమాండుకు పంపారు.

శ్రీ దస్తగిరి మంచి పనిమీద పేదలెచ్చుకున్నందున పలువురు అతడిని పరామర్శించారు. (కం)

భువనగిరి సమితిలో చిన్న నీటివనరులు

ఆలేరు, మే 5 :

భువనగిరి సమితిలోని బండసోమారం, సందనం, హన్మాపురం, జలాల్‌పురం, చిన్నలజ్జపురం, బీబీనగర్, సూరేపల్లి, జమీల్‌పేట, జయవలి గ్రామాలలో కరువు నివారణ పథకం క్రింద రు.1,50 లక్షల వ్యయంతో చిన్న నీటివనరుల మరమ్మత్తులు చేపట్టినట్లు సమితి అధ్యక్షుడు శ్రీ వాకాటి రాంరెడ్డి విలేకరులకు చెప్పాడు.

రహదారుల ప్రత్యేక మరమ్మత్తుల కోసం ఇదే పథకం క్రింద బీబీనగర్ మండి పరమటి సోమారం, జమీల్‌పేట మండి బండసోమారం, రెడ్డినాయక్ తండా వరకు జి. వి. రోడ్లు, పోచంపల్లిలో ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తులు ప్రారంభమైనాయని, వీటికి రు. 60 వేల ఖర్చు కాగలదని ఆయన చెప్పాడు.

సందనంలోని మల్లెవాని చెరువు విస్తరణం రు. 50 వేల ఖర్చుతో చేపట్టామని, దీనిని ఊటచెరువుగా రూపొందిస్తామని ఆయన చెప్పాడు. లక్ష రూపాయల అంచనా వ్యయంతో వడపర్తి, పెద్దగూడెం, అనాజిపురం గ్రామాలలో రక్షిత నీటిసరఫరా పథకాలు రిపేర్లు, అదనపు నీటివనరులు కల్పిస్తామని శ్రీ రెడ్డివజుతూ. వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే ఈ పథకం క్రింద చేపట్టిన పనులన్నీ జూన్‌కల్లా పూర్తి కాగలవని అన్నాడు.

రక్షిత నీటి సరఫరా పథకాలు

రోజు రోజుకూ తీవ్రతరమవుతున్న మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఆలేరు నియోజకవర్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఏం. ఎల్. సీ. శ్రీ యస్. నరసింహులు యాదగిరిగుట్టలో ఇటీవల విలేకరులతో చెప్పాడు.

రక్షిత నీటిసరఫరా పథకాల అభివృద్ధికై వంగపల్లికి రు. 3 లక్షలు, ఇక్కుర్తికి రు 4 లక్షలు, బూదగుపల్లికి రు 1.20 లక్షలు, పల్లూరుకు రు 50 వేలు మంజూరు చేశారని ఆయన అన్నాడు. మర్యాల, తుర్కపల్లి, రాజాపేట, పీకటిమామిడి, మాసాయిపేట గ్రామాలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండటం చేత శాశ్వత పరిష్కార దృష్టితో మేజర్ నీటి సరఫరా పథకాలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలో 30 మినీ రక్షిత నీటి సరఫరా పథకాలు చేపట్టామని శ్రీ నరసింహులు చెప్పాడు.

ఆలేరు సమితి అధ్యక్షుడు శ్రీ బి. నరసింహారెడ్డి మాట్లాడుతూ సమితిలోని 16 గ్రామాలలో రు4 లక్షల వ్యయంతో బోరింగ్ బావులకు మోటార్లు బిగించామని, టాంకులు నిర్మాణం, నీటి సరఫరా కార్యక్రమం జరుగుతున్నదని. టాంకులు నిర్మించుకున్న గ్రామాలకు ఉచితంగా విద్యుత్ మోటార్లు సరఫరా చేశామని అన్నాడు.

ఇళ్ల స్థలాల పంపిణీ

వలిగొండలో నాలుగెకరాల స్థలాన్ని 45 మంది పెనుకవిడిన తరగతులవారికి, ఉరుకు సోమారంలో 50 మంది హరిజనులకు, 50 మంది వెనుకబడిన తరగతుల వారికి ఇళ్ళస్థలాలు పంపిణీ చేస్తున్నట్లు ఎం. ఆర్. వో. తెలిపాడు. వీరు రు 311 దరావత్తు చెల్లిస్తే వెంటనే నిర్మాణాలు ప్రారంభిస్తామని ఆయన చెప్పాడు.

సేద్యపు బావులు

వలిగొండ మండలంలోని వెల్వర్తి, చిత్రాపురం, గుడునాతపల్లి, పుటిగిళ్ళ, అర్రూడు గ్రామాలలో ఒక్కొక్క దానికి రు 30 వేల వ్యయంలో హరిజనుల కోసం సామూహిక సేద్యపు బావులు తవ్విస్తున్నట్లు వలిగొండ ఎం. ఆర్. వో. శ్రీ పాపయ్య తెలిపాడు.

టి. టి. ఐ. ఫలితాలు ప్రకటించరా?

గత సంవత్సరం నవంబరులో జరిగిన టి. టి. ఐ. పరీక్షల ఫలితాలు ఇప్పటి వరకు ప్రకటించక పోవడంవల్ల, శిక్షణ పొందిన అభ్యర్థులు ఆందోళన పడుతున్నారు. ఉద్యోగావకాశాలు అందంత మాత్రముగా ఉన్న ఈ రోజులలో జూన్‌లో వచ్చే ఉద్యోగావకాశాలనుకూడా పోగొట్టుకోవలసి వస్తుందేమోనని వారు భయపడుతున్నారు. వెంటనే ఫలితాలు ప్రకటించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (కం)

గాడితప్పిన డార్జిలింగ్ రైలు

గౌహతి, మే 5

ఉత్తర సరిహద్దు రైల్వేలోని తేజపూర్ డివిజన్‌కు చెందిన కుముదపూర్ స్టేషన్ వద్ద ఆదివారం ఉదయం 6.15 గంటలకు డార్జిలింగ్ మెయిల్ పట్టాలు తప్పింది. ఎవ్వరూ గాయపడలేదని అధికారవర్గాలు వెల్లడించాయి.



సిరిసిల్లా, సిద్దిపేట రహదారిలో మానేరుపై నిర్మించిన యీ వంతెనకు రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ జానారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

తిరుపతిలోనికి బంగ్లాదేశ్ జనుల అక్రమ ప్రవేశం

అగర్తలా, మే 5 :

గిరిజన శరణార్థులు సరిహద్దులు దాటి పెద్ద సంఖ్యలో రాష్ట్రంలోనికి ప్రవేశిస్తారన్న వార్తలు అందటంతో త్రిపురలోని సరిహద్దులను క్షుణ్ణంగా పరిశీలించారు.

బంగ్లాదేశ్ సైన్యం పెని, మహాల్ చెరి ప్రాంతంలో తీవ్రమైన అన్వేషణ మొదలు పెట్టింది. ఆప్రాంతం నుండి 1500 మంది గిరిజనులు తమ గ్రామాల నుండి పారిపోయి భారత్‌వైపు వస్తున్నారని వార్తలందాయి.

బంగ్లాదేశ్ రైఫిల్స్ దళం బాట తప్పించుకు పోకుండా సరిహద్దులను మూసివేయటానికి ప్రయత్నిస్తోంది. అయితే యిప్పటికే కొందరు సరిహద్దులు దాటినట్లు తెలిసింది.

హోటల్‌పైదాడి వార్త: మార్క్సిస్టుపార్టీ ఖండన

హైదరాబాద్, మే 5

మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలు న్యూబోయిగూడాలోని జహాంగీర్‌ఖాన్ హోటల్‌పై దాడి చేశారన్న వార్తను, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) హైదరాబాదు, నగర కమిటి ఒక పత్రికా ప్రకటనలో ఖండించింది.

మే దివోత్సవాలలో పాల్గొని తిరిగి వెళుతున్న తమ పార్టీ కార్యకర్తలను, న్యూ బోయిగూడా బస్టాపులో జహాంగీర్‌ఖాన్ తన అనుచరులతో పాటు అడ్డగించి, అసభ్యకర విషయాలతో శోభ్యం చేసుకొనవద్దని, హెచ్చరిస్తూ విజాదానికి దిగి మారణాయుధాలతో తమపై దాడిచేశారని, పోలీసులు కూడా వచ్చి మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. వాస్తవం యిలా వుండగా, కార్యకర్తలు హోటల్‌పై దాడిచేశారని జహాంగీర్‌ఖాన్ ఆరోపించారని అది నిజం కాదని, వారి గూండాయిజాన్ని పోలీసులు అరికట్టాలని నగరకమిటీ విజ్ఞప్తి చేశారు.

చాంద్రాయణ గుట్టలో లూజుకరెంటు వైర్ల బెడద

హైదరాబాద్, మే 5

చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ (ఐ) కమిటీ ప్రధాన కార్యదర్శి ఎ. సత్యనారాయణ తమ ప్రాంతమంతటా లూజు కరెంటు వైర్ల వలన ప్రజలు కరుపడుతున్నారని తెలిపారు. వర్షం వచ్చినా, గాలివీచినా వైర్లు కలుసుకొని, కరెంటు సరఫరా నిలిచి పోవడంతో పాటు, వైర్లలో స్పార్కులు ఏర్పడి అపాయకరంగా ఉందని. కొన్ని సంవత్సరాల క్రితం వైర్లు తెగినపుడు ఒక వ్యక్తి మరణించారని, అయినా విద్యుత్ శాఖాధికారులు సరియైన వైరింగ్ ఏర్పాట్లు చేయడంలేదని అన్నాడు.

పాతబస్తీలో లూజువైర్లను సరిచేసి, ప్రమాదాలను నివారించాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.